అనంతామాత్యుని

# ఛందోదర్పణము

## (ఛందో గ్రంథము)

-: వ్యాఖ్యాత :-

డా॥ శ్రీ చిర్రావూరి శ్రీరామ శర్మ
ఎం.ఏ. (తెలుగు) ఎం.ఏ. (సంస్కృతం)

...ణి పబ్లికేషన్స్
...రోడ్ - రాజమండ్రి - 1.

494.81
SRI

శ్రీరస్తు

అనంతామాత్యుని

# ఛందోదర్పణము

— : వ్యాఖ్యాత :—

డా. శ్రీ చిర్రావూరి శ్రీరామశర్మ,

M. A. (తెలుగు) M. A. (సంస్కృతం)

గౌతమీ విద్యాపీఠం

రాజమండ్రి.

ఫోన్ : 73444

రోహిణీ పబ్లికేషన్స్

మెయిన్ రోడ్

రాజమండ్రి - 1.

అనంతామాత్యుని

చందోదర్పణము

— వ్యాఖ్యాత : డా. చిర్రావూరి శ్రీ రామశర్మ,
M.A. (తెలుగు) M.A. (సంస్కృతం)

లఘు వ్యాఖ్యాన హక్కులు
ప్రకాశకులవి.

ప్రథమ ముద్రణ :
అక్టోబరు - 1998

వెల : రూ. 45/-

ముద్రణ :
వంశీకృష్ణా ప్రింటర్స్
విజయవాడ - 2

ప్ర కా శ కు లు :
ఫోన్ : 73444
రోహిణి పబ్లికేషన్స్
మెయిన్ రోడ్
రాజమండ్రి - 1.

శ్రీః

# ఆ ము ఖ ము

ఛందో దర్పణము -అనునది ఈ గ్రంధమునకు కవి పెట్టిన పేరు.

అనంతుని ఛందస్సు - అనునది లోకవ్యవహారములో నున్నపేరు.

దీనిని వ్రాసిన కవి - అనంతామాత్యుడు. అమాత్యపదము గౌరవ వాచకము.

అనంతుడనునది అసలు పేరు.

ఈతడారువేల నియోగిబ్రాహ్మణుడు, కౌండిన్యసగోత్రుడు, ఇష్ట దేవతాస్తుతిలో "అనంతు డాశ్రితజనాభీష్ట ప్రదుండయ్యెడున్ - అనుటచే అనంతభక్తుడని తెలియుచున్నది.

భోజరాజీయము - ఛందో దర్పణము - రసార్ణవము - అనునవి ఈతని కృతులు.

"అనంతధీమణి లసన్మణిభోజ చరిత్ర చెప్పి లక్ష్మి నరసింహుం గూర్చిన ప్రసిద్ధుడు వేడుకతో నొనర్చె ఛందోనుతి" (ఛందోదర్పణము 4-132-) అనుటచే ఛందోదర్పణమునకు పూర్వము భోజరాజీయము- తర్వాత రసార్ణవము రచించినట్లు తెలియ చున్నందున ఛందోదర్పణము మధ్యమమణి భోజరాజీయమున ఈతని వంశవృక్షము వివరముగా తెలుపబడియున్నది. అట్లె రసార్ణవమున రచించిన కాలము పేర్కొనబడినది. వీనిని బట్టి ఈతడు 15వ శతాబ్దం వాడని - కృష్ణామండలము వాడని తెలియుచున్నది.

ఈ ఛందోదర్పణము— 1921లో శ్రీ గిడుగు వెంకట సీతాపతిగారి ఉపోద్ఘాతము తోడను 1947లో శ్రీ నిడుదవోలు వెంకటరావుగారి ద్వితీయ ముద్రణ పీఠికతోడను - 1958లో శ్రీ విద్వాన్ రావూరి దొరసామిశర్మ గారి సమీక్షతోడనుపరిష్కరింపబడి శ్రీ వావిళ్ళ వారి వంశీయులచే ప్రకటింపబడియున్నది.వానిలో ఈ గ్రంథమును గూర్చిచాల విస్తృతముగా పరిశీలింపబడియున్నదిగూడ!

శ్రీమాన్ కో-వెం. కృష్ణమాచార్యులవారు దీనిని వ్యాఖ్యానము వ్రాసినారు. వారి ఆముఖములో పైన పేర్కొనబడిన పండితులతో బాటుగ శ్రీ భట్టాచార్యుల వారు, వడ్లమూడి గోపాలకృష్ణయ్య గారు, శ్రీమాన్ శ్రీ భాష్యం వెంకటనరసింహ భాష్యకారాచార్యులవారు (తత్త్వదర్శినీ వ్యాఖ్యాకారులు) వీరుగూడ ఛందోదర్పణమును గూర్చి వ్రాసిన వారిలో పేర్కొనబడినారు. వానిని నే చూచుట తటస్థ పడలేదు.

అయినను ఈనాటి చదువరుల కుపయోగించు రీతిలో వ్యాఖ్యయవసరమని-దీనిని వ్రాసి చిన్న పీఠికతో వివరించి ఈయవలసినదిగా శ్రీయుతులు పైల అప్పారావుగారు రోహిణి పబ్లికేషన్స్ రాజమండ్రి వారు గోరుటచే దీనిని వ్రాయుట జరిగింది. ఇందలి గుణదోషములను చదువరులు గ్రహింతురుగాక!

**ఛందోదర్పణము**- ఇది నాల్గాశ్వాసముల గ్రంథము. ప్రథమాశ్వాసమున-సంజ్ఞలు-గురు-లఘు-గణస్వరూపములు — ఇంద్రచంద్ర గణభేదములు-గణముల కధిదేవతలు-ఫలములు-మొదలగు విషయములను-ప్రాసలును-యతులును వివరింపబడినవి. ద్వితీయాశ్వాసమున-గద్య లక్షణము-ఛందముల పేర్లు-ఛందోవృత్తసంఖ్య- సమవృత్తసంఖ్య-సమ- అర్ధసమ-విషమవృత్త భేదములు-26 అక్షరములకంటె అధికాక్షరములతోనుండు ఉద్ధురమాలావృత్తములు- పేర్కొనబడినవి.

తృతీయాశ్వాసమున-కందము-అర్యా-గీతి-సమవిషమ గీతి - సీస-తరువోజ-అక్కర-పద-రగడ-చాటు - ఉదాహరణ కావ్యములతోబాటుగ షట్ప్రత్యయములు వివరింపబడినవి. ఈషట్ప్రత్యయపరిజ్ఞానములోగల గణిత విశేషములు లోకమునకు తెలియపరచిన ఆశ్చర్యము కలుగును.

చతుర్థాశ్వాసమున-దశదోషములు - షట్సంధులు - సమాసములు—

కారకశబ్దములు-క్రియాపదములు-అవ్యయములు — విశేష్యవిశేషణ భావము-- క్రియావిశేషణము-వర్ణసంఖ్య—షడ్వర్గములు - వివరింపబడినవి.

ఈ చతుర్థాశ్వాసమున షడ్వర్గములుతప్ప మిగిలిన విషయములు ఛందశ్శాస్త్రమునకు సంబంధింపనివి. అంతేగాక వాని వివరణములు అసమగ్రములు, వ్యాకరణ సంబద్ధములయినను ప్రాథమిక జ్ఞానమునకై వివరించబడినట్లు దోచును.

ఆ వివరణములలో వ్యాకరణ విరుద్ధముగా చూపబడిన విషయములును గలవు. వ్యాఖ్యానమున ఆ దోషములు చూపబడినవి. శ్రీ వావిళ్ళవారి ప్రతులలో పై మువ్వురి పండితులచేతను పరిష్కరింపబడియు అనన్వితములైన స్థలములన్నే యుండుట గమనింపతగియున్నది. ఈ లఘువ్యాఖ్యలో వానిని వీలున్నంతవరకు యథామతి వివరించి అన్వయించుట జరిగినది. ఈ విషయమున "కాన ననంతుని రచనలలో తప్పుమాటలుగాని తప్పు ప్రయోగములుకాని యున్న నవి సమూలములయినచో మనము గ్రహింపరాదు" అను శ్రీమాన్ కో-వెం. కృష్ణమాచార్యులవారి ఆ ముఖవచనములు సంవదించుచున్నవి. అట్టివానిని కూలంకష విమర్శచేయుటకు లఘువ్యాఖ్య యగుటచే స్థానముగాదని యెంచి సిద్ధాంతములను మాత్రమే జెప్పుట జరిగినది. ఈనాటి చదువరులకై వ్రాయమని కోరిన శ్రీఅప్పారావుగారి కోరిక ననుసరించి గ్రాంధికము నాదరించలేక పోతిని అస్తు.

ఛందస్సునకు సంబంధించిన గణవృత్త-అర్థసమ - ఉపజాత్యాదులన్నియు-సంస్కృతమునుండి గ్రహించినవే. అయినను యతిప్రాసలు ఆంధ్రమునకు మాత్రమే పరిమితమైన అలంకారములు. యతిసంస్కృతచ్ఛందమున నున్నను పదవిచ్ఛేదమాత్రస్వరూపము. తెనుగున వర్ణమైత్రి రూపముగావున నామసామ్యమున్నను-అర్థసామ్యములేదు. అయినను

విరతి-విశ్రమ-విశ్రామ-విరామ-ఇత్యాదిగాగల సంస్కృత యతిపర్యాయము లన్నియు వడి-వళి-ఇత్యాదులగు తెలుగు యతివాచక పదములతో పర్యాయము లగుట నామసామ్య ప్రభావమేయనుట యుక్తము.

'ఆద్యోవళిః, అని చింతామణి సూత్రము. "వాసనగల మొదలి వ్రాయివడియన బరగున్" అని ఛందోదర్పణ వివరణము. (1-29) "పాదప్రధమాక్షరమువ్వాదిత మగువళియనంగ" అని కావ్యాలంకారచూడామణి- "చరణాద్యక్షరమేవళి" అని కవి జనాశ్రయము" చరణ చరణమున కాద్యక్షరములు వళులయ్యె" అని అప్పకవీయము. ఈ లక్షణము లన్నింటిలో ఛందోదర్పణ లక్షణమే అక్షరమైత్రిగల యతిస్థానమును సూచించినదై తెలుగుయతికిగల వైలక్షణ్యమును సూచించుచున్నది. కానిచో కింద పద్యములో 1-3 పాదముల ఆద్యక్షరము యతి సంజ్ఞగలదయినను ప్రయోజనము శూన్యమేగదా, దానిని యతియన నవసరములేదనే నా అభిప్రాయము. ప్రాసమనగా రెండవ వర్ణము—"ప్రాసంబగు రెండవయది.... ప్రాసంబులన్నియెడలను" అని ఛందోదర్పణము, "ద్వితీయోవర్ణః ప్రాసోఽత్రపాదపాదేషు" అని చింతామణి సంస్కృతమున ప్రాసము అలంకారము మాత్రమే. తెనుగున - విశేషించివృత్తములలో నాలుగు పాదములలో రెండవ వర్ణము ఏకజాతికమగు హల్లులుండవలెనను నియమము గలది. గణలక్షణాదులవలె ఈ యతిప్రాసలుగూడ నియతము లగుటచే ఈ రెండింటిని ఛందస్సున చేర్చుట యుక్తము.కావుననేతెలుగున గల లక్షణగ్రంధములలో యతిప్రాసలు వివరింపబడినవి.

తెనుగున ఛందోలక్షణ గ్రంధములు చాల కలవు.

కవిజనాశ్రయము-మల్లియరేచన కృతము-భీమకవికృతము.

గోవర్ణచ్ఛందస్సు-గోకర్ణకృతము.

కవివాగ్బంధనము - కవిసార్వభౌమచ్ఛందస్సు, తిక్కన సోమయాజి కృతము.

అధర్వణచ్ఛందస్సు—అధర్వణకృతము
శ్రీధరచ్ఛందస్సు - శ్రీధరకృతము
కవిరాక్షసచ్ఛందస్సు - కవిరాక్షసకృతము
కవిగజాంకుశము -
అంగరాట్ఛందము -
ఛందోదర్పణము - తాతంభట్టు
ఛందోదర్పణము - అనంతుడు
అప్పకవీయము - అప్పకవి.

ఛందస్సునకు సంబంధించి పైవానిలో చాలవరకు చర్విత చరణములే అయినను వానివాని ప్రత్యేకతలు కొలది విషయములలో బిగపట్టు చుండును. అయినను వీటన్నిటిలో కవి జనాశ్రయము-కావ్యాలంకార చూడామణి—అనంతుని ఛందోదర్పణము అప్పకవీయము ప్రసిద్ధములైనట్లన్యములు కాలేదు. అందునను ప్రధానముగ అనంతుని ఛందస్సు. తరువాతి కవులు దీనిని తమ గ్రంధములలో బహుధా ఉదాహరించుట దీనిప్రాశస్త్యమునకు కారణము గావచ్చును. ఈ రీతిగా ప్రసిద్ధమైన దీనిని ఛందో దృష్టితో లఘువుగా వ్యాఖ్యానించుట జరుగుచున్నది గావున అంతర్గత విశేషములను ఇచ్చట ప్రస్తావించుటలేదు.

ఈనాటి కాలములో ఈ గ్రంధమును సవ్యాఖ్యానముగా ముద్రించుటకు తలపెట్టినందులకు ఇట్టి కార్యమున నన్ను కోరినందులకు శ్రీరోహిణి పబ్లికేషన్స్ అధినేత శ్రీయుత పైల అప్పారావుగారిని అభినందించుచు-కృతజ్ఞుడనై యుండుట నా కర్తవ్యము. వారికి వారి అభీష్టదైవము మనోభీష్టసిద్ధిని గలుగజేయుత—అని ఆ విశ్వాత్మను ప్రార్థించుచుండెదను.

ఇట్లు
విబుధవిధేయుడు
చి. శ్రీరామశర్మ.

శ్రీ ర స్తు.

# ఛందోదర్పణము

## ప్రథమాశ్వాసము

---

ఇష్టదేవతాస్తుతి.

శ్రీరామాస్తనమండలీమిళితకా
శ్మీరార్ద్రవక్షంబుతోఁ
బారావారతరంగసంగతలస
త్పర్యంకనాగంబుపైఁ
గారుణ్యామృతపూరపూరితకటా
క్ష శ్రీలఁ బెంపొందుగం
భీరస్వాంతుఁ డనంతుఁ డాశ్రితజనా
భీష్టప్రదుం డయ్యెడున్. 1

అతనిదశావతారవిభవాతిశయంబున లోకమెల్ల శా
శ్వత మగుచాడ్పునన్ భజనసమ్యతరల్ల దశాక్షరాభిశో
భితమగువాక్ప్రపంచమది పెద్దయుఁ బ్రస్తుతి నొందనట్టిచో
నతఁడును సమ్మహాక్షరచయంబుజయంబునొసంగుఁ గావుతన్

క. శ్రీవల్లభుయతిగణసం
సేవితపాదారవిందుఁ జింతితఫలదున్
భావజగురునలఘుచ్ఛం
దోవినుతు ననంతశయనుఁ దోయజనాభున్. 3

క. ఛందోరీతిగవిమల
చ్ఛందుఁ డనంతుం డొగిం బ్రశంసించి కృపా
మందిరులగు శ్రీమద్గో
విందగురు ప్రభులదయఁ బ్రవీణుండగుచున్. 4

ఛందఃప్రాశస్త్యము.

క. విద్యలలోపల నుత్తము
విద్య కవిత్వంబు మఱి కవిత్వము-ఛందో
వేద్యము గావునఁ జెప్పెను
హృద్యంబుగఁ గవితచందమేర్పడఁగృష్ణా! 6

—*—

# సంజ్ఞా ప్రకరణము

గద్య పద్య లక్షణము.

ఆ. వె. పరఁగుఁగవితగద్యఁపద్యంబు లనఁ ; బాద
కల్పనంబువలదు గద్యమునకు ;
పాదనియతినొప్పుఁ బద్యంబు ; లవియు వృ
త్తములుజాతు లనఁగ నమరుఁగృష్ణ. 6

లఘువ్యాఖ్య :- కవిత్వము గద్యము-పద్యము అని రెండు విధములు. పద్యమునకే పాదనియమములుండును. పద్యములు వృత్తములు-జాతులు అని రెండు విధములు.

గురు లఘు నిర్ణయము

క. వృత్తంబులు గణబద్ధము
లుత్తమమగు జాతులెల్ల నొనరఁగ మాత్రా
యుత్తంబులు లఘువగుఁ బురు
షోత్తమ యొక మాత్ర గురువు నొదవు ద్విమాత్రన్. 7

తా. వ్యా:- నియతములైన గణములు కలవి వృత్తములు - మాత్రా గణములతో నిర్మింపబడినవి జాతులు. లఘువు-ఒక మాత్రకాలమున ఉచ్చరింపబడునది. గురువు-రెండు మాత్రలు గలది.

క. వివిధముగఁ జాఁపిపలికెడు
నవియును మఱియూఁది పలుకునవియును గురువుల్
భువి నిలిపిపలుకువర్ణము
లవియెల్లను లఘువులయ్యె నంబుధిశయనా! 8

తా. వ్యా :- దీర్ఘము-సంయుక్త ద్విత్వ వర్ణములకు పూర్వవర్ణము. (బిందువుతో-విసర్గతో-చివర హల్లుతో కూడిన వర్ణము) ఇవి గురువులు. హ్రస్వములు-లఘువులు.

క. గురు వమరు నూర్ధ్వపుండ్రము
ధరియించినరీతి, లఘువు దనరును హారియో
క్కరుఁడ పరతత్త్వ మనుచును
సురుచిరముగఁ జుట్టిప్రేల జూపినమాడ్కిన్. 9

తా. వ్యా:- గురువునకు చిహ్నము = "U" లఘువునకు- "|"లేఖనమున ఈ చిహ్నములు చూపనగును.

క. గోవింద ప్రభుఁ డనినన్
గోవిదు లవి మూఁడుమూఁడు గురులఘువులుగా
భావింతురు గురులఘువులు
మోవఁగ మూఁడేసి నిక్కముగ గణములగున్. 10

ల. వ్యా:- 'గోవింద ప్రభుడు' అను పదములో 'గో' దీర్ఘము 'విం' బిందువుతో కూడినది. 'ద' సంయుక్త వర్ణమునకు పూర్వమందలి వర్ణము. కావున గురువులు. 'ప్రభుడు' అనుమూడు లఘువులే!

గణాష్టక లక్షణము

క. భజన సమయరతగణములు
భజన సమయరతములై సభక్తికమతిఁ బం
కజనాభు నహర్నిశమును
భజించు దిక్పాలగణవిభాతిఁ దనర్చున్. 11

ల. వ్యా-: 'భ-జ-న-స-మ-య-ర-త' అను ఎనిమిది ప్రధానగణములు. వీనికి మూడేసి వర్ణములుండును.

గీ. గురులఘువు లోలి మూఁడేసి కూడిన మన,
లాదిమధ్యావసానంబులందు గురువు
లొందు భజసలు, లఘువు లట్లొంద యరత,
లనఁగ నయ్యష్టగణము లొప్పును ముకుంద! 12

క. చను మగణము శ్రీనాథా
యనిన, ముకుందాయనంగ యగణము, రగణం
బన నొప్పు మాధవాయన,
నొనరఁగ వైకుంఠ యనఁగ నొగిఁ దగణమగున్. 13

క. భగణమగు విష్ణుఁ డనఁగా,
సగణేతముగ జగణ మగు మురారి యనంగా,
నగణము విభుఁ డనిపలికిన,
సగణము వరదాయనంగ సత్కృతులందున్. 14

లఘువ్యాఖ్య -: దీ ఉదాహరణము.

| | | | |
|---|---|---|---|
| మూడు గురువులు | - మగణము | - UUU | - శ్రీనాథా |
| మూడు లఘువులు | - నగణము | - III | - విభుడు |
| ఆదిగురువు | - భగణము | - UII | - విష్ణుడు |
| మధ్య గురువు | - జగణము | - IUI | - మురారి |
| అంత్య గురువు | - సగణము | - IIU | వరదా |
| ఆదిలఘువు | - యగణము | - IUU | ముకుందా |
| మధ్య లఘువు | - రగణము | - UIU | మాధవా |
| అంత్య లఘువు | - తగణము | - UUI | వైకుంఠ |

క. గురువును లఘువును లఘువును
గురువును హవలగును, గలలు గురులఘుసంజ్ఞల్,
వరుసను గగ లలగణముల
కరయఁగ వర్ణములు ద్విగుణ మై యొప్పు హరీ! 15

ల. వ్యా :- హగణము- UI - వగణము - IU ఇవి రెండక్షరముల గణములు. 'గ' అనగా గురువనకు-'ల' అనగా లఘువు రెండు గురువులను 'గగ' అని; రెండులఘువులను 'లల' అనియు వ్యవహారింపవచ్చును.

క. శౌరియనిన హగణంబగుఁ,
జేరి హరీయనఁగ నుల్లసిల్లును వగణం,

బారయఁ గృష్ణా యనినను
ధారుణి గగ మంద్రు, లలము దాహరి యనినన్. 16

ల. వ్యా -: శౌరి - హగణములేక - 'గల' కుదహరింపనగును.
హరీ - వగణము లేక- లగకు ఉదాహరణము.
కృష్ణా - "గగ"మునకు - హరి- 'లల'మునకు ఉదాహరణములు.

సీ. కమలనాభా నగగంబు, కమఠరూప
నహ, మసురాంతకనాఁగ నలల,
మద్రిధరభలంబు, భద్రయశా యన్న
భగురు, వంభోజాక్ష మగణలఘువు,
భువనేశ్వరా యన్న సవ, మఘువిద్వేషి
సహము, పీతాంబరసంజ్ఞ తలము,
కైటభారి రలంబు; గజవరదా యన్న
నవ, మహీశయనా నలలమయ్యె,

ఆ.వె. రగణగురువు దేవరాజాయనంగఁ బ
ద్మాపతీ యనంగ దగణగురువు,
నరహరీ యనంగ నరహరి నరసింహ
నాఁగ నొప్పు నగము నలము నలము 17

ల.వ్యా-: కమలనాభా - 'నగగ' అను గణమగును. (ఈ మొదలైనవి ఇంద్ర చంద్ర గణములతో పరిగణింపబడును.)

| | | |
|---|---|---|
| కమఠరూప - | IIIUI | - నహ; |
| అసురాంతక - | IIUII | - నలల; |

| | | | | |
|---|---|---|---|---|
| అద్రిధర | - | U I I I | - | భల; |
| భద్రాయశా | - | U I I U | - | భ గణగురువు; |
| అంభోజాక్ష | - | U U U I | - | మగణలఘువు; |
| భువనేశ్వరా | - | I I U I U | - | సవ/సలగ; |
| అఘువిద్వేషి | - | I I U U I | - | సహ/సగల; |
| పీతాంబర | - | U U I I | - | తల; |
| కైటభారి | - | U I U I | - | రల; |
| గజవరదా | - | I I I I U | - | నవ/నలగ; |
| అహిశయన | - | | - | నలల; |
| దేవరాజా | - | U I U U | - | రగ; |
| పద్మావతీ | - | | - | తగ; |
| నరహరీ | - | I I I U | - | నగ, |
| నరహరి | - | | - | నల; |
| నరసింహ | - | I I U I | - | సల; |

ఈ తీరుగా గణములకుదాహరణముల నెరుగవలెను.

ఇంద్ర చంద్రాది గణభేదములు

క. ద్వి త్రిచతుర్గురుభవముల
ధాత్రీధర రెండు మడఁపఁ దక్కినగణముల్
మిత్రేంద్రచంద్రము లనఁజను
మాత్రాదిగణంబు మొదల మాత్ర లిడంగన్. 18

ల. వ్యా:- రెండు-మూడు-నాలుగు-గురువులతో ప్రస్తరించగా వానిలో మొదటి రెండేసి చొప్పున విడిచి - మిగిలినవానికి లఘువు ఆదిగానున్న చోటులలో ముందు మరియొక లఘువును చేర్చగా—క్రమముగా మిత్ర-ఇంద్ర—చంద్రా గణములగును.

1) రెండు గురువుల ప్రస్తారము— = UU ఇందు మొదటి రెండిం
I U టిని విడువవలెను.

U I

లఘ్వాది గణమున లఘువును చేర్చవలెను. I-I I = ఈ "హ", "న" గణములు సూర్యగణములగును.

2) మూడు గురువుల ప్రస్తారము. 3) నాల్గుగణముల ప్రస్తారము.

U U U ఇందు రెండింటిని విడువగా. U U U U

I U U | I U U U

| | |
|---|---|
| U I U = ర మిగలిన వానిలో లఘ్వాదులకు | U I U U = ర గ |
| I - I I U = దగ లఘువులను ముందు చేర్చగా. | I - I I U U = న గ గ |
| U U I = త | U U I U = త గ |
| I - I U I = సల | I - I U I U = సలగ |
| U I I = భ | U I I U = భగురు |
| I - I I I = నల | I - I I I U = నలగ |
| | U U U I = మగణలఘు |
| ఇవి ఇంద్రగణములు | I - I U U I = సగల |
| | U I U I = రల |
| | I - I I U I = నగల |
| | U U I I = తల |
| | I - I U I I = సలల |
| | U I I I = భల |
| | I - I I I I = నలల |

ఇవి చంద్రగణములు.

క. గలనగణము లినుఁ; డింద్రుఁడు
నలనగసలభరత, లింక నగగ నహ సలా
భల భగురు మలఘు నవ నహ
తల రల నవ నలల రగురు తగ లిందుఁ డజా! 19

ల. వ్యా. :- 1) గ ల, న, గణములు = సూర్యగణములు - 2
2) న ల, న గ, స ల, భ, ర, త = ఇంద్రగణములు - 6
3) న గ గ, న హ, స లా, [సలల అనియు వ్యవహరింతురు]
భల, భగురు, మలఘు, నవ, నహ, తల, రల, నవ, నలల,
రగ, తగ, = చంద్రగణములు - 14

(భగణ-గురువులను - 'భగ' అనియు -, మగణ-లఘువులను - 'మల' అనియు అశ్లీలార్థ స్ఫూర్తి కలుగుచున్నందున వ్యవహరింపరు భగణగురువు - మగణ లఘువు - అనియే వ్యవహరించెదరు.

గీ. ఒక్క నెలవున నెనిమిది యొకట నాల్గు
రెండి లఘువెక్కినవి నాల్గు వీనిలోన
నగణపునరుక్తి నొక్కటి డిగియె నాల
దొంతి పదునాల్గు నిరువదితొమ్మిదింట. 20

ల. వ్యా:- 3 గురువుల ప్రస్తారమున పుట్టినవి. 8 గణములు
2 గురువుల ప్రస్తారమున పుట్టినవి. 4 వీనిలో న గణము
——రెండుసార్లువచ్చినది
12నది గావున దానిని
- 1 వర్జింపగా
——
11 రెండిట కలిపి పుట్టిన గణములు.

లఘ్వాదులకు లఘువులను చేర్పగా పుట్టినవి = 4 =
——
15

నాలుగు గురువుల ప్రస్తారమున పుట్టినవానిలో మొదటి రెండు విడిచి లఘ్వాదులకు లఘువులను చేర్చి గ్రహింపగ 14+15=29. (ఈ 29 గణములు ఛందస్సులో ప్రసిద్ధముగా వినియోగింబడునని తాత్పర్యము.)

సంయుక్తవర్ణగణంబులు.

క. జగణము నలమగు గగములు
భగణములగు గలము నగణభావంబుఁగనుఁగ్
సగము నగణ వగణములగుఁ
దగణము భలమగును సంయుతముఁదీర్చినచోన్! 21

ల. వ్యా:- గణములందు గల గురువు ద్వమాత్రకము గావున దానిని రెండు లఘువులుగా మార్చినచో గలుగు గణభేదములను చూపుచున్నాడు.

ఉ. ఔర = అవుర, ఐదు=అయిదు;
జగణము = నలము. గల=సగణము. తగణము=భలము
గగము = భగణము. సగ = నవము.

క. మొగిళులు నలమగు నిటులన్
నగణము సగణమగు నిటు లనంగుని తండ్రీ!
తగణము; పాళు లనంగా
భగణమువాకిళ్ళు భలము వాకిళులనఁగన్ 22

ల.వ్యా. :- మొగిళ్ళు = జగణము. ఇందలి సంయుక్తమును దీర్చగా మొగిళులు=నలము. ఈరీతిగా తెలియవలెను.

గణఫలములు.

నవ్యసుఖప్రదాయి భగణంబు,జకారము రుక్ప్రదంబగున్,
ద్రవ్యముఁజేయునాలయుకరంబున కారము, మా శుభంబు,యా

దివ్యసువర్ణ కారి, వెతఁదెచ్చును రేఫ, విభూతినిచ్చుఁదా,
గావ్యములందు నాదినిడఁ గర్తకు భర్తకు నంబుజోదరా!

గణాధిదైవతములు.

భగణము నేలుఁజందురుఁడు,భానుఁడు దాజగణంబునేలుఁదా
నగణము నేలు నిర్జరగణంబుఁ సమీరణుఁ డేలు నప్పుడున్
సగణము,నుర్వియేలుమగణంబునొగిన్యగణంబుఁదోయమున్
రగణముఁ బావకుండుఁ,దగణంబు నభంబును నేలుఁ, గేశవా!

ల. వ్యా:- గణములకు అధిదేవతలను - అవి కావ్యాది నున్నప్పుడు కర్తకు-కృతి భర్తకు గలుగు ఫలములను తెలియజేయుచున్నాడు.

| గణము — | ఫలము — | దేవత |
|---|---|---|
| భగణము - | నూతన సుఖము - | చంద్రుడు |
| జ గణము - | రోగము - | భానుడు |
| న గణము - | ద్రవ్యము (ధనము)- | దేవగణము |
| స గణము - | లయము - | వాయువు |
| మ గణము - | శుభము - | భూమి |
| యగణము - | బంగారము - | జలము |
| ర గణము - | దుఃఖము - | అగ్ని |
| త గణము - | ఐశ్వర్యము - | ఆకాశము |

కృత్యాదివర్జనీయగణములు నక్షరములును.

క. పుర,శర,రస,గిరి,రుద్రుల
నరయ నకచటతప లిడుట యనుచిత మయ్య
క్షరములును రసభజంబులుఁ
బరిహారణీయంబు లాదిఁ బంకజనాభా ! 25

అ.వ్యా:- పుర = త్రిపురములు-3; శర = బాణములు (మన్మథునికి బాణములు 5)5; రస=రుచులు-6, గిరి= కులపర్వతములు 7; రుద్ర =ఏకాదశరుద్రులు 11; ఆయాశబ్దములచే చెప్పబడు సంఖ్యల స్థానములలో ఏ ఒక్కస్థానముననైనను కృత్యాది పద్యమున ఆనిపాదమునందు అ,క,చ, ట,త,ప, అనువర్ణములలో దేనిని ప్రయోగింపరాదు. అట్లే గణములలో ర,స,భ,జ, గణములు గూడ ప్రయోగింపరాదు.

క. మొదలను కఖజలు చఛడలు
దధలును భయశక్షషసలు తగ వుపవర్ణా
స్పదములు గాకుండిన మే
లొదవించును స్వరములెల్ల నుత్సవకారుల్. 26

అ.వ్యా:- వేరొక హల్లుతోగూడని క, ఖ, జ, చ, ఛ, డ,ద, ధ, భ, య, శ,క్ష,ష,స, అనువర్ణములను కావ్యాదిలో ప్రయోగింపరాదు. అచ్చులన్నియు ఉత్సవమును చేకూర్చును. కావున అచ్చులకు నిషేధము లేదు.

క. మొదల నభంబులు రెండును
గదిసిన విభవంబు తభసగణసంగతి యొ
ప్పదు రయముల నధికశుభం
బొదవును భయములను హానినొందు నృసింహా! 27

ల. వ్యా:- కావ్యాదిని 'న భ' గణములు రెండు వరుసగా ప్రయోగించి నచో (అనగా మత్తేభము మొదలైన పద్యములతో కావ్యారంభమైనచో) విభవము గల్గును. 'తభన' గణములు వరుసగా కావ్యారంభమున గూడవు. 'రయ' గణములధిక శుభము నొసంగును. 'భయ' గణములతోనైనచో హాని గలుగును.

క. ఒనరఁగ శుభవాచకములు
 ఘనతరమగు దేవవాచకంబులు నైపే
 ర్చినగణములు వర్ణంబులు
 ననింద్యములు కృతుల మొదల నహిపతిశయనా ! 28

ల.వ్యా:- శుభమును చెప్పు పదములు (స్వస్తి-భద్రము-కల్యాణము -ఇత్యాది పదములు) దేవతలను చెప్పు పదములు, మొదలగునవి నింద్యములు గావు.

)—(

# ప్రాస ప్రకరణము

క. ప్రాసం బగు రెండవయది
 వాసనగల మొదలి వ్రాయి వడి యనఁబరఁగుఁ,
 బ్రాసంబు లన్ని యెడలను
 బాసురముగ వడులు పాదపాదముల హరీ ! 29

ల. వ్యా :- ప్రతిపద్యపాదమున - రెండవ వర్ణము ప్రాసమనబడును. ఉక్తస్థానములలో నున్న వర్ణము-తోఅజ్ఝల్మైత్రి గలిగిన ఆది వర్ణము యతియగును.

క. ఆదిని గురులఘువులలో
నేది నిలిపె నదియె మొదల నిడి పాదము లు
త్పాదింపవలయు నుపజా
త్యాదుల మిశ్రములఁ దక్క నంబుధిశయనా! 30

లి. వ్యా :- ఉపజాతులు-మిశ్రములు-అనువానిని విడిచి మిగిలిన సమవృత్తములలో కందము మొదలగువాని యందు ప్రాసవర్గమునకు ముందుండువర్ణము-ప్రథమపాదములో దీర్ఘమైనచో దీర్ఘము-హ్రస్వమైనచో హ్రస్వము-అన్ని పాదములలోను గావలెను. అట్లె ప్రాసము బిందువుగాని ఖండ బిందువు గాని ముందున్నదగుచో అన్ని పాదములందు అట్టిదే గావలెను.

ఆ. వె. కుటిలకుంతలములు నిటలంబుపైఁ దూల
నోట లేక ధేనువాటమునకు
నదె యశోదపట్టి కదలెఁ బొమ్మనినఁ బ్రా
సాది తేటపడుఁ బ్రమోద మెసఁగ. 31

ఆ. వె. నందసుతుఁడు నాఁగ సౌందర్యనిధి యన
నమరు బిందుపూర్వకము మొదలను
బక్షిగమనుఁ డన నధోక్షజుఁ డన సంయు
తాక్షరాది చెల్లు ననమగురువు. 32

ఆ. వె. అర్ధబిందుసహిత మగువర్ణమునకుఁ బ్రా
సాది యరయ నిడుదయక్కరంబు
నేఁడు మనకుఁ గల్గినాఁడు లక్ష్మీనాథుఁ
డేఁటి కింక నేఁడు మాట లనఁగ. 33

ల. వ్యా :-ఇందు ప్రాయికముగా ప్రాసమునకు మారుగా ప్రాసయతి ఉదాహరింపబడుచున్నది. రెండింటికి నియమములు సమానము.

కుటిల - విటల - హ్రస్వలఘుపూర్వక ప్రాసమునకుదాహరణము

నోట - వాటి - దీర్ఘ పూర్వకప్రాసము ,,

నంద- సౌందర్య - బిందుపూర్వక ప్రాసమున ,,

పక్షిగ - ధోక్షజు - సంయుక్తాక్షర ప్రాసమగుటచే రెండుచోటుల పూర్వవర్ణము గురువు.

నేఁడు - నాఁడు - అర్ధబిందుపూర్వక దీర్ఘపూర్వక ప్రాసము.

ఏఁటి - మాట దీని లక్షణము ప్రకారము మాట శబ్దములో గూడ అరసున్న ఉండవలెననిపించును. గాని ట వర్ణమునకు 52వ పద్యమున వికల్పమని సూచింపబడుటచే ఈపాదమిచ్చుట లక్ష్యముగాదు." మాటలో అరసున్న యుండవలెనని పై పద్యము వలన నూహింపనగును" అనుట వ్వటి పూర్వముద్రణములలో ప్రామాణికము. 52వ పద్యము అరసున్న లేకుండుటకే ప్రమాణము.

ఆ.వె. కుఱుచమీఁదిసున్న మఱి తేల వ్రాయఁ బ్రా
సద్వయాది నిట్లు జరగు నచ్యు
తుఁడు సమస్తవల్లభుఁడు నాఁగ నయ్యచ్యు
తుండు సకలవల్లభుండనంగ. 34

ల. వ్యా :- హ్రస్వముమీద పూర్ణబిందువు వికల్పముగా ఖండముగా మారును-గావున - మారినచో రెండు స్థలముల యందు మారవలెనను భావముతో-తుఁడు - భుఁడు - తుండు - భుండు, అనురీతి నుండవలెనని చూపినాడు.

మఱియు ద్వాదశవిధప్రాసములు.

క. సమనామ ప్రాసము ప్రా
సమైత్రి ఋత్రిలును ప్రాది సములఘువు వికా
ల్పము బిందు వర్ధబింద్వా
ఖ్య ముభయ సంయుక్త సంధిగత సంజ్ఞికముల్. 35

లఘు వ్యా.:- ప్రాసములు 12-

1. సమనామ ప్రాసము - 2. ప్రాసమైత్రి - 3. ఋప్రాసము 4. త్రిప్రాసము 5 ప్రాదిప్రాసము - 6. సమలఘుప్రాసము - 7. వికల్ప ప్రాసము—8. బిందుప్రాసము - 9. అర్ధబిందుప్రాసము - 10. ఉభయ ప్రాసము - 11 సంయుక్త ప్రాసము - 12 సంధిగత ప్రాసము అని వానిపేళ్లు.

1. సమప్రాసము :—

క. అరసున్నలు నెఱసున్నలు
నొరసినవర్ణములు జడ్డయును దీర్ఘమునుఁ
బెరసినచోఁ సమవర్ణము
లరసి నిలుపవలయుఁ దోయజాసనజనకా ! 36

ల. వ్యా. :- అర్ధ బిందువుతోఁగాని, పూర్ణబిందువుతోఁగాని కూడిన వర్ణము, జడ్డ=ద్విత్వము (సంయుక్త వర్ణమనియు గ్రహింపనగును), దీర్ఘము పూర్వమునగల వర్ణము, ఇట్టిది ప్రాసమైనచో అట్టివర్ణములే మిగిలిన పాదములలోఁ గూడ నుంచనగును.

క. పరువడిఁ బ్రాసములు సమా
క్షరసంశోభితములయినఁ, జాలును మఱి త

త్స్వరవైసాదృశ్యంబులు
పరిహరణీయంబు లందుఁ బంకజనాభా! 37

ల. వ్యా. :- ప్రాసము సమాక్షరముగావలెను. యతివలె మిత్ర వర్ణములతో ప్రాసము కూర్చరాదు. అయినను సమానమగు అక్షరము (హల్లు) ఉన్నచో చాలును. సర్వసామ్యము అక్కరలేదు. (వైసాదృశ్యము=విశేషమైన సాదృశ్యము).

ఆ.వె. పీఁడె కృష్ణుఁ డల్లవాఁడె ప్రలంబారి
కొండ యెత్తె నితఁ డతండు ద్రవ్వె
నొడ్డగెడవుగాఁగ దొడ్డరా జేలెడి
పీడుఁ నాఁగ బ్రాస మీడువచ్చు 38

ల. వ్యా. పీఁడే - వాఁడె - అర్ధ బిందుపూర్వకముగా రెండు చోటుల నున్నందున సమప్రాసము.

కొండ - తండు - పూర్ణబిందు పూర్వకముగా రెండు చోటుల నున్నందున సమప్రాసము.

నొడ్డ - దొడ్డ - ద్విత్వాక్షరమే రెండు చోటుల నున్నందున సమ ప్రాసము.

పీడు - మీడు - దీర్ఘపూర్వకత్వము రెండుచోటుల నున్నందున సమప్రాసము.

గీ. ఆయుపేంద్రుప బొడఁగాంచు టేయుపాయ
మనెడు దీర్ఘాదు లచట హ్రస్వాదు లయిన

నయ్యుపేంద్రుని బొడఁగాంచు టెయ్యుపాయ
మన సమప్రాస మగు నూఁదఁజనదు రహల. 39

ల. వ్యా. ;- ఆయు - ఏయు - ఇత్యాదులలో త్రికసంధి జేసి (దీర్ఘమును హ్రస్వముగాను - మీదివర్ణమును ద్విత్వముగాను జేసి).

అయ్యు - ఎయ్యు - అనురీతిగా రెండు చోట్లను రూపసామ్యముతో ప్రాసముంచినచో మాత్రమే సమప్రాసమగును. భిన్న రూపములతో ప్రాస ముంచరాదు రహవర్ణములు (శషసహలును) పరమైనపుడు ద్విత్వము (పూర్వవర్ణమునకు హ్రస్వమును) రాదు.

2. ప్రాసమైత్రి :—

గీ. లళలు రెండును నొండొంటఁగలసి వచ్చు
నమరు నన్యోన్యమును ఋయుతాయుతములు
బిందుపూర్వమై తమలోనఁ బొందు బమలు
ప్రాసమైత్రికి నిది స్వరూపంబు దెలియు. 40

ల. వ్యా:-1)ల-ళ ఈ రెండును మిత్రవర్ణములగుటచే పరస్పరము ప్రాసము చెల్లును.

2) ఋవర్ణముతో గూడిన హల్లునకు- ఋవర్ణముగాక మిగిలిన అచ్చులతో గూడిన హల్లునకు ప్రాసము వేయనగును. (ఇది స్పష్టార్థము మాత్రమే చెప్పబడినదని గ్రహింపనగును)

3) బిందుపూర్వకమైన 'బ-మ', వర్ణములు పరస్పరము ప్రాసము నకు చెల్లును. (తెనుగున బిందుపూర్వక మ కారముండదు. కావున బిందు పూర్వక బకారము-ద్విత్వమకారముతో ప్రాసము చెల్లునని చెప్పవలసి యుండును. కాని ఇచ్చిన ఉదాహరణము ప్రథమాపి[illegible]త్త మువర్ణము 'ంబు'

'ంబు' 'మ్మ' అను రూపములతో ప్రాసమువాడుట సంప్రదాయములో గోచరింపనందునను; ఇది గ్రాహ్యముగాదు. కావున ప్రథమావిభక్తి మువర్ణము 'మ్మ'గా మారిన స్వరూపములో 'నెమ్మి' ఇత్యాదులలోని సహజ ద్విత్వ మకారముతో ప్రాసము చెల్లునని చెప్పుట యుక్తము. ఇట్లు చెప్పినచో నిదియు స్పష్టార్థమె అగును) ఈ మూడు విధములు ప్రాసమైత్రిప్రాస మనదగును.

ఆ. వె. నీలవర్ణు గర్భగోళంబు నందు లో
కంబు లెల్ల నుండు నెమ్మితోడ
శ్రీకినొదయు, డుజ్జ్వలాకృతి యితం డన్నం
బ్రాసమైత్రి యిట్లు వరంగు, గృష్ట! 41

ల. వ్యా:- నీల- గోళ- లకారమునకు ళకారముతో ప్రాసము గూర్చబడినందున ప్రాసమైత్రి.

కంబు- నెమ్మి- బిందుపూర్వక బకారమునకు ద్విత్వమకారమునకు ప్రాసముగావున ప్రాసమైత్రి.

ఈ గ్రంథముననుసరించి 'నెంమి' అని వ్రాయుట - ఉచ్చరించుట ఆనాటి అలవాటని ఊహచేయవచ్చును.

శ్రీ కి - లాకృ - ఋవర్ణయుత కకారమునకు - ఋభిన్నమగు అచ్చుతో గూడిన కకారమునకు ప్రాసముచేయుటచే ఇది ప్రాసమైత్రి.

గీ. తగ ఋకారాన్వితంబు ద్విత్వంబు గాంగం
బరంగు నచ్చపుజడ్డతోం బ్రాసమైత్రి
యకృపానిధి హరింగని ప్రొక్కె రనంగ
సంభృతాశ్రితుం డతిశయోజ్జృంభుం డనంగ. 42

లా. వ్యా:- ఋకారముతో గూడిన ద్విత్వవర్ణమునకు కేవల ద్విత్వవర్ణముతో ప్రాసము గూర్పనగును. ఇదియు ప్రాసమైత్రియగును.

అక్కృ - మ్రొక్కి - అనునది ఉదాహరణము.

సంభృ - జృంభు - అనునది 'జడ్డ' అనుపదమునకు సంయుక్త అర్థము చెప్పి

సమ్ఫు - జృమ్భు - అనురీతిగా వ్రాసి ఉదాహరణమనదగును. వాస్తవమునకు ఈ రెండు ఉదాహరణములు-ఇందు చూపిననియమము గూడ 40వ పద్యమున చూపిన రెండవనియమమున అన్తర్భవించునుగావున స్పష్టార్థమె అనదగును. ఋకారముగూడ మిగిలిన అచ్చులవంటిదే స్వరమైత్రి -ప్రాపమున అవసరములేదని 37వ పద్యమున చెప్పబడినది.

3. ఋప్రాసము :—

క. అరయ స్వరగణ మయ్యు ఋ
కారము ఋప్రాస మనఁగఁ గదియును రేఫన్
జేరి తనయురముఁ దన్నిన
యాఋషిపాదంబుఁ బిసికె నచ్యుతుఁ డనఁగన్. 43

లా. వ్యా:- కేవల ఋవర్ణము రేఫతో ప్రాసమున చెల్లును.

జేరి- - యాఋ- అనునది ఉదాహరణము. ఇట్టి ప్రయోగము ప్రాసములలో అప్రసిద్ధము-

గీ. తెల్లమిగ ఋకారము యణాదేశవశత
రేఫ యగుటఁ బ్రాసంబయ్యె రేఫ కిట్టు
లిదియె పరవర్ణయుత మయ్యెనేని ప్రాస
మైత్రి యగుఁ గాని రేఫసంబంధి గాదు. 44

ల.వ్యా:- ఋకారముయణా దేశమున రేఫగా మారును. (పితృ+ఆనతి= పిత్రానతి) కావున ఋకార రేఫలు పరస్పరము ప్రాసమున మిత్రము లగును." "ఈ ఋకారము పరమగు వర్ణముతో కూడినచో ప్రాసమైత్రి యగునుగాని రేఫసంబంధిగాదు." (అను ఈ వాక్యము సమన్వితమగుట లేదు. పరవర్ణముతో గూడుట అనగా 'ఋక్' అనురీతిగా గావచ్చునుగాని దీనికి ప్రాసమైత్రితో సంబంధములేదు. అజాద్యుత్తర పదముతో సంధిని బొందిన 'పిత్రానతి' ఇత్యాది రూపము పరవర్ణముతో గూడిన దానికి లక్ష్యమని భావించినను ప్రాసమైత్రితో సంబందము గాన్పించుటలేదు. కావున పరవర్ణము వేరొక హల్లుతో గూడినది, అని అర్థముచెప్పి 'ప్రాసమైత్రి' ఉదాహరణములతో 'శ్రీకి-ఆకృ' అనురీతిని సంబంధము చెప్పవలెనని తోచుచున్నది. ఇందలి 'ఋకారము యణాదేశవశత రేఫయగుటఁ బ్రాస మయ్యె-రేఫకిట్టులు'అను కారణముగూడ సరియని దోఁచుటలేదు. అట్లయి నచో ఇ-ఉ-ౡ-వర్ణము గూడ యణాదేశసంధిలో య -వ -లలుగా మారు నుగావున వానికిని ఈ విధముగా ప్రాసమొప్పవలసి యుండును, ఇట్టి ప్రయోగములు ఋకారవిషయమున గూడ కన్పట్టుటలేదు)

4. త్రిప్రాసము :—

గీ. సంఖ్యఁ బలుకుత్రికారంబుఁ జనుఁ దకార
సదృశమై త్రికారప్రాససంజ్ఞ గలిగి
యాత్రివిక్రమును డభయప్రదాత యనఁగ
వాక్త్రిపథగోజ్జ్వలులు విష్ణుభక్తులనఁగ. 45

ల. వ్యా:- సంఖ్యావాచకమగు 'త్రి' శబ్దమును కేవల త కారముతో ప్రాస మున గూర్పవచ్చును. ఉ. అత్రి - దాత - ఇట్టిది వేరొక హల్లుతో గూడినను జెల్లుననుటకు వాక్త్రి - భక్తు - అని ఉదాహరణము.

గీ. ఈత్రి కారంబునకుఁ దీయ యెసఁగఁ గ్రింది
రేఫ సంప్రసారణమున ఋత్వ మయి తృ
తీయయగు నీత్రికార మర్దించి చూడ
నాతకారంబునకుఁ బ్రాసమయ్యె నచట. 46

లఘు వ్యా:- ఈత్రిశబ్దము 'తీయ' అను ప్రత్యయముతో గూడినప్పుడు - సంప్రసారణముచే రేఫ-ఋవర్ణముగా మారి 'తృతీయ' అని అగును. తృవర్ణము తగణాంతము నందలి మిగిలిన అన్ని వర్ణములతోను ప్రాసముగా గూడనుగదా! కావున ఈ 'త్రి' అనుదానికి కేవల త కారముతో ప్రాసము గూర్చవచ్చును. (ఇట్టి ప్రయోగములు ప్రచురముగా గన్పట్టుట లేదు.)

గీ. ఇ ఉ ఋ ౡల కచ్చు పరమగునేని సంధి
య వర లాదేశ మగునట్టి యవరలలకు
నడరి ఇ ఉ ఋ ౡ లాదేశ మయ్యెనేని
యది కృతుల సంప్రసారణ మండ్రు బుధులు. 47

లఘు వ్యా:- ప్రసంగవశమున యణాదేశసంధి-సంప్రసారణములను వివరించుచున్నాడు.

ఇ-ఉ-ఋ-ౡ- అనువర్ణములకు విజాతీయమగు అచ్చువరమైనపుడు య-వ-ర-ల-లాదేశమగును. ఇది యణాదేశమనబడును. ఇట్టి య వ ర ల-లకు ఆయానిమిత్తములందు ఇ ఉ ఋ ౡ లాదేశమగును. "ఇగ్యణః సంప్రసారణమ్" అని (1-1-45) పాణిని సూత్రము.

5. ప్రాదిప్రాసము :—

గీ. ప్రాదియైన యనశబ్దంబు ప్రాణ మగుటఁ
బరఁగ ణనలకు వేర్వేఱ ప్రాసమయ్యె
క్షోణిధరుఁ డత్తె నేనుఁగు ప్రాణ మనఁగ
దానవారాతి ప్రేతలప్రాణ మనఁగ. 48

ల. వ్యా:- 'ప్ర' అను ఉపసర్గతో కూడిన 'అన' శబ్దము 'ప్రాణము' అని అగునుగావున 'ప్రాణ' శబ్దములలోని 'ణ' వర్ణమునకు-నకారముతో కూడ ప్రాసము చెల్లును.

క్షోణి - ప్రాణ - ఇచ్చట ణ కారముతో ప్రాసము కూర్చబడినది.

దాన - ప్రాణ - ఇచ్చట న కారముతో ప్రాసము కూర్చబడినది.

ఇట్లు వినబడుచున్న 'ణ'కారముతోడను-పూర్వరూపమగు 'న' కారముతోడను గజ 'ప్రాణ' శబ్దమునకు ప్రాసము చెల్లును. ఇది ప్రాది ప్రాసమనబడును.

6. సమలఘుప్రాసము :—

గీ. ఓలి రేఫతోఁగూడియు నూఁదఁబడక
తేలి తెలుఁగునఁ దమయట్టి ప్రాలలోన
సమలఘుప్రాస మగు టెక్క లమరఁబట్టి
విద్రిచె నసురఁ గృష్ణుఁడు దిక్కు లద్రువ నన౯. 49

ల.వ్యా:- రేఫతో గూడిన సంయుక్త వర్ణములైనను అద్రుచు-విద్రుచు-ఇత్యాది పదములలో సంయుక్తమునకు పూర్వవర్ణము గురువుకానేరదని సంప్రదాయము, అట్టి పదమును ఒకచో ప్రయోగించినచో రెండవచోట గూడ అట్టిపదమునే ప్రాసమునకై ప్రయోగించవలెను. లేనిచో ఒకచో గురు

పూర్వము-ఒకచో లఘుపూర్వము ప్రాసముగాగలదు. అట్టి వైషమ్యమును పరిహరించుటకై 'విద్రిచే-లద్రుప' ఈ తీరుగ ప్రయోగించినచో సమలఘు ప్రాసము అగును. ఇందు 'వి-ల' వర్ణము లఘువులే.

7. వికల్ప ప్రాసము :—

గీ. సానునాసికలౌ వర్గహల్లులకుఁ దృ
తీయములు వికల్ప ప్రాసమై యెలర్చు
ప్రాజ్ఞ్నగంబుపైరవిదోచెఁ నగ్ని వోలెఁ
ప్రాఙ్ముఖుండై నుతించెనీవాగ్మి యనఁగ. 50

ల. వ్యా:- అనునాసిక వర్ణములగు ఙ-ఞ-ణ-న-మ-అను వర్ణములతో గూడినట్టి వర్గములలోని మొదటి నాల్గువర్ణములు వికల్పముగా తత్తత్పంచమాక్షరములుగా మారును. అట్టిచో అట్టి మార్పు చెందక మూడవ హల్లులుగా నున్న రూపములతో గూడ ప్రాసమును గూర్పవచ్చును.

ఉ ప్రా జ్ఞ - అగ్ని - ప్రాఙ్మ - వాగ్మి.

8. బిందుప్రాసము :—

గీ. వేర్చి పొల్లున కారంబు బిందు వగుచు
మీఁద నున్నధకారంబు నూఁదఁ బ్రాస
బంధమగుఁ గృష్ణుఁ డుదయించినం ధరిత్రి
యంతయును నిరుపద్రవం బయ్యె ననఁగ. 51

ల. వ్యా:- కేవల న కారమునకు (ద్రుతమనుటయుక్తము) ధకారము పరమై బిందువుగా మారినప్పుడు - బిందుపూర్వక ధకారముతో ప్రాసము గూర్పవచ్చును. ఉ-'బంధ-నంధ' ఇది వాస్తవమునకు జెప్పనవసరము లేదు. యథాశ్రుతమగు రీతిలో వర్ణములను గ్రహించుట ప్రాసము లన్నింటియందు సమానమే గావున స్పష్టార్థమని గ్రహింపవలెను.

9. అర్ధబిందు ప్రాసము :—

గీ. సార్ధబిందువు లై తేలినట్టి పటల
కరయఁ బ్రాసంబు నిర్బిందు వైనఁ జెల్లు
వీఁపు మూఁపులు మఱి తలమోపు లయ్యె
మాట లేఁటికి మేటి తాఁ బేఁటి కనఁగ. 52

ల. వ్యా:- అర్ధబిందువులతో గూడిన 'ప-ట' వర్ణములకు -అర్ధ బిందువులు లేని 'ప-ట' వర్ణములతో ప్రాసము గూర్పవచ్చును. "వీఁపు—మోపు-' -తేఁటి"

10. ఉభయప్రాసము :—

క. చూడఁగ లకార రేఫలు
గూడుడకారంబు చను నకుంఠిత గతిఁదో
డ్తోడన నుభయప్రాసము
జాడఁబడును సంయుత ప్రసంగతిఁ గృష్ణా! 53

ల. వా:- 'ల,ర' వర్ణములతో గూడిన డ కారము-కేవల డ కారముతో కూడ ప్రాసము చెల్లును.

ఆ. వె. పాఁడి మరగి బ్రతుకువాం డ్రిల బ్రేఁతలు
వాండ్ర వెన్న లేలఁ దండ్రి ! యనఁటి
పండు కొఱకు వింత యుండ్లకు బోకు కృ
ష్ణుండ నీకు బ్రాతె పండ్లు నిచట. 54

ల. వ్యా:- పాఁడి - వాంఁడ్రి, పండు - యిండ్ల
వాంఁఢ - దంఁడ్రి, ష్ణండ - పండ్లు.

ఇందలి మొదటి ఉదాహరణమున ఒకచో ఖండబిందువు-వేఱొకచో పూర్ణబిందువు పూర్వమున నుండుటచే అయుక్తము. ఈ లక్షణమునకు లక్ష్యములు ప్రామాణిక కావ్యములలో గన్పట్టవు. 2, 3, 4, ఉదాహరణములుకూడ అట్టివే.

గీ. రలయుతాయుత ప్రాస మార్గముఁ దలంచి
వాండ్ల లేఁ జూపు మోముఁల దీంద్రమారె
ననుచు రెండును గూర్చిన ననువుఁదప్పు
నంద్రు నిఖిలార్థవిదులైన దండికవులు. 55

ల. వ్యా:- 'ల-ర' వర్ణములతో గూడియున్న—కూడని-కేవల డ కారములకు ప్రాసమూండుటచే 'డ్ర=డ=డ్ల' అను సామ్యముచే డ్ర—డ్ల అను వానికి గూడ సామ్యమును భావించి ప్రాసమున వాడరాదు అని మహాకవుల అభిప్రాయము. కావున—వాండ్ల—దీంద్ర' అను రీతిగా ప్రాసము గూర్పరాదు.

11. సంయుత ప్రాసము:—

ఆ.వె. పాడు నూరు ప్రోలు బహువచనంబులై
పరఁగుచుండు నూఁది పలుకు నవుడు
తేల్చి పలుకునవుడు దీపించు సంయుత
ప్రాస మిరుదెఱఁగులఁ బద్మనాభ! 56

ల. వా:- పాడు - ఊరు - ప్రోలు - అను (ఇత్యాది) పదములు బహువచనములలో పాళ్ళు - ఊళ్లు - ప్రోళ్లు - అనిగాని-పాళులు-ఊళులు-ప్రోళులు-

అవిగాని రూపములను బొందును. సంయుక్త రూపములకు సంయుక్త రూపములతోను అసంయుక్త రూపములకు అసంయుక్తములతోను (ఉదాహరణమును ప్రాసము వేయుట సంయుత ప్రాసమనబడును....

ఆ.వె. పాళ్ళ మనుజు లెక్క నూళ్ళ గాఁదోడఁగె న
య్యాళ్ళ మిగుల బలసెఁ బ్రోళ్ళ గాఁగ
భాగ్యవంతుఁ డేలుపాళులు నూళులు
ప్రోళు లయ్యె బ్రాతె కూళులిచట. 57

ల. వ్యాః- పాళ్ళ - నూళ్ల ప్రోళ - కోళ
య్యాళ్ల - బ్రోళ్ల

ఆ.వె. తెలుఁగునందు లేదు లలిఁ గ్రిందిసుడి గ్రుచ్చె
గ్రుమ్మెనాఁగ రేఫకొమ్ము గాని
ప్రాసమైత్రి చొరదు దా సంయుత ప్రాస
మగును రేఫయుతము ననుసరించి. 58

ల. వ్యాః- తెలుగులలో క్రింది సుడి-అనగా ఋవర్ణములేదు. సంస్కృతమందలి ఋవర్ణము తత్సమములలో నున్నను అచ్చతెనుగు పదములలో లేదని గ్రహింపవలెను.

గ్రుచ్చె - క్రుమ్మె - ఇత్యాదులలో రేపము - ఉ కారమున గలదు.

అట్టివానికి అసంయుక్త హల్లుతో ప్రాసము చేయరాదు.

ఋకారంమునకు వలె ప్రాసమైత్రి వీనికి గూడదని తాత్పర్యము.

క. ఈ క్రిందటి రేఫలునను, మైత్రాలు
చుఁదేలి ప్రాసమగు సంయుక్తం
బా క్రూరన క్రి భయమున, వాక్రువ్వ
దె గజము భక్తవత్సలునఁగన్. 59

లి. వ్యా:- కావున - అక్రు - వాక్రు - అనురీతిగ సంయుక్త వర్ణ ప్రాసమె గూర్పనగును.

క. ధ్రువముగ సంధిజనితరూ
పవిశేషప్రాస మనఁగ బరఁగు పకారం
బవిరళవకార మగు న
య్యా వదాఅవపా లెఱుంగ ననఁగ ముకుందా! 60

లి. వ్యా:- సంధి కార్యము చేగలిగిన రూపవిశేషముగల చోటులలో సిద్ధ రూపమున గల వర్ణములతోడనే ప్రాసము గూర్పవలెను. ఉదాహరణము నకు-'ప'కారము ప్రథమా విభక్తి పైనున్నపుడు వ కారముగా మారును. కాబట్టి 'వ' కారము తోడనే ప్రాసము వేయవలెను. కావున-

ధ్రువ-పవి-బవి-య్యవ- (అయ్య+పదారవ) అని ప్రాసము యుక్తము.

వ. అది యెట్లనిన.

క. ప్రథమాంత విభక్తుల పైఁ
గథితములగు కచటతపలు గసడదవలగుఁ
బృథివి నివి గజడదబలగుఁ
బ్రథమవు సున్న లగునాంత పదములఘీ్యాదన్. 62

అ. వ్యా:- దానికి వివరణమును చూపుచున్నాడు. ప్రథమాంత పదములపై గల కచటతపలు గసడదవలుగా మారును. ద్రుతప్రకృతికములపై గల కచటతపలు గజడదబలుగా మారును. ఇట్టిచో పూర్వవర్ణమగు నకారము బిందువుగమారును. ఇట్టి సంధిస్థలములలో సిద్ధరూపమునగల వర్ణములతోనే ప్రానమును గూర్పవలెను.

ఉదాహరణము :

గీ. వాఁడు గనువాఁడు నేకొనువాఁడు డెక్క-
లాఁడు వాఁడు దపోనిధి వాఁడు పెద్ద
చిక్కఁ గరి మ్రొక్కఁజెలి వాక్కఁడక్క పెట్టె
శౌరిఁ దలఁచేనిక బిలిచె నాసంధు లిట్లు. 63

ఆ.వె. ఆయచేత సద్వితీయ దానిజరూప
మయ్యు నుండుఁ బ్రథమయట్టు లుండుఁ
గ్రతువు గాచె దాశరథి కృష్ణుఁ డొకపర్వ
తమును గొడుగు భంగిఁ దాల్చెననఁగ. 64

గీ. అచ్చుమీఁదచ్చున యకార మాయుజుండు
కొమ్ము గలహల్లు ప్రథమైనఁ గ్రుంకు నచ్చు
గురుఁడుపేంద్రుండు పెఱచోటఁ గ్రుంకు నొండెఁ
జను నకారంబు జనులందు జనులయందు. 65

గీ. ఓలిఁ గర్మధారయషష్ఠు లుత్వములుగ
నచ్చు తుద నుండ టనుములౌ నాంధ్ర సంధిఁ

గఱుకుటగచరు ల్గటి రక్కెజవుటుదధి
వితతయశుఁ డైన రాజునానతి ననంగ. 66

గీ. నుఱులురులు షొల్లు తొను దెనుంగు నందు
హేమ మిది వదాల్వాన్న నల్మోము లతఁడు
ప్రబలి హరిఁ గొల్చియున్న వా ర్పరమమునులు
గోటిలో నొప్పు నతికిఁ గన్గొగ లనంగ. 67

ల. వ్యా:- ఈ పద్యములలో వ్యాకరణ కార్యములు పేర్కొనబడినవి. స్పష్టము.

గీ. ద్విత్వమున శాదివర్ణంబు తెనుఁగునందు
నూఁదకుండును వలసిన నూఁదియుండు,
జానకీవల్లభుఁడు క్షమాశాలి యనఁగ
దశరథాత్మజుఁడు స్వామి ధాత్రి కనఁగ. 68

ల. వ్యా:- 'ద్విత్వము' అను శబ్దము 'సంయుక్త వర్ణము' అనునర్థమున వాడబడినది. సంయుక్తమునకు ముందున్న వర్ణము వికల్పముగా గురు వగునవి తాత్పర్యము.

ఉ- (1) 3వపాదమున-'డుక్ష' ఇచ్చట గీతి లక్షణమననుసరించి 'డు' లఘువు కావలెను. అట్లె ప్రయోగింపబడినది.

ఉ- 2) 4వ పాదమున 'జుఁడు - స్వామి' ఇచ్చట గీతి లక్షణమననుసరించి 'డు' గురువుకావలసి యున్నది. గురువే అయినది. (వాస్తవమునకు "సంయుక్తే సంస్కృతా ద్యేతు సర్వమత్ర ద్ద పదం లఘు అనునద్వారణ కారికననుసరించి- సాంప్రదాయక ప్రయోగములననుసరించియు, సంస్కృతపదాది సంయుక్తము పరమగునపుడు పూర్వ

మందున్న తెనుగు వర్ణము ఎప్పుడును గురువును కారాదు. అందుకు విరుద్ధముగా వికల్పముగా గురువగునని చెప్పుట - ప్రయోగించుట ప్రామాణికము అనదగదు.

మఱియు శబ్దాలంకారవిశేషంబులు ప్రాసంబులు నెట్టివనిన.

షడ్విధ ప్రాసములు

క. అమరఁ గదుదుష్కరము ద్వం
ద్వము త్రి చతుష్ప్రాసములును దగ నంత్యప్రా
సమును ననుప్రాసము ననఁ
గ్రమమున షడ్విధము లయ్యెఁ గంసవిదారీ! 70

అ. వ్యా:- దుష్కరము - ద్వన్ద్వము - త్రిప్రాసము - చతుష్ప్రాసము అంత్యప్రాసము - అనుప్రాసము అని శబ్దాలంకారమై పరగుచున్న ప్రాసము - ఆరు విధములు

1. దుష్కర ప్రాసము:

క. దోఃకీలితమణికటక యు
రః కలితరమాభి రామ రంజితసుజనాం
తః కరణ ఖండితారా
రః కందుక యనఁగ దుష్కరప్రాసమగును. 71

అ. వ్యా:- దుష్కరము-చేయుటలో శ్రమ గలిగించునది అని భావము. శ్రమతో సాధింపబడు ప్రాసము అని అర్థము తెలియుచున్నది. ఇందు విసర్గపూర్వక కీ కారము ప్రాసముగా చూపబడినది గావున దుష్కర ప్రాసము. ఇది ఒక విధము. ఇట్లే పలువిధములుగా దుష్కర ప్రాసము చూపవచ్చును. మొదటి రెండు పాదములలో త్రిప్రాసము గూడ ఇందు కన్పట్టుచున్నది. దోఃకీ-రఃక-తఃక-రఃక,

2. ద్వంద్వప్రాసము:—

క. కంజనయన భవభీతివి
భంజన శుకశౌనకాది బహుమునిచేతో
రంజన ద్వంద్వప్రాస మ
నంజను నిప్పాటఁ బల్కనం గృతు లందున్. 72

ల. వ్యా:- ద్విప్రాసమనగా వర్ణద్వయమునకు ప్రాసము చూపుట. లక్షణములు సంజ్ఞలచే తెలియుచున్నందున ఉదాహరణములు మాత్రము గ్రంథకర్తచే చూపబడినవి.

కంజన—భంజన - రంజన - నంజను -

3. త్రిప్రాసము :

క. తానవనీత ప్రియుఁ డన
దానవనిర్మూల నైకతత్పరుఁ డన స
న్మానివినుతుఁ డన నతసుర
ధేను వనం గృతులయందుఁ ద్రిప్రాసమగున్. 73

ల. వా:- ఇట్లె మూడు వర్ణములతో ప్రాసమును చూపుట !

తానవనీ - దానవని - న్మానివిను - ధేనోవన

4. చతుష్ప్రాసము:—

క. వారణవరద నిశాటవి
దారణ వీరావతార ధరణీవలయో
ద్ధారణ విరచిత సత్యవ
ధూరణ విజయ యనఁ దగి చతుష్ప్రాసమగున్. 74

ల. వ్యా:- ఇందు నాలుగు వర్ణములకు ప్రాసము చూపుట, ఇందు మూడు పాదములు మాత్రమే లక్ష్యము. వారణవర - దారణపీరా - ద్వారణవర-1 "ధారణవరజయ యనంజతుప్రాప్రాసమగున్" అని పాఠాంతరము చూపి ఇట్లుండనగునని లేనిచో చతుష్ప్రాస భంగమగునని పూర్వముద్రణము లందు అధస్సూచికలో గలదు.

ఇది కేవలము శబ్దాలంకారమైనందున నాలుగు పాదములందును చూపనవసరముండదు! వసుచరిత్రాదులలో ఇట్టిలక్ష్యములు చాలగలవు. కావ్యాదర్శములో గూడ ఏ తదనుకూల లక్షణములు గలవు. ఈ ప్రాసము లలో హ్రస్వ దీర్ఘ పూర్వకత్వాదినియమములు గూడ పాటింపనవసర ముందని రెండవ పాదమునుబట్టి తెలియుచున్నది

౫. అంత్యప్రాసము:—

క. అగణితవిభవస్ఫూర్తీ!
నిగమాగమసతతవినుత నిర్మల మూర్తీ
జగదభిరక్షణవర్తీ
యగు నంత్యప్రాస మి ట్లుదంచితకీర్తీ! 75

ల. వ్యా:- పాదాంత్యవర్ణములు ఏకకారముగా నుండుట, స్ఫూర్తీ-మూర్తీ-వర్తీ-కీర్తీ.

క. మొదలిటిప్రాసమె కానీ
యిదియుంత్యప్రాస మనఁగ నేదటకానీ
కదియింపవలయుఁ దానీ
పదనెఱిఁగిన బుధుఁడు కృతులఁబరమ జ్ఞానీ. 76

అ. వ్యా:- పూర్వోక్తములగు ప్రాసములను- ఈ అంత్యప్రాసమును గూడ కవి తత్తదనుగుణముగ కృతులలో ప్రయోగింపనగును - ఈ పద్యమున గూడ అంత్యప్రాసము చూపబడినది.

కాసీ - కాసీ - దాసీ - జ్ఞాసీ -

అనుప్రాసము :-

క. విప్రప్రకరమునిప్రీ
 తిప్రద సుప్రభవ యప్రతిమదోఃప్రభవా
 విప్రణుత సుప్రసన్నయ
 సుప్రాసప్రవణ మిది మనుప్రియచరితా! 77

అ. వ్యా:- ఇందు ఒకే వర్ణము పలుమారులు ప్రయోగింపవలెను.

ఇందు పకార రేఫల సంయోగము గల వర్ణము- 1వపాదమున 3మారులు, 2వపాదమున 4మారులు, 3వపాదమున 2మారులు, 4వపాదమున 3మారులు ప్రయోగించుటచే అనుప్రాసమగును.

)—(

# యతిప్రకరణము

## యతిసంజ్ఞలు

క. విరతులు విశ్రాంతులు మఱి
 విరామములు విశ్రమములు విశ్రాముంబుల్
 విరమంబులు యతు లనఁగా
 విరమణములు నాఁగ వళ్ళు వెలయు మురారీ! 78

అ. వ్యా:- స్పష్టము.

యతిపంచకము :-

క. స్వరయతులు వర్గయతులును
సరసయతు ల్ప్రకటమైనసంయుక్తయతుల్
పొరిఁ బ్రత్యేకయతులు నన
బరఁగును యతిపంచకంబు పంకజనాభా! 79

ల. వ్యా:- స్థూలముగా యతులు ఐదువిధములు. స్వరయతులు, వర్గయతులు-సరసయతులు - సంయుక్తయతులు-ప్రత్యేక యతులు.

యతిపంచకభేదములు :-

క. స్వరయతులు ప్రాది కాకు
స్వరనిత్యసమాసయతులు వర్గయతులు ని
ద్ధరఁబోలికవడి సంయుత
విరతి యనుస్వారయతులు వెలయు ముకుందా! 80

క. ప్రభునామాంతవిరతియన
విభాగవిరమణము భిన్నశ్రమమును గా
స్తుభధర! వికల్పయతి యన
సభేదవిరమణ మనంగ నైదు తెఱంగుల్. 81

ల. వ్యా:- 1) స్వరయతులనగా—— స్వరయతులు-ప్రాదియతి, కాకుస్వరయతి, నిత్య సమాసయతి, అని ఎనిమిది విధములు. వీనితోపాటుగ నిత్యయతియు (10 3-104 పద్యములలో) చెప్పబడినది.

2) వర్గయతులనగా - వర్గయతులు, పోలికవడి, అని రెండు విధములు.

3) సరసయతులు - మూడు విధములుగా చూపబడినవి - కావి ఒక విధముగా పరిగణింపబడినది.

4) సంయుక్త యతులనగా - సంయుక్తయతి, తద్భవవ్యాజయతి, రేఫయుతయతి, అనుస్వారవిరతులు గూడ సంయుక్తయతులే ఇందు మకారయతి ఎక్కటియతి అవి రెండు చూపబడినవి.

5) ప్రత్యేక యతులు అనగా-ప్రభునామంతయతి, విభాగయతి, వికల్పయతి, అభేద విరతి అవి అయిదు విధములు. ఇందు యుక్త వికల్ప యతి వేరేగా చూపబడినది. ఈవిధముగా మొత్తము యతుల సంఖ్య 24 చూపబడినది.

9+2+1+6+6=24.

1. స్వరయతులు :-

ఆ.వె. అగు నకారమునకు నైత్వౌత్వములు వడి
ఈకి ఋత్వమునకు నేత్వ మమరు
నుత్వమునకు నోత్వ మొనరు నీగతి స్వర
యతులు విస్తరిల్లు నబ్జనాభ! 82

లం. వ్యా:- అ,ఆ,లకు-ఐ,ఔ,లు,ఇ,ఈ,లకు -ఋ,ౠ,ఎ,ఏ,లు ఉ,ఊ,లకు -ఒఓలు-మిత్రవర్ణములు గావున పరస్పరము యతి జెల్లును.

క. స్వరములు దీర్ఘము హ్రస్వము
నరయఁగ నొక్కవిధ మెన్న యతులకు సంధ్య
క్షరము లగునచ్చులందు సు
చరితా! హ్రస్వములు లేవు సంస్కృతభాషన్. 83

లం. వ్యా:- హ్రస్వములు-దీర్ఘములు-ఒక విధమైనవి గావున వానివి గురించి పై పద్యములలో చెప్పకపోయినను గ్రహించవలెను. సంధ్యక్షరములు

అనగా-ఏ-ఓ-లు మాత్రమే ఇచ్చట గ్రహింపవలెను. వీనికి సంస్కృతమున హ్రస్వము లుండవు.

క. అలఘుచతుస్సంధ్యక్షర
ములలో నైయాలు దక్క మొదలిటిరెంటన్
దెలుఁగునను హ్రస్వదీర్ఘము
లొలయును నెవలనంగ నోటి లనఁగన్. 84

ల వ్యా:- తెలుగులో ఏ-ఓ-లకు హ్రస్వవర్ణములుండును కావున ఎ-ఏ ఒ-ఓ-అను భేదముగలదు. ఐ,ఔలకీ భేదములేదు.

క. క్రియ నైయౌలకు హ్రస్వ
ద్వయము లమరు నాంధ్రభాషితప్రకరములో
నయిదనఁ దగు నైదనుచో
జయకీర్తి! యవు ననంగఁ జను నౌ ననుచోన్. 85

ల. వ్యా:- ఆంధ్రభాషలో ఐ,ఔ, అనువర్ణము రెండేసి హ్రస్వములుగామారి 'అయి-అవు' అనురూపములు పొందును. ఐదు=అయిదు; ఔను=అవును;

2. గూఢస్వరయతి :-

గీ, స్వరముతుద నుండి లుప్తవిసర్గకోత్వ
మైనస్వరవిరామంబు దాసోఽహ మనగ
నచ్యుతాశ్రితు లర్వి నన్యోన్యమిత్రు
లనఁగ నమ్మురకుంఠుండు యశోఽర్థి యనఁగ. 86

ల. వ్యా:- విసర్గము అంతమందు గల ఆకారము అంతమందు గల పదము సంస్కృతమున 'దాసః'అను రీతి పదము. దీనికి మరల అకారాది పదము

వరమగునపుడు 'దాసోఽహమ్' అనురూపమేర్పడును. ఇట్టిచోటులలో పర పదాదియగు అకారమునకే యతి వేయవలెను. ఉ-జన-సోఽహ; అచ్యు--న్యోన్యః; అన-శోఽర్థి ఇందు గూఢముగానున్న స్వరముతో యతివేయు టచే గూఢ స్వరయతి అని సంజ్ఞ గలిగినది.

3. ఋకారస్వరూపయతి :-

గీ. క్షితి ఋకారరూపస్వరయతులు వఱఁగు
ఋగ్యజుస్సామవినుతుండు కృష్ణుఁ డనఁగ
వృష్ణికులజుండు కరుణాసమృద్ధుఁ డనఁగ
హేమపీతాంబరుఁడు దేవవృషభుఁ డనఁగ. 87

లి. వ్యా:- కేవలము ఋవర్ణము-ఇతరేతర హల్లులతో గూడిన ఋవర్ణము-హల్మైత్రిని....పాటింపకుండగ పరస్పరము యతి చెల్లును. ఉ-1) ఋగ్య -కృష్ణుకు, ఇచ్చట కేవల ఋవర్ణమునకు కవర్ణముతో గూడిన ఋవర్ణ ముతో యతి వేయబడినది.

2) వృష్ణి-మృద్ధు - ఇచట హల్మైత్రిలేని యములతో గూడిన ఋవర్ణమునకు యతి గూర్చబడినది. 3) హేమ-వృష-ఇచ్చట హకారము వరనయతి ద్వారా అన్ని అచ్చులకు తగును గావున (అనగా హకార మందియు హల్మైత్రి విషయమున లేనట్లు పరిగణింపబడును. 'వృ' వర్ణము లోని ఋవర్ణముతో యతి కూర్చబడినది. ఇవి ఋకార స్వరూపమును నిమిత్తముగా గొని ఏర్పడినందున ఋకార స్వరూప యతులుగా పేర్కొన బడినవి.

4. రీవిరమము :-

క. విలసత్ద్రికారమునువ
ట్రిల రీవిరమంబు శౌరి ఋషులకు కళ్యా

త్సులభుఁ డనఁగ నీయేలకుఁ
దలఁపఁగ రీతోడి విరతి తలకొన దెందున్. 88

లి. వ్యా:- రి-వర్ణము ఋవర్ణముతో యతి చెల్లినచో రీ విరమము అన బడును.

ఉ- ట్రిల - ఋషు-ఋవర్ణముతో యతి చెల్లినంత మాత్రమున-ఋవర్ణమునకు మిత్రములైన 'ఇఈఎఏ'లతో ఈ'రి' వర్ణమునకు యతి గూర్పరాదు. (ఇందుకు ఋవర్ణములోఁగల రేఫాంశము కారణమననగును)

గీ. తెల్లముగ ఋకారము యణాదేశశక్తిఁ
గలుగు రేఫయిత్వమునందుఁ గదిసి యతికి
నట్టిరికి నీయేలతో నన్వయించు
నట్టిసత్త్వంబు లే దది హల్లుగాన. 89

లి. వ్యా:- ఋకారము యణాదేశముచేత రేఫగామారును. దానికి ఇత్వము గూర్పగా 'రి' అగును. అట్టి హల్లు గూడిన రివర్ణముతో మైత్రికి కేవలము అచ్చులగు 'ఈఏ' (ఇఎ)'లు సమములు గావు.

5. ఌకారవిరతి :—

గీ. మును ఋకార మీ యేలతో నొనరినట్లు
చేర దొకట యణాదేశకారణమున
ఘనలకారంబ యగును ఌకారవిరతి
క్లృప్తి లేదు శౌరిగుణావళికి ననంగ. 90

లి. వ్యా:- ఋకారము ఇ-ఈ-ఎ-ఏలతో చెల్లినట్లుగా 'ఌ వర్ణము' చెల్లదు. యణాదేశమున ఌకారము లకారముగా మారును గావున దానికి 'ళ' వర్ణముతో యతి చెల్లును.

ఉ క్లృప్తి-ళికి-

క. స్వరములు కాదుల నొందిన
నరదుగ స్వరయతులు దగును ప్రాదులు గాకు
స్వరమును నిత్యసమాసా
క్షరసంధులు రెండు నగు భుజంగమ శయనా! 91

అ. వ్యా:- ఈ రీతిగా స్వరమైత్రి కేవలము అచ్చులకే కాక—కకారాది హల్లులతో గూడినప్పుడు గూడ నుండవలెను. ప్రాది-కాకుస్వర—నిత్య సమాస-అక్షరసంధి (ముందు చెప్పబోవు నిత్యయతి యని భావము) అను వానిలో మాత్రము- అజ్ఝల్లులకు—కేవల స్వరములకు గూడ యతివేయ వచ్చును. (కావుననే వానిని ఉభయ యతులని కొందరందురు.)

గీ. ప్రాదినిత్య సమాసశబ్దములు గాక
పెరపదంబుల పైనచ్చు బెరసినప్పు
డన్నియును స్వరయతులగు సాంబగురుడు
శ్రీశుఁ డమరాన్వయాబ్ధి పూర్ణేందుఁ డనఁగ. 92

అ. వ్యా:- ప్రాది-నిత్య సమాస ప్రభృతులలో తప్ప మిగిలినచోట్ల-సంధి జరిగినప్పుడు ఉత్తర పదాది వర్ణమైన స్వరముతో మాత్రమే యతి గూర్చ వలెనుగాని విభజింపకుండగ అజ్ఝల్యము దాయమునకు యతి గూర్చరాదు. ఉ- డు+అన్ని-(స+అంబ) సాంబ; శ్రీ+ఈశు -(పూర్ణ+ఇందు) ర్ణేందు.

6. ప్రాదియతి:—

క. ధర నుపసర్గలు ప్రాస్వప
దురపాభిప్రతిసువిన్య దుపపర్యధిసమ్
నిరతిపరాజవులిరువది,
పరాజులు చొరవు తెలుగు బాసను సెందున్. 93

ల. వ్యా:- ప్ర-అను-అవ-దుర్-అప-అభి-ప్రతి సు-వి-ని-ఉత్- ఉప-పరి-అధి-సమ్-నిర్-అతి-పరా-ఆ(జ్)-అపి అనునవి ఉపసర్గలు, (నిస్-దుస్ అనువానిని రూపసామ్యముచే నిర్-దుర్-లలో అన్తర్భవింపఁజేసి గాబోలు ఈతడు పరిగణింపలేదు) వీనిలో 'పరా-ఆజ్-అపి' అనునవి తెలుగుభాషలో ప్రవేశింపవు. ఈ ఉపసర్గలతో సంధి జరిగినప్పుడు స్వరమైత్రిగాని వ్యంజన మైత్రిగాని పాటింపవచ్చును.కావున ఇది ఉభయ యతులలో జేరినది ఇట్లనుట యుక్తముగాదు. ఉపసర్గలన్నియు తత్సముల ద్వారా మాత్రమే తెలుగులో ప్రవేశించును. గాని స్వతంత్రముగా ప్రయోగింపబడవు. అట్టి తత్సములలో 'పరాభవ-ఆక్రమణ-అపిధాన ఇత్యాది శబ్దములు ఈ మూడు ఉపసర్గలతో గూడియున్నవి. 94వపద్యమున మొదటిపాదములో 'పరాక్రమంబు' అని ప్రయోగింపబడినది." వీనిలో పరా-ఆజ్-అపి-అన్నవి కాక మిగిలిన పదు నేడును పరస్పర సంధియైనప్పుడు స్వరయతియైనను వ్యంజన యతియైనను ప్రయోగింపదగును" అనిపూర్వ ప్రతులలోని టీక. ఇదియు యుక్తముగా గన్పట్టదు. వానిని విభజింపనక్కరలేదు

వీని కుదాహరణము :

ప్రాంతనిరంతరాన్విత దురంతసమస్తపరాక్రమంబున
త్యంతమదాప్తిశోభన మపాయ ముపాయము వీక్షణంబు ప్ర
త్యంత మభీష్టమధ్యయము స్వాంతము నీత ముదంచితంబుప
ర్యంతమనంగసంధిలుఁ దిగంబుగ రెంటను బ్రాదులచ్యుతా!

ల. వ్యా:-

1వ పాదమునందు - ప్రాంత (ప్ర+అంత) —దు, రంత (దుర్+అంత)
2వ " - అ,త్యంత (అతి+అంత—అ,పాయ (అప+అయ)

3వ " - ప్రత్యంత (పతి+అంత — స్వాంత (స్వ+అంత)
4వ " - ప, ర్యంత (పరి+అంత — రంబుగ—అని
ఉదాహరణములు.

ఇందు నాల్గవ పాదమున వ్యంజనయతి (లో సంయుక్తాక్షర యతి) పాటింపబడినది.

1,2, పాదములలో రెండుచోట్ల స్వరవ్యంజనయతుల కపకాశ మున్నందున-రెండుచోట్ల ఉపసర్గములే ప్రయుక్తమైనందున దేనిని పాటించెనో నిర్ణయించుటకు గపుకములేదు. 3వపాదమున స్వరమైత్రి మాత్రమే పాటింపబడినది. కావున 3,4 పాదములు స్పష్టోదాహరణములు. ఇట్లు రెండు విధములుగ యతులను పాటింపవచ్చును.

7. కాకు స్వరయతి.

క. కాకుస్వరయతి యగు నితఁ
డే కదలక జలధిఁ బవ్వళించె ననఁగఁ బ్ర
శ్నా కలితదీర్ఘ మగు నితఁ
డే కవ్వడి రథముఁ గడపె నిమ్మల ననఁగన్. 95

ల. వ్యా:- ప్రశ్నాద్యర్థములలో ప్రయోగించు దీర్ఘము గలచోటులలో ఉభయయతులను గూర్చవచ్చును.

ఉ 1) డే (ఇతఁడు+ఏ) - ళించె; ఇది వ్యంజనయతి.
2) డే ( " ) - ఇమ్మ; ఇది స్వరయతి.
ఇందవధారణార్థకమగు 'ఏ'కారము ప్రయుక్తమైనది.

ఆ.వె. వలదు కృష్ణ యెఱుఁగవా మున్ను నన్ను నీ
వావిరుద్ధభావ లాడ నేల

లోన నెట్టియలుకలో నాఁగఁ గాకుస్వ
రోక్తి రెంటఁ జెల్లు నొగి ధరిత్రి. 96

అ. వ్యా:-

1) వల - వాము; ఇది వ్యంజనయతి.
2) వా (శివు+అ) - లా(భాషలు+అ) ఇది స్వరయతి.
ఇట్లుభయ యతులును జెల్లును.

గీ. వరుసదీర్ఘాంతసంబుద్ధి వచనయతుల
కమరుఁ గాకుస్వరంబు పరమసహస్ర
నామశోభిత గోపకృష్ణాయనంగ
నమరవందిత గోపకృష్ణా యనంగ 97

అ. వ్యా:- దీర్ఘాంత సంబోధనలలోనున్న దీర్ఘమునకు గూడ ఉభయయతులను గూర్చవచ్చును.

ఉ. నామ—ష్ణా!య; ఇది వ్యంజనమైత్రి.
అమ —ష్ణా!య; ఇది స్వరమైత్రి.

8. నిత్యసమాసయతి :-

గీ. పదము విభజించి చెప్పఁ జొప్పడని యవియు
నన్యశబ్దంబుఁగాని విగ్రహంబుఁ జెప్పు
నవియు నిత్యసమాసమై యతిశోభిల్లు
నట్టిసంధుల నచ్చు హల్లైన విరతి. 98

అ. వ్యా:- పదములను విభజించి చెప్పుటకు కుదరని శబ్దములు - ఇతర శబ్దములతో విగ్రహము చెప్పు శబ్దములు-వీనిని నిత్యసమాసములందురు.

వీనికిగూడ ఉభయ యతులను గూర్చవచ్చును. (ఇట 'విభజించి చెప్పుట కుదరని' అనుటకంటె విభజింపనక్కరలేకుండగ శాబ్దబోధము గలుగునవి-లేక-ఏకపదములవలె ప్రసిద్ధములైనవి అనుట యుక్తమని దోచును).

ఆ. వె. నాస్తియునక మహీ ననంతసంపదలు నా
రాయణుం డొసంగు రమ్యముగుర
సాయనంబు బుధుల కెల్ల దన్న నిత్యస
మాసయతులు రెంట నంటియుండు. 99

ల. వ్యా:-

1) నాస్తి (న+అస్తి) - అ,నంత (న+అంత):
2) రాయ (నార+అయన) - రమ్య;
3) సాయ (రస+అయన)
4) మాస (సం+అస) - అంటి

ఇందు మూడు నాల్గు పాదములలో సర్వమైత్రి-2వ పాదములో వ్యంజనమైత్రి.

ఒకటవ పాదములో స్వరవ్యంజనములు రెండుకుదరదుగాన విర్ణయింప గమకములేదు.

వ. ఈనిత్యసమాసయతిపే రఖండయతి. 100

ల. వ్యా:- ఈ నిత్య సమాసయతికి-అఖండయతి అని నామాంతరము అని భావము. (కాని ఇందు వ్యంజనమైత్రి పాటింపబడినప్పుడే అఖండయతి అని చేర్కొననగును. దీనిని సాక్షాత్తుగా అన్ని చోటులలోను అంగీకరింపక కొన్ని చోటులలో మాత్రమే లాక్షణికులంగీకరించినారు. ఆ చోటులను తెలియుటకు పూర్వకావ్య ప్రయోగములనే ఆశ్రయింపవలెను. దీనిని విశేషించిన అనంతుడును అఖండయతిని కాదాచిత్కముగ వాడుటయు కము గాదని తోచును.)

గీ. అఱయునంగను బోవుట కర్థమైన
సంధి నిత్యసమాసోక్తి జరగు రెంట
నసురవీరుల నెల్ల నుక్కఱ వధించె
భానుకులుఁడు రావణుని నేపఱిచె ననఁగ. 101

ల. వ్యా:- 'పోవుట-' అనునర్థములోనున్న 'అఱ' శబ్దముతో సంధి జరిగి నప్పుడు గూడ ఉభయయతులను గూర్చవచ్చును. ఉ (1) అస——క్కఱ (ఉక్కు+అఱ) ఇందు స్వరమైత్రి పాటింపబడినది.

(2) భాను - వఱ-(ఏవు+అఱ') ఇందు వ్యంజన మైత్రి.

వ. అట్లు మఱియును. 102

9. నిత్యయతి :-

ఆ.వె. ఏని యనుపదంబుతో నాదిపద మంది
సంధి నిత్యయతుల జరగుచుండు
నెట్టిక్రూరకర్ముఁడేని సద్గతి నొందు
నిన్ను నాత్మఁ దలఁచెనేని కృష్ణ! 103

ల. వ్యా:- ఏవియను పదముతో సంధి జరిగినప్పుడు ఉభయ యతులను కూర్చవచ్చును.

1 ఎట్టి....దేని ( కర్ముడు+ఏని) ఇది స్వరయతి.
2 నిన్ను....నేని (దలచెను+ఏని) ఇది వ్యంజనయతి.

ఆ.వె. కదియు పదులు స్వరముకై వడిఁ గాదులు
ఋత్వమునకు నిత్వమైనయు చోటఁ
గృష్ణుఁ డాజిఁ గంసు గెడపె నంద్రార్యులు
కూర్మరూప విమలకోమలాంగ! 104

లి. వ్యా:- స్వరయతుల యందువలెనే-కకారాదులతో గూడినప్పుడు గూడ ఋత్వమునకు - ఎత్వమునకు యతి కూర్చవచ్చును.

కృష్ణ....గెడ-, కూర్మ=కోమ, (ఇది ప్రాసంగికముగా వ్యంజన యతులలో గూడ స్వరమైత్రి పాటించవలెను భావముతో చెప్పినట్లు తోచును. ఇది నిత్యయతికిగాని సంబంధించిన విషయము గాదు.)

10. వర్గయతి :-

క. తలకొని కచటతపంబులు
తలనొక్కొ-క్రవాయి తొలఁగఁ దమతమనాల్గుక్
విలసిల్లు వర్గయతు లనఁ
గలికల్మషతిమిరతపన ఘననిభవర్ణా! 105

లి. వ్యా:- 'కచటతప' అను పంచవర్ణములలో చివరి అనునాసిక వర్ణము ('ఙఞణనమ')లను విడిచి మిగిలిన వర్ణములు నాలుగు తమ వర్ణములలో మిత్రవర్ణములై పరస్పరము యతి చెల్లును. వీనికి వర్ణయతులని పేరు. కవి-ఘన,

11. పోలికవడి :-

క. వెలసినవుపుబుభువర్ణం.
బులు పోలికవడి ముకారముగ నిడఁ దగు ని
మ్ముల హరిచరణసరోరుహ
ములు నాహృత్సరసియందుఁ బొదలు ననంగన్. 106

లి. వ్యా:- పు-పు-బు-భు అనునాల్గు వర్ణములు స్వపంచమాక్షరమగు మకారము 'ఉత్వ' (తన్మిత్ర స్వర) ము(ల)తో గూడినప్పుడు యతి కూర్చవచ్చును.

ఉ. బులు- - ముగ; ములు —బొద

12. సరసయతి :-

ఆ.వె. ణనలు చెల్లుఁ గమలనాభ యొండొంటికి
నయహ లమరియుండు హస్తివరద
శషస లొందు సంద్రు చఛజఝంబులతోడ
సరసయతు లనంగ జలధిశయన! 107

ల. వ్యా:- 'ణన' వర్ణములు పరస్పరము యతి చెల్లును.

అయహలకు పరస్పరము యతి చెల్లును. ఇచ్చట 'అ' అనునది సర్వాచ్చులకు ఉపలక్షణము. శషస-చఛజఝ-అనువానికి పరస్పరము యతి చెల్లును. ఈ మూడు విధములుగా సరస యతులుండును ఉ(+)ణన - నాథ [2] అయ+హస్తి-(3) శష–చఛ. 4) సర+జల ఇందు 'నణ'లు అను పాఠాంతము లక్ష్యమును చూపదు. గావున యుక్తము గాదు.

13. సంయుక్తయతి :—

క. ఏ నిను వేఁడెద లక్ష్మీ
జ్ఞానాయక నీవు నన్నుఁ గైకొని యిష్టం
బైనవి యొసఁగుము శుభల
క్ష్మా! నీవాఁడ నన నొప్పు సంయుక్తయతుల్. 108

ల. వ్యా:- ఈ 'సంయుక్తయతి' అనునది ఒక నియమము మాత్రమే అనవలెను. ఇది స్వతంత్ర యతి భేదముగా చెప్పరాదు. నియమముగూడ ఉదాహరణముగా చూపబడినది కానిలక్షణముగా చెప్పబడలేదు. కొన్ని చోటులలో యతి స్థానములు రెండు లేక తదధికములుగా ఉండును. అందొకచోట సంయుక్తాక్షరమున్నపుడు సంయుక్తవర్ణములో ఏ ఒక్క-హల్లునకైనను యతివేసిన చాలును.

ఉ- క్ష్మనా - - గ్గైకొ ! క్ష్మనీ - - సంయుక్త ఇంద్రప్రథ మొదా హరణమున క్ష్మలోని క కారమునకు వర్ణయతిగా క/గ యతివేయబడినది. రెండవ ఉదాహరణములో 'క్ష్మ'లోని ష కారమునకు 'స'తో సరసయతి గూర్చబడినది.

క. ఒక్కఁడుగున విశ్రాంతులు
పెక్కఁగుచో సంయుతములు పెనుపకమును జ
డ్డక్కరమునఁ దానెత్తిన
యక్కరమే యునపవలయు నన్నిటఁ గృష్ణా! 109

క. వడినెలవులలోఁ జేరువ
యెడ నొకసంయుతము నొలయెడ నొకటినిఁ దా
రిడిరేని కవులు తప్పట
యొడఁబడదు పృథగ్యతిప్రయోగముల హరీ! 110

ల. వ్యా:- ఒకపాదములో రెండుకంటె అధికముగా నున్నచో - అందొకటి సంయుక్త వర్ణమైనచో మిగిలిన యతి స్థానములందు ఇందలి ఒకహల్లును మాత్రమే గ్రహించవలెను గాని ఒకచో ఒకహల్లు వేరొకచో వేరొక హల్లును గైకొని యతి గూర్చరాదు. (ఇదియు నియతి మాత్రమే) అట్లు వేరు వేరుగా గ్రహించుట దోషము.

ఉదాహరణము :-

ద్విరదగతిరగడ

క్ష్మావలయ మంతయు విషాణమున నెత్తుకిటి
మహిమ దలపోయ నక్కజ మనుచు నిట్లనక,
క్ష్మావలయుమంతయు విషాణమున నెత్తుకిటి
సత్త్వ మరు దన నొప్పు సంయుక్తయతి చెడక 111

ల. వ్యా:-

క్ష్మ ర—షాణ - మహి - క్ష్మజ - ఈరీతిగా యతి వేయరాదు.

క్ష్మ ర—షాణ - సత్త్వ - సంయు ఈ రీతిగా యతివేయనగును.

మొదటి ఉదాహరణమున మొదటి స్థానమున గల లక్ష్మ అనువర్గ మునకు—రెండవ స్థానమున షకారమును, మూడవస్థానమున మకారమును -నాల్గవ స్థానమున కకారము యతివేయబడినవి, ఇట్లు గూడదు.

రెండవ ఉదాహరణము– 'క్ష్మ' అనుదానిలో షకారమునే గ్రహించి —ష—స-స వర్ణములు సరసయతిగా శ్రయించి కూర్చబడినవి. ఇట్లు యతులు కూర్చనగును.

అట్ల మఱియొక ధంబగు రగడ.

అంపమున ప్రచ్చుగతిప్రచ్చె నఖముల రిపుని
వక్షము నృసింహుఁ డని రాయువడిసారదుకృతి
అంపమున ప్రచ్చుగతి ప్రచ్చె నఖముల రిపును
రంబు నరసింహుఁ డనఁ గ్రాలు సంయుక్తయతి. 112

ల. వ్యా:-

అట్లె - 'అంప – ప్రచ్చె – వక్ష – రాయు' - ఇట్లు వేయరాదు.

అంప – ప్రచ్చె - రంబు – గ్రాలు – ఇట్లు యతివేయనగును.

111వ పద్యము ఆద్య సంయుక్తమునకు 112వ పద్యము మధ్య సంయుక్తమునకుదాహరణములు.

14. తద్భవవ్యాజయతి :-

గీ. అప్రసిద్ధముల్ ఙఞలుశబ్దాదియందు
ఞాజసంయుక్తి తద్భవవ్యాజమునను
నణలతోఁ బొందు విరతి యాజ్ఞప్తి యనఁగ
జలరుహోదరాశ్రితులు సుజ్ఞాను లనఁగ. 113

ల. వ్యా:-

ఙ - ఞ వర్ణములు శబ్దాదియందు అప్రసిద్ధములు. (సామాన్యముగా ఉండవు)

జ - ఞ వర్ణముల సంయోగమేర్పడిన జ్ఞ అగును. దానికి న-ణ వర్ణములతో యతి గూర్చవచ్చును. ఉ-'న ణ''జ్ఞప్తి;' జల....జ్ఞాను-, ఇచ్చట ప్రథమొదాహరణము ఉదాహరణముకాగలదు. రెండవదికేవలము సంయుక్త యతిమాత్రమే. ఇందు 'ఞజ' సంయుక్తి' అనునపుడు-'ఞ' అను దీర్ఘము ప్రౌఢవ్యాకరణమునందలి "ఒకానొకచో హ్రస్వంబు దీర్ఘం బగు!' అను సూత్రమునకు లక్ష్యము. అర్థ విశేషములేదు. ఇట్టి ప్రయోగము ఉత్తర పద్యమున నాల్గవ పాదమున చూడనగును.

ఆ. వె. యజ్ఞమునకు జన్న మాజ్ఞప్తి కానతి
యాజ్ఞ కాన సంజ్ఞ కరయ సన్న
విన్నపంబు వెండి విజ్ఞాపనమునకు
జ్ఞాకుఁ దద్భవంబు నా ధరిత్రి. 114

ల. వ్యా:- యజ్ఞము - జన్నము, ఆజ్ఞప్తి - ఆనతి, ఆజ్ఞ - ఆన, సంజ్ఞ - సన్న, విజ్ఞాపనము - విన్నపము, ఈరీతిగా పరిశీలింపగా 'జ్ఞ' అనువర్ణమునకు తద్భవమున అగును. కావున పైరీతి యతి గూర్చవచ్చునని తాత్పర్యము.

15. రేఫయుతయతి :-

గీ. ఆంధ్రలిపిఁ జొప్పడదు ఋకారాన్వితంబు
క్రొత్తగాదు కృష్ణునివెన్న ముచ్చి మనఁగ
సుకరుఁ డతఁ డాజి నెట్టి విరోధి నైనఁ
గ్రుమ్మ నన రేఫయుతయతి గూడుఁ గాన. 115

లఘు వ్యా:- ఆంధ్రలిపి = అచ్చతెలుగు పదములయందు - ఋకార
ముతో గూడిన పదములుండవు. కావున ఉకారరేఫలుగా గుర్తించి అందుకు
తగినట్లు యతి వేయవలెను.

క్రొత్త....ముచ్చి | సుకరు....రోధి | క్రుమ్మ....కూడు |
ఇది స్పష్టార్థమే.

16. అనుస్వారయతి:-

గీ. భువి ననుస్వారయతి బిందుపూర్వకముగ
డాకు నిట నాల్గు చెల్లుఁ బాండవసహాయ!
నాకు నిట నాల్గు చెల్లుఁ గందర్పజనక!
మాకు నిటనాల్గు చెల్లు సంపదలరాజ! 116

లఘు వ్యా:- బిందు పూర్వక వర్గాది వర్ణచతుష్టయము తరువంచమాక్ష
రముతో యతిచెల్లును. దీనికి అనుస్వారయతి అనిపేరు. కావున ఆయా
అనునాసిక వర్ణములకు ఆయావర్గములయందలి నాలుగేసి వర్ణములు
బిందు పూర్వకములై యతికి యుక్తములగును.

ఉ. డాకు .... బాం, డవ - ట వర్గమునకుదాహరణము -
నాకు .... గం, దర్ప - త " "
మాకు.... సం, పదల - ప " "

17. మకారయతి :-

గీ. యరలవలు శషసహాలును నాదిబిందు
యుతములై మకారవిరామయుక్తిఁ దనరు
మారుతాత్మజుఁ డరిదిసంయమి యనంగ
మదనజనకుఁడు దనుజసంహారుఁ డనఁగ. 117

లి. వ్యా:- 'యరలవశషసహ' వర్ణములు బిందువుగలవై 'మ' వర్ణముతో యతిచెల్లును.

'మారు....సం, యమి' 'మద....సం, హరు' (ఇట్టి ప్రయోగములు క్వాచిత్కములు మాత్రమే) దీనికి మకార యతి అనిపేరు.

18. ఎక్కటియతి :-

క. ధర నెక్కటివళ్లై తగు
శరమఋవలు వానిలోఁ (జెలంగును) లాకుల్
సరి శా యన విశ్రమవే
శ రమాధిప రెండునుం గలసి వర్తించున్. 118

లి. వ్యా:- 'శరమఋవ' అనువర్ణములు 'ఎక్కటి=ఒక్కటి, అనగా ఆ వర్ణములు ఆవర్ణములతో మాత్రమే యతిజెల్లును. (ఇతర వర్ణములతో గూర్పదగదు) కాని వానిలో శవర్ణము లకారముతో సమానము గావున 'లశ'లు పరస్పరము యతి మైత్రి బొందవచ్చును.

ఉ. శరమ....లంగును....శరమా....లసివ -

ఆ.వె. మరుపితండ్రి లోకమహితుండు యాదవ
రాజసింహ మూర్తిరక్షకుండు
ఋాఁగవేలు వనఁగ ఋంపిల్లు నెక్కటి
వళ్ళు నాఁగ నిట్లు వనజనాభ! 119

ల. వ్యా:- పై వర్ణములు తమతో మాత్రమే యతిమైత్రిని బొందుటకు దాహరణములు.

| | |
|---|---|
| మరు .... మహి<br>రాజ .... రక్ష<br>అగ .... అంపి<br>వళ్ళు .... వన | ఇదియు స్పష్టార్థమే. మిత్ర వర్ణములను చెప్పకుంటే వానికి మిత్రవర్ణములు లేనట్లే. మకారమునకు మకారముతోడనే యతివేయ వలెనని చెప్పనవసరముండదు. కావున స్పష్టార్థమే దీనిని యతిభేదముగా గుర్తించుట యుక్తముగాదు. మరియు - ఇందె ల కారమునకు మిత్రవర్ణము పేర్కొనబడినది. వకారమునకు126 పద్యమున అభేదయతిలో మిత్రవర్ణములు పేర్కొనబడినవి. ఇట్లే మ కారమునకు పోలికవడిలోను, అనుస్వార యతిలోను మిత్రవర్ణములు పేర్కొనబడినవి కావున ఈ ఎక్కటియతుల పేర్కొనుట అవసరముగా గన్పట్టదు. |

19. ప్రభునామాంతయతి :-

గీ. ఒరుల నన్నమ్మ యనుచోట నూందబడక
ద్వివిధ మగుc బ్రభునామాంతవిరమణంబు
మహి నయోధ్యకు రాజు రామన యనంగ
నతనిపట్టపుదేవి సీతమ యనంగ. 120

ల. వ్యా:- అన్న - అమ్మ అను పదములతో సంధి ఏర్పడి - ద్విత్వము లేనపుడు - ఉభయయతి జెల్లును. మహి - రామన, అత - సీ, తమ. (ద్విత్వమున్నపుడు నిషేధించుటకు కారణము కన్పట్టదు.)

20. విభాగయతి ;-

సీ. సంఖ్యకుం బరిమాణసంజ్ఞకుఁ దనరుచు
శబ్దములపై విభాగోక్తి నరణి సంఖు
టించినప్పుడు యతులు రెండేసియగు ను
పేంద్రుఁ డిచ్చునర్థము మోపెఁడేసి యనఁగ. 121

ల. వ్యా:- సంఖ్యా వాచకమునకు - పరిణామ వాచకమునకు 'ఏసి' అను శబ్దముతో సంధి గలిగినప్పుడు ఉభయయతులను గూర్చనగును.

ఉ. టించి - - రెం,డేసి - సంఖ్యావాచకమున కుదాహరణము.
ఉ,పేంద్రు - మోపె,డేసి - పరిణామ వాచకమునకుదాహరణము.

21. భిన్నయతి :-

క. అంచితతిలకము శౌరి ధ
రించె ననఁగ జగణమధ్య రేఫవిరతి యా
సంచితతిలకము హరి ధరి
యించె ననఁగ భిన్న విరతి నిత్యమువచ్చున్. 122

ల. వ్యా:- ధరించె — ధరియించె - అను రెండురూపములు ఇయు డాగమవికల్పముచేనేర్పడును. ఆ రూపములలో యథాశ్రుతమగు రూప ములతోనే యతి వేయవలెను.

2వ పాదమున- 'రించె - - రేఫ' 4వపాదమున 'యించె- -ఇత్వ' అని ఉదాహరణము.

(ఈ యతి యథాశ్రుత వర్ణములను ఆశ్రయించుటచే చెప్పనవసరము లేదు).

గీ. అట ఇకారాంతపదముమీఁదటి దికార
మది యనంగ నవ్వల భిన్న యతికిఁ జెల్లు
దివిజవిభవంబు శౌరిచేతిది యనంగ
నసురనాశంబు హరిచేతియది యనంగ. 123

ల. వ్యా:- 'చేతి యొక్క అది' = చేతిది - చేతియది' అని రెండు రూపములను బొందును. ఇందుగూడ యథాశ్రుతవర్ణములకే యతి చూపబడి నది. విశేషము గన్పట్టదు.

3వ పాదమున-దివి-దియ; 4వపాదమున 'అసు- - యది' అని ఉదాహరణము.

22. వికల్పయతి :–

గీ. హయుతమై పొల్లుల వికల్పయతులు చెల్లు
దేవకీనందనుఁడు జగద్ధితుఁ డనంగ
హలధరుఁడు సంగ రాంగణోద్ధతుఁ డనంగ
నవని మోచినయవి కకుబ్భ స్తులనఁగ. 124

ల. వ్యా:- తత్సములందు హలంతపదము - హ కారాది పదములతో గూడినప్పుడు ఈ హకారము పూర్వపదాంత వర్ణవర్గములోని చతుర్థ వర్ణముగా మారును. ఇది సంస్కృతములో వికల్పముగా విధింపబడినది. కావి వర్గ చతుర్థ వర్ణముగా మారిన వర్ణములతో ప్రయోగములే విరివిగా కన్పట్టుచుండును. అట్టిచోట ఉభయమునకు అనగా వర్గచతుర్థవర్ణమునకు– హకారమునకు గూడయతి కూర్పవచ్చును. దీనిని వికల్పయతి అని పేరున వ్యవహరింతురు.

దేవ....జగ, ద్ధిత - ఇందు వర్గచతుర్థ వర్ణమునకె యతి కూర్చ బడినది.

హల....ణ్, ద్ధతు - (ఉత్+హతు) ఇట హకారమునకే యతి గూర్చబడినది.

అవ....కరు, బ్భస్తు- (కుప్+హస్తు) ఇందును హకారమునకు యతి గూర్చబడినది.

వాస్తవమునకు ఈ యతి ప్రదర్శనము గూడ స్పష్టార్థము. హకారము చతుర్థవర్ణముగా మారిన పక్షములోను - మారనిపక్షములోనుగూడ పూర్వపదాంత హల్లు అల్లెఉండును గావున సంయుక్తాక్షరయతిలో వర్గయతి కావచ్చును. హ కారముతో యతిని గూర్చదలచినప్పుడు హకారము వర్గ చతుర్థ వర్ణంగా మారని పక్షము నాశ్రయించవచ్చును. కావున ఈ విభేదము గూడ స్పష్టార్థమె అగుచున్నది.

23. యుక్తవికల్పయతి :-

గీ. నలిఁగకాదహ ల్లితరానునాసికాఖ్యఁ
   గదిసి తత్పంచమముగా వికల్పవిరతిఁ
   గలుగుఁ జక్రి వల్లవసుదృఙ్మధుఁ డనంగఁ
   గమలనేత్రుండు సకలదిఙ్మహితుఁ డనఁగ. 126

ల. వ్యా:- కకారమనే జహల్లు ఇతరమగు అనునాసికములతో గూడినప్పుడు క వర్గీయ పంచమాక్షరముగా మారినను - ఉభయయతి గూర్చవచ్చును.

ఉ. కలు....ఙ్మ ధు (దృక్+మధు), కమ....ఙ్మహి (దిక్+మహి) !

(ఇది అసంపూర్ణముగానున్నది. పైరీతిగా స్వవర్గీయ పంచమాక్షరముగా మారుట కేవలము కకారమునకు - తద్వర్గమునకేకాదు, అన్నివర్గములలోని మొదటి నాల్గు వర్ణములు-పంచ మాక్షరములలో దేనితో కలిసినను-స్వవర్గీయ పంచమాక్షరముగా వికల్పముగా మారును. అట్టిచోట ఉభ

యయతి వేసికొనవచ్చునని చెప్పవలసి యున్నది. పై ఉదాహరణములలో లక్షణములో చెప్పిన ద్వైవిధ్యము గనబడుటలేదు)

24. అభేదవిరతి :-

క. ప్రకటపకారవకార
ద్వికమునకుం జను నభేదవిరతి నిశాట
ప్రకర మెరిసె రాముని పా
వకశరమున జనకసుత సెపంబున నను(గన్. 126

ల. వ్యా:- ప-వవర్ణములకు యతి గూర్చినచో అభేదవిరతియగును.
ఉ. పక....పంబు (వబలకు గల అభేదము నిమిత్తముగా 'పఫబభ'లతో వకారమునకు యతి చెల్లునని చెప్పుట యుక్తము. ఈ పద్యముననే 2వ పాదమున 'ద్విక....భేద-' అని యతి గూర్చబడినది.

గీ. చెల్లుబడివళ్ళు ప్రాసము ల్చెప్ప(బడియె
నిందు(బూర్వప్రయోగంబు లెఱి(గి యెవ్వి
బహుళమై తో(చె నవి యొనర్పంగవలయు
నవ్యకావ్యప్రయోక్తల నలిననాథ! 127

ల. వ్యా :- స్పష్టము.

క. వరగణవర్ణము దీర్ఘ
స్వరమగుచో గణయుగంబు చను యతుల సుధా
కరకరగుణగతి శరరుచి
గిరిగజరుద్రాదిసంజ్ఞ కేశవనాథా! 128

ల. వ్యా:- 'యరతభజసనకు-గల' అనునవి గణములు. ఇవి గా,లా,యా, రా,తా, అనునీతిగ దీర్ఘముగ ఉచ్చరించినచో రెండు గురువులు, రెండులఘు

వులు, రెండుయగణములు, అనురీతిగా గ్రహింపవలెను. యతులస్థానములను తెలుపునప్పుడు సుధాకర-కర-గుణ-గతి-శర-రుచి-గిరి-గజ-రుద్ర-మొదలగు పదములతో సంఖ్యలు చెప్పబడును. సుధాకర=చంద్రుడు అనగా ఒకటి, కర=చేతులు=రెండు, గుణ=సత్త్వ రజస్తమస్సులు గుణములు-మూడు, గతి=నడకలు-నాలుగు (ద్విరద-హంస-హరిణ-వృషభముల గతులని కొందరందురు). శర=బాణములు (మన్మథుని బాణములు - అరవిందము-అశోకము-చుతము - నవమల్లిక-నీలోత్పలము) ఐదు రుచులు=షడ్రుచులు, ఆరు, గిరి=కులపర్వతములు-ఏడు, గజ=అష్టదిగ్గజములు-ఎనిమిది. రుద్రులు=ఏకాదశరుద్రులు. పదకొండు-ఈ రీతిగా ఇతరములకుగూడా సంజ్ఞలను గుర్తింపవలెను—

క. ఎన్నిట యతి రావలె నని
రన్నిట సంస్కృతమునందు నగు విచ్ఛేదం
బెన్నిట యతిరావలె నని
రన్నిటఁ దెలుఁగునకు మొదలియక్షర మమరున్. 129

లఘు. వా:- సంస్కృతమున పదవిచ్ఛేదము యతి. కావున అట్టి యతి స్థానమున పదవిచ్ఛేదము గలుగవలెను. 'యతిర్విచ్ఛేదసంజ్ఞితా'! కాని తెనుగున -'ఆద్యోవళిః' అనుటచే ఆపాదము యొక్క మొదటి వర్ణము (గాని తన్మైత్రవర్ణములుగాని) యతిస్థానమున ఉండవలెను.

ఇది ప్రథమాశ్వాస లఘువ్యాఖ్య.

గద్యము. ఇది శ్రీవాణీప్రసాదలబ్ధవాగ్వైభవ తిక్కనామాత్య తనూభవ సుకవిజనవిధేయ అనంతయనామధేయ ప్రణీతమైనఛందోదర్పణమునందు గద్యపద్యాదికావ్యలక్షణంబును గురులఘునిర్ణయంబును గణనిరూపణంబును ప్రాసయతి విశేషంబులును బరిగణనసంజ్ఞయు నన్నది ప్రథమాశ్వాసము.

—o—

శ్రీ ర స్తు

# ఛందోదర్పణము

## ద్వితీయాశ్వాసము

శ్రీరమణ భక్త లోకమ
నోరమణ జగత్త్రయాభినుత రంజిత గా
రీరమణ సంభావితవా
ణీరమణ యనంతశయన నీరజనయనా.

క. కనుఁగొనఁ బాదరహితమై
పసువడి హరిగద్దెవోలె బహుముఖరచనం
బున మెఱయు గద్య మది దాఁ
దెనుఁగుకృతుల వచన మనఁగ దీపించుఁ గడున్. 2

అ. వ్యా:- గద్యము పాదవిభాగములేనిదై పాదరహితమగు హరిఆసనము (శేకశయ్య అనగా ఆదిశేషుని వలె అనిభావము, సర్పములకు పాదము లుండవనెడి భావముతో ఈ ఉపమ చూపబడినది. కాని సర్పములకు 240 పాదములుండునని భవిష్యాది పురాణములలో గలదు). వలె బహుముఖరచనతో గూడియుండును. (శేషుడు సహస్రముఖుడు.) దీనినే వచనమనియు అనదగును.

గద్యము. స్వస్తి సమస్తభువనరక్షాదక్ష శ్రీపుండరీకాక్ష భుజగ
పతిసింహాసనారూఢ సురనికరమకుటతటఘటితసురుచిరమణి
గణప్రభావిభాసితపాదపీఠ! వేద నినదానుకారిగారవలలిత
నూపురాలంకృత చరణసరసిజయుగళ నవ్యపదాంగుష్ఠనఖమ
యూఖరేఖాయితసురసరిత్ప్రవాహ పీతాంబరధరనూత్నమే
ఖలాకలితకటిప్రదేశ చతురాననజనక నాళీకశోభితనాభి
సరోవర, యఖండబ్రహ్మాండకలాప గోపననిపుణోదర, క్షీర
సాగర తనయామనోజ్ఞ గేహీకృతవిపులవక్షస్స్థల కనత్కనక
కటకకేయూరప్రముఖభూషణభూషిత చతుర్భుజ, శంఖపంక
జసుదర్శన గదాధర కిరీటకుండలాభిరామ యనవరతప్రసన్న
వదన కౌండిన్యవరద శ్రీయనంతపద్మనాభ నమస్తే నమస్తే
నమః అని గద్యపఠనంబొనర్చు సత్తములకు నుత్తమాయు
రారోగ్యంబు లొదవునని విశదవచనంబుల విద్వజ్జనంబు లభి
నుతింతురు. ౩

ల. వ్యా:- ఇది గద్యము లేక వచనమునకు ఉదాహరణము.

ఛ ం ద ము లు

క. సమవృత్తము లనియెడును
త్తమరత్నంబులకు జన్మధామములై పెం
పమరు సముద్రమ్ములచం
దములై ఛందములు మహి సుదర్శనపాణీ! 4

ల. వ్యా:- సమవృత్తములకు జన్మభూములుగా సముద్రమువలె ఛందములు
ఉండును.

సీ. ఉక్తయు నత్యుక్తయును మధ్యయును బ్రతి
ష్ఠయు సుప్రతిష్ఠయు సరళమైన
గాయత్రి యుష్ణిక్కు నాయనుష్టుప్పును
బృహతియుఁ బంక్తియు మహితమైన
త్రిష్టుప్పు నలజగతియు నతిజగతియు
శక్వరి మఱి యతిశక్వరియును
నష్టియు వెండి యత్యష్టియు ధృతియును
నతిధృతియును మఱి కృతియుఁ బ్రకృతి

ఆ. వె. యాకృతియును వికృతి యటుసంకృతియు నభి
కృతియు నుత్కృతియనఁ గీర్త్యమగుచు
జరుగు నిరువదారుఛందంబు లేకోత్త
రాభిరామాక్షరముగ నబ్జనాభ! 5

అ. వ్యా:- 1) ఉక్త-2) అత్యుక్త-3) మధ్య-4) ప్రతిష్ఠ-5) సుప్రతిష్ఠ-6) గాయత్రి- 7) ఉష్ణిక్కు- 8) అనుష్టుప్పు- 9) బృహతి- 10) పంక్తి-11) త్రిష్టుప్పు- 12) జగతి-13) అతిజగతి-14) శక్వరి -15) అతిశక్వరి -16) అష్టి- 17) అత్యష్టి- 18) ధృతి- 19) అతిధృతి- 20) కృతి-21) ప్రకృతి- 22) ఆకృతి- 23) వికృతి- 24) సంకృతి-25) అభికృతి -26) ఉత్కృతి- ఇవి 26 ఛందములు. ఒక అక్షరమారంభించి ఏకోత్తరాభివృద్ధిగ ఇరవై ఆరు అక్షరముల వరకు అక్షరములుగలవై ఉండును. అనగా ఆ ఛందము ఎన్నవదో-అందలి వృత్తపాదములకు అన్ని అక్షరము లుండునని తాత్పర్యము.

ఛందోవృత్తసంఖ్య

సీ. కరములు వేదముల్ కరులు రాజులు రాగ
సంఖ్య విద్యలు నిభ చక్షురిందు
లంగాస్త్రబాహువు లక్ష్మీందుశరములు
గతిలోచనాంబరకమలరిపులు
నాగవేదాంబరనయనముల్ ఋతునిధి
ఖాబ్దులు శరవిరించాబ్జఫణులు
గతినాగగుణశాస్త్ర కైరవాప్తులు దిగ్గ
జాంగపర్వతలోచనానలములు

ఆ. వె. శాస్త్రవహ్ని బాణశరతర్కములు బాహు
శైలకేంద్రరామచంద్ర సంఖ్య
గతిగతీందు బాహుఋతుబాహు లహినాగ
బాహువేదబాహుబాణచయము 6

లె. వ్యా:- ఏ ఛందములో ఎన్ని వృత్తములు పుట్టునో సంఖ్యలలో తెలుపుచున్నాడు.

1 వ ఛందమున - కరములు - 2 - హస్తద్వయము.
2 వ " - వేదములు - 4 - చతుర్వేదములు.
3 వ " - కరులు - 8 - అష్టదిగ్గజములు.
4 వ " - రాజులు - 16 - షోడశమహారాజులు.
5 వ చందమున - రాగసంఖ్య - 32 సంగీతమున రాగముల సంఖ్య 72 వాటివి జనకరాగములు - మేళకర్త రాగములు-అని సంగీత విద్వాంసులు వ్యవహరించుట గలదు. రాగముల సంఖ్యకు '32'తో సంబంధము కన్ప

ట్టదు. కావున—అక్షరములనే సంఖ్యావాచకములుగ ప్రయోగించు విధానము ననుసరించి 6=2 అంతస్థములలో రెండవది గనుక, గ=3 కవర్గములో మూడవది గనుక. 'అంకానాంవామతోగతిః' అనునియమముతో వీనిని పరి గణింపగా '32' అనిఅర్థము వచ్చును. వివంవాది రాగములను మాత్రమే రాగశబ్దముచే గ్రహించినచో వాని సంఖ్య 32 గావున యుక్తమగుని సం వాదిరాగములు 40. మొత్తము 72 అగునని మిత్రులు ప్రఖ్యాత సంగీత విద్వాంసులు—కోటిపల్లి సూర్యప్రకాశరావుగారు సూచించియున్నారు. వారికి కృతజ్ఞుడను.

6 వ ఛందమున - విద్యలు- 64-చతుష్షష్టికళలు. విద్యాశబ్దమును కళలను చెప్పుదానిగా గ్రహించవలెను.

7 వ " - ఇభచక్షురిందులు. 128- ఇభములు=గజములు=8, చక్షువులు=నేత్రములు=2, ఇందువు=చంద్రుడు=1, అంకములను ఎడమనుండి నిర్దేశించుట సంప్రదాయము గావున 128 అని అర్థము. ఇటుపై ఇందలి సంఖ్యా నిర్దేశమును ఈరీతిగా గ్రహించనగును.

8 వ " - అంగాష్టబాహువులు - 256 - అంగములు=వేదాం గములు 6.

9 వ " - అక్షిందుశరములు - 512

10 వ " - గతిలోచనాంబర కమలరిపులు - 1024-కమలరిపు= సూర్యుడు-1, అంబరము= ఆకాశము=౦, గతి= గమన విశేషములు-4.

11 వ " - నాగవేదాంబర నయనములు—2048– నాగ=గజములు 8,

12 వ " - ఋతువిధిఖాబ్ధులు- 4096- ఋతువులు 6, విధులు 9, ఖ=ఆకాశము=౦, అబ్ధి=సముద్రములు=4,

13 వ " - కరవిరించాబ్జ ఫణులు - 8192 - ఫణి=సర్పములు= 8, అబ్జ=చంద్రుడు=1, విరించ=బ్రహ్మలు-9,

14 వ " - గతినాగ గుణశాస్త్ర కైరవాప్తులు - 16384 - కైరవాప్తుడు=చంద్రుడు, శాస్త్రములు=6, గుణ=త్రిగుణములు=3,

15 వ " - దిగ్గజాంగ పర్వతలోచనానలములు-32768 పర్వత= కుల పర్వతములు 7, అనలము=త్రేతాగ్నులు-3.

16 వ " - శాస్త్రవహ్నిబాణ శరతర్కములు-65536-తర్కములు =శాస్త్రములు=6

17 వ ఛందమున - బాహుశైల ఖేందు రామచంద్ర సంఖ్య - 131072-, రామ=పరశురామ-శ్రీరామ బలరాములు- 3,

18 వ ఛందమున - గతిగతీందు బాహుఋతుబాహులు - 262144

19 వ " అహినాగ బాహువేద బాహుబాణచయము - 524288

ఇప్పటికి 19 ఛందములు పూర్తి అయినవి.

సీ. ఋతుశైలశరగజగతిఖేందు లక్షిభూ
తేంద్వద్రినిధిగగనేక్షణములు
నిగమాభ్రగుణగతి నిధిచంద్రగతులు వా
రణఖర్తుగజదంతిరామకరులు
తర్కేందుకరమునిత్రయతర్క విధు లక్షి
పావకాబ్ధిసముద్ర బాణబాణ
వహ్నివహ్నులు బ్రహ్మవదనాంగభుజగేభ
ఖేందుశైలర్తులు ఛందములను

ఆ. వె. వేఱువేఱ పుట్టు వృత్తసమూహంబు
వెండి సర్వవృత్తివితతి యరయ
ఋతుకరాద్రిశైలసితదీప్తి నయనతో
యధికృశానుచంద్రు లబ్జనయన. 7

వ్యా:-

20 వ ఛందమున - ఋతుశైల శరగజగతి ఖేందులు- 1048576
21 వ " - అక్షిభూతేంద్వద్రినిధిగగ నేక్షణములు- 2097152
22 వ " - నిగమాభ్రగుణగతి నిధిచంద్రగతులు - 4194304,
అభ్ర=ఆకాశము=౦, నిగమ=వేదములు=4,
23 వ " - వారణ ఋర్తు గజదంతి రామకరులు - 8388608
వారణ=దంతి=గజములు-8,
24 వ " - తర్కేందు కర-మునిత్రయ-తర్కవిధులు-16777216
ముని=సప్తర్షులు, మునిత్రయ=మూడు ఏడులు.
25 వ " - అక్షిపావకాబ్ధి సముద్రబాణ బాణవహ్నివహ్నులు-
33554432
పావక=త్రేతాగ్నులు 3,
26 వ " - బ్రహ్మవద, నాంగభుజగేభ ఖేందు శైలర్తులు
67108864

బ్రహ్మవదన=బ్రహ్మముఖములు 4.

ఈ విధముగా 26 ఛందములందు వేరువేరుగా కలుపు సమవృత్తముల సంఖ్యలు చెప్పబడినవి. 26 ఛందములలోను కలిపి - ఋతుకరాద్రి శైలసిత దీప్తినయనతో యధికృశాను చంద్రులు - కృశాను=అగ్నులు-3, దీప్తి=చంద్రుడు-1, 134217726 సమ వృత్తములు పుట్టును.

వర్ణసమవృత్తభేదసంఖ్య

చ.ఒగిఁబదమూఁడుకోటులును నొప్పఁగనల్వది రెండులక్షలున్
దగఁ బదునేడు వేలు నుచితంబుగ నవ్వల నేడునూటిపై
నగణితవైభవా యిరువదాఱు గదా సమవృత్తభేదముల్
ప్రగుణితలక్షణస్ఫురణఁ బంచినఛందము లిర్వదాఱిటన్ 8

ఉ. వ్యా:- పై విషయమునే లోకవ్యవహారగత సంఖ్యలో చెప్పుచున్నాడు. స్పష్టము.

సమవృత్తలక్షణము

క. హెచ్చును గుందును బొరయక
యచ్చొత్తినయట్లు నాలుగడుగులు సమమై
వచ్చును యతినియమంబును
జెచ్చెర సమవృత్తములకుఁ జిత్తజజనకా! 9

ఉ. వ్యా:- సమవృత్తములు హెచ్చుతగ్గులు లేకుండగ నాలుగు పాదము లందు సమానమైన గణములతోడను, సమానమగు యతిస్థానవియమముల తోడను నియమితమైయుండును.

వ. సమవృత్తంబు లెట్టివనిన. 10

ఉ. వ్యా:- సమవృత్తములలో ప్రసిద్ధములైన వానిని వివరించుచున్నాడు. మొదలియుక్తాఛందంబునందు శ్రీయనువృత్తము :-

శ్రీ, భా, విం, తున్. 11

ఉ. వ్యా:- 'శ్రీ' అనువృత్తము-పాదమునకొక్క గురువుమాత్రమే. ఉక్త అను ఛందములో 1వ వృత్తము.

(ఇటుపై రెండవ వర్ణము ప్రాసనియమము గలిగియుండును.)

రెండవయత్యుక్తాచ్ఛందంబునందు స్త్రీ యను వృత్తము :-

స్త్రీ, రూ, పారున్, ఘోరా, ఘారీ. 12

ల. వ్యా:-

'స్త్రీ'— రెండు గురువులు. అత్యుక్తఅనుఛందములో 1వవృత్తము

మూఁడవమధ్యాచ్ఛందంబునందు వినయంబనువృత్తము :–

వినయం, బొనరిం, తు ననం, తునకున్. 13

ల. వ్యా:-

'వినయము' - సగణము - మధ్యలో 4 వ వృత్తము

నాల్గవ ప్రతిష్ఠాచ్ఛందంబునందు బింబమనువృత్తము :-

శ్రీకలితా, స్తోకభగల్, పైకొనుబిం, బాకృతికిన్. 14

ల. వ్యా:-

బింబము - భగణగురువులు - ప్రతిష్ఠలో - 7

అంద సుకాంతియనువృత్తము :-

అగుజ్ సుకాం, తి గూర్పఁగా, జగంబులజ్, జగత్పతీ.15

ల. వ్యా:-

సుకాంతి - జ-గ-ము (గ=గురువు) ప్రతిష్ఠలో 14

అయిదువసుప్రతిష్ఠాచ్ఛందంబునందు అంబుజమనువృత్తము :-

పంబిభలగా, డంబరముగా, నంబుజము చె, ల్వం బగుహారీ.

ల. వ్యా:-

అంబుజము - భ-ల-గ-లు-(ల=లఘువు) సుప్రతిష్ఠలో-15

అందు పంక్తియను వృత్తము :-

ఒక్కభకారం, బెక్కగగంబుల్,
నెక్కను బంక్తిం, దక్కక శౌరీ. 17

ల. వ్యా:-

పంక్తి - భ గ గ-ములు - సుప్రతిష్ఠలో 7

ఆఱవగాయత్రిచ్ఛందంబునందు తనుమధ్యయనువృత్తము :-

గోపాలుని దేవే, నాపాలికి నాఁగాఁ
బైపై తనుమధ్యన్, బ్రాపించుఁ దయుంబుల్. 18

ల. వ్యా:-

తనుమధ్య - త య -లు - గాయత్రిలో -13

ఏడవయుష్ణిక్ఛందంబునందు * మధుమతి యనువృత్తము :-

మధురిపుఁ డనినన్, మధురపుననగల్
మధురము లగుచున్, మధుమతి నమరున్. 19

ల. వ్యా:-

మధుమతి - న న గ-లు - ఉష్ణిక్కులో -64

(దీనికి మదనవిలసితమనియు పెరుగలదు)

అందు మదరేఖయనువృత్తము :-

రూపింప న్మగణాద్యం, బై పెంపార సగంబుల్
దీపించు న్మదరేఖన్, గోపస్త్రీహృదయేశా! 20

ల. వ్యా:-

మదరేఖ - మ స గ -లు - ఉష్ణిక్కులో - 25

---

* దీని పేరే మదనవిలసితము (చూ. కవిజనాశ్రయము, కావ్యాలంకారచూడామణి.)

ఎనిమిదవయనుష్టుప్ఛందంబునందు విద్యున్మాలయనువృత్తము.

మాద్యద్భక్తిన్మాగాయుక్తిన్, విద్యున్మాలావృత్తం బొప్పన్
చైద్యధ్వంసిన్ సంబోధింపన్, సద్యశ్శ్రేయోజాతంబయ్యెన్.

అ. వ్యా:—

విద్యున్మాల - మ మ గ గలు - అనుష్టుప్పులో - 1

అంద చిత్రపదమనువృత్తము :-

వారిజ భాగురుయుగ్మం, బారఁగఁ జిత్రపదాఖ్యం
జేరిన వేడ్కఁ గవీంద్రుల్, గోరి నుతింతురు శౌరిన్. 22

అ. వ్యా:-

చిత్రపదము - భ భ గ గ-లు - అనుష్టుప్పులో 55

అందప్రమాణియనువృత్తము :-

సరోజనాభుఁ డచ్యుతుం, డరాతిభంజనుం డనన్,
జరేఫలన్ లగంబులన్, ధరం బ్రమాణి యొప్పగున్. 23

అ. వ్యా:-

ప్రమాణి - జ ర ల గ-లు - అనుష్టుప్పులో 86

తొమ్మిదవ బృహతీచ్ఛందంబునందు హలముఖియను వృత్తము :-

చిత్రజాతునిగురునికై, యొత్తుఁ డంజలు లనినచో,
సత్తుగా రననములొగిన్, బొత్తుగా హలముఖి యగున్. 24

అ. వ్యా:—

హలముఖి - ర న స-లు - బృహతిలో 251

క. పదలక పంక్తిచ్ఛందము
మొదలుగ నిటమీఁది ఛందముల కందముగా
నుదయించువృత్తసమితికి
విదితంబుగ వళులు వలయు విధురవినయనా! 25

ల. వ్యా:- ఇటుపై ఛందములకు యతి నియమము ప్రారంభమగును. తెలుగులో 10వ ఛందమువరకు యతిస్థానములు లేవు అని భావము.

పదియవపంక్తిచ్ఛందంబునందు రుగ్మవతియనువృత్తము :-

రూపితరీతిన్ రుగ్మవతీసం
రూపభమంబుల్ రూఢి సగంబుల్
ప్రాపుగ భూత వ్రాతయతుల్గా
శ్రీపతిలీలన్ జెప్పఁగ నొప్పున్. 26

భ, మ, స, గ.

ల. వ్యా:- రుగ్మవతి - భమస-గ-లు యతిస్థానము 6 - పంక్తిలో 199
భూత=పంచభూతములు, ఆపై యతిస్థానము అని భావము.

దీనిని 'రుక్మవతి' అని సంస్కృతమున వృత్త రత్నాకరము. ఈ పేరే యుక్తమని తోచును. "భ్మౌసగయుక్తౌ రుక్మవతీయమ్"

అందు మత్తయను వృత్తము :-

మొత్తం బారు న్మభములు నిత్యో
దాత్తంబై సస్ఫురితగకారా

యత్తం బై షణ్మితయతి నొందన్
మత్తావృత్తంబగు మహిం గృష్ణా! 27

మ, భ, స, గ.

ల. వ్యా:-

| | | | | |
|---|---|---|---|---|
| మత్త | - మభసగ-లు | య.స్థా-7 | పంక్తిలో | 241 |

అంద ప్రణవమనువృత్తము :-

ఆరంగా మనయుగసంయుక్తిన్
సారోదంచితశర విశ్రాంతిన్
శ్రీరాజుం బొరసిన నత్యంత
స్ఫారంబై చను ప్రణవం బుర్విన్. 28

మ, న, య, గ.

ల. వ్యా:-

| | | | | |
|---|---|---|---|---|
| ప్రణవము | - మనయుగ-లు | య.స్థా-6 | పంక్తిలో | 121 |

దీనిని పణవమని కొందరందురు.

అంద మయూరసారి యనువృత్తము :-

చూత మాయశోదసూను నంచున్
ప్రేత పలుకుందరక్ విశ్రమంబుల్
భాతిగా రజంబుపై రగంబుల్
జాతిగా మయూరసారిం జెప్పన్. 29

ర, జ, ర, గ. (దీని పేరే మయూరభాషిణి)

ల. వ్యా:-

| | | | | |
|---|---|---|---|---|
| మయూరసారి | - రజరగ-లు | - య.స్థా 7 | పంక్తిలో | 171 |

అందశుద్ధవిరాటియనువృత్తము :—

శ్రీమంతుఁ డగు చిన్న కృష్ణునిఁ
ధీమంతు ల్ప్రణుతింప బాణవి
శ్రామంబుఁ మసజంబు గంబునై
రామా శుద్ధవిరాటి యొప్పగున్. 30

మ, స, జ, గ.

లి. వ్యా:-

శుద్ధవిరాటి - మసజగ-లు - య.స్థా 6 పంక్తిలో 345

అంద మణిరంగమనువృత్తము :—

శ్రీమనస్సరసీరుహామిత్రుఁ
బ్రేమ మెప్పుగ బేర్కొను చోటఁ
రామనత్రువిరామరసాగల్
కోమలంబు లగు న్మణిరంగన్. 31

ర, స, స, గ.

లి. వ్యా:—

మణిరంగము - రసనగ-లు - య-స్థా6 పంక్తిలో 219

అత్రశబ్దము బాణ వాచకము.

వదునొకండవత్రిష్టుప్ఛందంబునందు :-
తోదకమనువృత్తము :-

తోరపు వేడుకఁ దోదకవృత్తా
కారముగాఁ ద్రిభ కారగగంబుల్
నీరజనాభుని నెమ్మి నుతింపఁ
జారువిరామము షణ్మితి నొందున్. 32

భ, భ, భ, గ, గ.

ల. వ్యా:-
తోదకము - భభభగగ-లు- య.స్థా- 7 - త్రిష్టుప్పులో 439

అంత ఇంద్రవజ్రయను వృత్తము :-

సామర్థ్యలీలఁ దతజద్వగంబుల్
భూమిధ్ర విశ్రాంతులఁ బొంది యొప్పఁ
బ్రేమంబుతో నైందవబింబవక్త్రీ
హేమాంబరుం జూడుదు రింద్రవజ్రన్. 33

త, త, జ, గ, గ.

ల. వ్యా:-
ఇంద్రవజ్ర - తతజగగ-లు- య.స్థా 8 - త్రిష్టుప్పులో 357
భూమిధ్ర=పర్వతము.

అంద ఉపేంద్రవజ్రయను వృత్తము :-

పురారిముఖ్యామరు పూజనీయుఁ
సరోజనాభుఁ జతజద్వగోక్తిఁ
దిరంబుగా నద్రియతి న్నుతింపఁ
*ఇరాసు తాధీశు నుపేంద్రవజ్రన్. 34

జ, త, జ, గ, గ.

ల. వ్యా:-
ఉపేంద్రవజ్ర - జతజగగ-లు యస్థా- 8 - త్రిష్టుప్పు 358

---

* 'ఇరామ ప్రాణేశు' అని పూర్వ ముద్రణములు.

అంద ఉపజాతియను వృత్తము :-

పినాకికోదండము బిట్టుద్రుంచెఁ
దానొప్పగెల్చెఁ జమదగ్ని సూనుఁ
అనంతసత్త్వుం డితఁ డంచు మెచ్చఁ
జానై నవృత్తం బుపజాతి యయ్యెన్. 35

క. సమపదము లింద్రవజ్రవి
షమపదము లుపేంద్రవజ్రఁ జను నుపజాతిఁ
సమవిషమాంఘ్రులు తద్వ్య
త్యస్తమైనను నదియ పేరు కమలదళాక్షా! 36

లి. వ్యా:-ఉపజాతి-1,3, పాదములు ఉపేంద్రవజ్ర-2,4, పాదములు ఇంద్రవజ్ర అయినచో ఉపజాతియగును. ఈ పాదముల వరుస విపర్యస్తమైనను ఉపజాతియే.

అంద రథోద్ధతమనువృత్తము :-

నందగోపవరనందనుఁ రమా
నందుఁ బ్రస్తుతి యొనర్చి యత్యతిఁ
అందమై రనరవాహ్వయంబు లిం
పొందఁ జెప్పిన రథోద్ధతం బగున్. 37

(ర, న, ర, లగ, తీవి పేరే పరాంతికము)

లి. వ్యా:-

రథోద్ధతము - రనరలగ-లు - య.స్థా 7 త్రిష్టుప్పులో 698
దీనిని పరాంతికమనియు అందురు. వ=లగ

అంద గీతాలంబనమనువృత్తము :-

నాళీకభవామరనాథు లొగిన్
శ్రీలోలుని గీర్తన సేయ నొగిన్
బోలంగ, దజావలఁ బొందిన గీ
తాలంబన మైచను నద్రియతిన్. 38

త, జ, జ, వ.

ల. వ్యా:-

గీతాలంబనము - తతజలగ-లు - య.స్థా 8 త్రిష్టుప్పు 869

దీనినే-కాంత -కాంతి-కవితాంత- నామములతో ఇతరలాక్షణికులు పేర్కొనిరి.

అంద స్వాగతవృత్తము :-

నారదాదిమునినాయకవంద్యున్
శౌరిఁ జేరుఁ డన స్వాగత మొప్పున్
సారమైనయతి వఱ్ఱితి నొందన్
భూరిరేఫనభముల్ గగయుక్తిన్. 39

ర, న, భ, గగ.

ల. వ్యా:-

స్వాగతము - రనభగగలు - య.స్థా 7 త్రిష్టుప్పులో 443

అంద శాలినియనువృత్తము :-

చేతో రాగం బుల్లసిల్లన్మతాగా
ద్యోతంబై మతృర్ణయుక్తిన్ విరామం

జేతేరంగా నిందిరేశ ప్రభావా
స్వీతం బైనన్ శాలినీవృత్తమయ్యెన్. 40

మ. త, త, గగ.

ల. వ్యా:-

శాలిని - మతతగగ-లు- య.స్థా 7 త్రిష్టుప్పు 289

అంద శ్యేనియనువృత్తము :-

ఆరమాధినాథుఁ డక్షయంబుగాఁ
జీర లిచ్చె యాజ్ఞసేని కంచుఁ బెం
పారఁ జెప్ప శ్యేని యయ్యె వడ్యతిన్
స్ఫారమై రజఁబుపై రవంబుగాన్. 41

ర, జ, ర, వ.

ల. వ్యా:-

శ్యేని - రజరలగ-లు - య.స్థా 7 త్రిష్టుప్పు 682

అంద వాతోర్మియనువృత్తము :-

దేవాధీశున్ హరిఁ దేజో వనధిన్
భావింపంగా బుతుభాస్వద్విరతిన్
ఈవాతోర్మిన్ మభ లేపారుఁ దశా
రావాసంబై లగ మర్దిన్ గదియన్. 42

మ, భ, త, లగ.

ల. వ్యా:-

వాతోర్మి - మభతలగ-లు- య.స్థా 7 త్రిష్టుప్పు 817

అంద చంద్రికయనువృత్తము :-

నగణయుగమునన్ రవంబులన్
బ్రగుణరసవిరామసంగతిన్

తగిలి హరికథానమేతమై
నెగడుఁ గృతుల నిండి చంద్రికన్. 43

న, న, ర, వ.

ల. వ్యా:-
చంద్రిక - ననరలగ-లు - య.స్థా 7 త్రిష్టుప్పు 704

అప్పకవీయములో దీనినే భద్రకమని-ఈగణములతోనే యతి స్థానము 9గా (వది) చంద్రిక అని పేర్కొనుట గన్పట్టుచున్నది. కవిజ నాశ్రయము చంద్రిక యని పేర్కొనినది.

పండ్రెండవ జగతీచ్ఛందంబునందు భుజంగప్రయాతమనువృత్తము :-

భుజంగేశపర్యంక పూర్ణానురాగుఁ
భుజంగప్రభూతాఖ్యఁ బూరించుచోటఁ
నిజంబై ప్రభూతావనీభృద్విరామం
బజస్రంబుగాఁ గూర్చ యాద్యంద్య మొప్పున్. 44

య, య, య, య.

ల. వ్యా:-
భుజంగ ప్రయాతము - 4 యగణములు - య.స్థా 8 - జగతిలో 586

అంద తోటకమనువృత్తము :-

జలజోదరనిర్మలసంస్తవముల్
విలసిల్లెడుఁ దోటకవృత్తమునఁ
బొలుపై సచతుష్కముఁ బొందగ నిం
పలరారఁగఁ బల్కెడు రష్టయతిన్. 45

స, స, స, స.

ల. వ్యా:-
తోటకము - 4 సగణములు - య.స్థా 9 - జగతిలో 1756

అందు తోవకసమవృత్తము :-

చెలఁగి నజాయలఁ జెందిన నారీ
తిలకము లద్రియతిన్ మృదురీతిన్
వెలయఁగ దోవకవృత్తవిభాతిన్
బలుకుదు రిమ్ములఁ బంకజనాభున్. 46

న, జ, జ, య. (దీని పేరే తామరసము.)

అ. వ్యా:-

తోవకము - నజజయ-లు - య-స్థా 8 - జగతిలో 880

దీనిని 'అభినవ తామరస'మని 'తామరస'మని-సంస్కృత వృత్త రత్నాకర-తద్వ్యాఖ్యలు పేర్కొన్నవి. 'అభినవ తామరసంనజజాద్యః' వృ-6.

అందు స్రగ్విణీవృత్తము :-

దేవకీనందనున్ దేవచూడామణిన్
భూవధూవల్లభుం బుండరీకోదరున్
భావనాతీతునిం బల్కఁగా స్రగ్విణీ
భావ మాద్యంతరేఫంబగున్ వద్యతిన్. 47

ర, ర, ర, ర.

అ. వ్యా:-

స్రగ్విణి - 4 రగణములు - య.స్థా 7-జగతిలో 1171

అందు ఇంద్ర వంశమను వృత్తము —

సాంపార నీ దేవునిసూనుఁడై కదా
అంపిల్లెఁ బుష్పాస్త్రుఁడు దాఁగ యానన

ఇంపార భూభృద్యతి నింద్రవంశమ్మున్
బెంపారఁ దాజంబులఁ జేర్చు రేఫతోన్. 48

త త, జ, ర.

ల. వ్యాః-
ఇంద్రవంశము - తతజర—లు - య.స్థా 8 జగతిలో 1381

ఆంద వంశస్థమను వృత్తము.—

నమోనమో దేవజనార్ద నాయ తే
నమోనమః పంకజనాభ నావుదున్
రమించు వంశస్థ విరామమ్ముద్రులన్
సమంచితంబై జతజంబు రేఫయున్. 49

జ, త, జ, ర.

ల. వ్యాః—
వంశస్థము - జతజర-లు - య.స్థా 8 జగతిలో 1382

అంద ద్రుత విలంబితమనువృత్తము.—

శ్రుతి మతాంగ విరూఢమహాయతిన్
యతివర ప్రముఖార్యజనం బొగిన్
ద్రుతవిలంబిత తోషితరీతులన్
క్షితిధరున్ నుతిసేయు నభారలన్. 50

న, భ, భ, ర.

ల. వ్యాః-
ద్రుతవిలంబితము - నభభర-లు - య.స్థా 7 జగతిలో 1464

అంద జలధరమాలయనువృత్తము.—

శ్రీతన్వీశుం దగిలితి౯ జిత్తం బార్త౯
మాతా యంచు౯ జలధరమాలావృత్తం
బేతేరంగా మభసమ లింపొందంగా౯
బ్రీతిం బల్కు౯ నిర్వతి కరి౯ బ్రాపించున్. 51

మ, భ, స, మ.

ల. వ్యాః-

జలధరమాల - మభసమ-లు - య.స్థా 8 జగతిలో 497

అంద ప్రియంవదయను వృత్తము.—

త్రిభువనాభినుతు దేవదేవుని౯
బ్రభు ముకుందు నిటు ప్రస్తుతింప౯గా
నభజర ల్గదిసినం బ్రియంవదా
విభవ మొప్పు గిరి విశ్రమంబులన్. 52

న, భ, జ, ర.

ల. వ్యాః-

ప్రియంవద - నభజర—లు - య-స్థా 8 జగతిలో 1400

అంద ప్రమితాక్షరమను వృత్తము.—

కమనీయతేజుని నగణ్యయశు౯
గమలాధిపుం బలుక౯గా సజసల్
క్రమ మొప్పఁ గూడ౯గ సకారముతోఁ
బ్రమితాక్షరం బహివిరామమగున్. 53

స, జ, స, స.

ల. వ్యాః-

ప్రమితాక్షరము - సజసస-లు - య.స్థా 9 జగతిలో 1772

అంద జలోద్ధతగతి యను వృత్తము.—

సరోరుహదళాక్ష శాశ్వతయశా
పురారినుత యంచు భూదరయతిఁ
సరాగ మగుచున్ జసల్ జసలతో
సురుప్రభ యగున్ జలోద్ధతగతిన్. 54

జ, స, జ, స.

ల. వ్యా:-

జలోద్ధతగతి - జసజస-లు - య.స్థా 8 జగతిలో 1886

అంద విశ్వదేవియనువృత్తము.

జానొందం గావ్యశ్రీకి సంప్రీతితోడఁ
మానాథు న్నాథుం జేసి మాయాగణంబుల్
ధీనిత్యుల్ ధాత్రీభృద్యతిం గూర్తు రింపుల్
తేనల్ సోనల్ గా విశ్వదేవీసమాఖ్యన్. 55

మ, మ, య, య.

ల. వ్యా:—

విశ్వదేవి - మమయయలు - య.స్థా 8 జగతిలో 513

పదమూఁడవ యతిజగతిచ్ఛందంబునందు మత్తమయూరమనువృత్తము—

భోజాధీశుం డంచుఁ బ్రభూతాత్మకుఁ డంచుఁ
భాసిష్ణుం డంచుఁ యతి బాగా గిరి సంజ్ఞఁ
ఓజస్స్ఫీతంబై మతయో పేతసగంబుల్
ఓజం బల్కన్ మత్తమయూరం బలరారున్. 56

మ, త, య, స, గ.

ల. వ్యా:-

మత్తమయూరము - మతయసగ-లు య.స్థా - 8 అతిజగతిలో 1633

అందజలదమను వృత్తము.—

మ్రొక్కల కెల్ల నెల్ల యగుమూర్తి గదా
యక్కమలత్సుఁ డంచుఁ జతురాస్యయతిఁ
దక్కక ప్రస్తుతింప జలదం బగు ని
ట్లొక్కటియై భరేఫనభ లొందు గురున్. 57

భ, ర, న, భ, గ.

ల. వ్యా:-

జలదము - భరనభగురు-లు- య.స్థా 10 అతిజగతిలో 3543

అంద మంజుభాషిణి యనువృత్తము.—

దివిజేంద్రుఁ డాదియగు దేవసంఘముల్
భువి మంజుభాషిణికి భోగిరాడ్యతిఁ
నవరింపఁగా సజసజంబు గాంతమై
భువనోదరస్తుతి యపూర్వ మై చనున్. 58

స, జ, స, జ, గ.

ల. వ్యా:-

మంజుభాషిణి - సజసజగ-లు య.స్థా 9 అతిజగతిలో 2796

అంద ప్రహర్షిణియనువృత్తము.—

ముక్తిశ్రీకరు భవమోచను స్మరారిఁ
భక్తిం బ్రోడజనులు ప్రస్తుతింప నొప్పఁ

వ్యక్తగ్రావయతిఁ బ్రహర్షిణి సమాఖ్యఁ
యుక్తంబై మనజరగోజ్జ్వలద్గణాప్తిన్. 59

మ, న, జ, ర, గ.

ల. వ్యా:-

ప్రహర్షిణి - మనజరగ-లు య.స్థా 8 అతిజగతిలో 1025

గ్రావ=రాయిఅనుటచె పర్వతమును గ్రహింపవలెను-

అంద ప్రభాతమనువృత్తము.—

సరసిజనాభ భుజంగ రాజతల్పా
శరణము నీవని సన్మతిం దలంపఁ
బెరయు నజారలు పేర్మి నొప్పగుఁ గఁ
జరగుఁ బ్రభాతము శైల విశ్రమంబున్. 60

న, జ, జ ర, గ.

ల. వ్యా:-

ప్రభాతము - నజజరగ-లు య.స్థా - 8 అతిజగతిలో 1392

అంద రుచిరమనువృత్తము.—

అనంగకోటివిలసదంగవైభవుఁ
మనంబులో నిలిపిన మాను నాపదల్
అనఁ జభంబులు సజగానుసంగతిఁ
దనర్చు నీరుచిరకు దంతి రాడ్యతిన్. 61

జ, భ స, జ, గ.

). వ్యా:-

రుచిరము - జభసజగ-లు య.స్థా 9 అతిజగతిలో 2806

పదునాలుగవ శక్వరీచ్ఛందంబునందు వనమయూరమనువృత్తము.—

ఉన్నతములై వనమయూర కృతు లొలిఁ
ఎన్నఁగ భజంబులపయి న్ననగగంబుల్
చెన్నొదవ దంతియతిఁ జెంది యలరారన్
వెన్నుని నుతింతురు వివేకు లతిభక్తిని. 62

భ, జ, న, న, గగ. (ఇదే యిందువదనయనువృత్తము.)

అ. వ్యా:-

వనమయూరము - భజననగగ-లు. య.స్థా 9 శక్వరిలో 4079

అంద 2వసంతతిలక మనువృత్తము.—

గౌరీనితాంతజప కారణనామధేయుఁ
దూరీకృతప్రణతదుష్కృతు నంబుజాక్షుఁ
ధీరోత్తము ల్గిరియతిఁ తభజాగగ ల్పెం
పార న్వసంతతిల కాఖ్య మొనర్తు రొప్పన్. 63

త, భ, జ, జ, గగ.

అ. వ్యా:-

వసంత తిలకము - తభజజగగ-లు య.స్థా 8 శక్వరిలో 2936

వృత్తరత్నాకర కాశ్యపుడు 'సంహోన్నత' అని-సైతవుడు 'ఉద్ధర్షిణి' అని పేర్కొనినట్లు గలదు.

అప్పకవీయమున 4 నామాంతరములు చెప్పబడినవి. సింహోన్నతము-ఔద్ధర్షిణి-శోభావతి-మధుమాధవి

అంద ప్రహరణకలితయను వృత్తము :-

వనరుహసఖుఁడుఁ వనరుహరిపుఁడుఁ
గనఁగవ యగు నాకరి వరదునకుఁ

నసభనలగము న్నగయతిఁ బలుకఁ
బనుపడుఁ గృతులం బ్రహారణకలితన్. 64

న, స, భ, న, లగ.

ల. వ్యా:-

ప్రహరణకలిత - నసభనలగ-లు- య.స్థా- 8 - శక్వరిలో 8128

అంద సుందర వృత్తము :-

కోరినకోరిక లిచ్చుఁ గోమలి చూడవే
మారునితండ్రి యనం గ్రమంబున నీక్రియఁ
భారసవంబుల నొప్పుఁ బన్నగరాడ్యతిఁ
సూరిజనంబులు సెప్ప సుందరవృత్తముల్ 65

భ, భ, ర, స, వ.

ల. వ్యా:-

సుందరము - భభరసవలు - య.స్థా 9 శక్వరిలో 5815

అంద అపరాజితమను వృత్తము :-

మునిజనవినుతుం డమోఘుజయోన్నతుం
డనితరసదృశుం డనంగ గురుం డనం
జను ననయుతమై రసంబు లగంబులై
తనరఁగ నపరాజితం బహిరాడ్యతిన్. 66

న, న, ర, స, లగ.

ల. వ్యా:-

అపరాజితము - నవరసలగ-లు- య-స్థా 9 శక్వరిలో 5823

అంద అసంబాధయను వృత్తము :-

సౌమ్యంబై విష్ణుస్తుతులను నతి సేవ్యంబై
రమ్యస్ఫూర్తిన్ రుద్రవిరమణము రమ్యంబై
గమ్యాకారం బొప్పు మతననగగ ప్రాప్తిన్
సమ్యగ్భావంబై పొలుపమరు నసంబాధన్. 67

మ, త, న, న, గగ.

ల. వ్యాః-

అసంబాధ - మతననగగ-లు- య.స్థా-12- శక్వరిలో 2017

అంద భూనుతమను వృత్తము :-

శ్రీనివాస పురుషోత్తమ సింధువిహారా
పూని మమ్ముఁ గృపఁ జేకొని ప్రోవు మనంగా
భూనుతంబు రనభాగలఁ బొందిగయుక్తిన్
పూని సొంపుగ గ్రహోక్షతమున్ వడినొందన్ 68

ర, న, భ, భ, గగ.

ల. వ్యాః-

భూనుతము - రనభభగగ-లు- య.స్థా- 10- శక్వరిలో 2363

గ్రహ=నవగ్రహములు.

అంద కమలవిలసిత మను వృత్తము :-

నగణము నగణము నగణముఁజేరన్
నగణము గగము నొసర నటమీఁదన్
దిగిభవిరమణము దిరమగునేనిన్
దగుఁ గమలవిలసితము కమలాక్షా! 69

న, న, న, న, గగ.

ల. వ్యా:-

కమలవిలసితము - 4నగణములు+గగ-లు య.స్థా-9 శక్వరిలో 4094

పదునేనవ యతిశక్వరీచ్ఛందంబునందు మణిగణనికర మను వృత్తము :-

కనకపు వలువలుఁ గటకటకములున్
ననుపగుతులసియును నొసలితిలకమున్
దనరెడుహరిఁ గని తగనవనవసల్
నినిచిన మణిగణనికర మిభయతిన్. 70

న, న, న, న, స.

ల. వ్యా:-

మణిగణనికరము-4నగణములు+సగణము య.స్థా 9 అతిశక్వరిలో 16183

అంద మాలినియను వృత్తము :-

సకల నిగమవేద్యున్ సంసృతి వ్యాధివైద్యున్
మకుటవిమలమూర్తిన్ మాలినీవృత్తపూర్తిన్
నకలితనమయోక్తి న్నాగవిశ్రాంతియుక్తిన్
సుకవులువివరింపన్ సొంపగున్విస్తరింపన్. 71

న, న, మ, య, య.

ల. వ్యా:-

మాలిని - ననమయయ-లు- య.స్థా-9 అతిశక్వరిలో 4671

నకలిత నమయా+ఉక్తి - అవి దీర్ఘముచే రెండు యగణములను చెప్పవలెను.

అంద సుకేసరవృత్తము :-

యతియవతారసంఖ్య నిడి యాదరంబుతో
నతిశయమై నజంబులు భజాంతరేఫలున్

వితతముగా నొనర్చి యరవిందలోచనుఁ
క్షితిధరు సంస్తుతించిన సుకేసరంబగున్. 72

న, జ, భ, జ, ర.

ల. వ్యా:-
సుకేసరము - నజభజర-లు- య.స్థా- 11 అతిశక్వరిలో 111844

అంద మణిభూషణమనువృత్తము :-

హా స్త్రిరాజభయనివ్నార యండజవాహనా
ధ్వ స్తవసంసరణ యంచుఁ బితామహావిక్రమ
ప్రస్తుతంబుగ రసంబుల భారగణంబులఁ
విస్తరింప మణిభూషణవృత్తము చెల్వగున్. 73

ర, న, భ, భ, ర.

ల. వ్యా:-
మణిభూషణము - ర,న,భ,భర-లు-య.స్థా-10 అతిశక్వరిలో 11707
పితామహ=బ్రహ్మ.

అందమనోజ్ఞయమవృత్తము :-

అజశివశక్రనిరంతరార్చితపద్మయుఁ
భుజగకులాధిపతల్పుఁ బూని నుతింపఁగా
నజయతి నొంది నజాభర్చారిత మైచనుఁ
బుజా వగు నుర్వి మనోజ్ఞ బున్యనురాగమై. 74

న, జ, జ, భ, ర.

ల. వ్యా:-
మనోజ్ఞ - నజజభర-లు య.స్థా-10 అతిశక్వరిలో 11631

పదునాలవయష్టిచ్ఛందంబునందు ప్రియకాంతయనువృత్తము :-

అవనియు శ్రీయు నృతు లజుఁడాతోఁద్భవుఁ డాపుల్
దివిజులు దామోదరునకు దేవ శ్రీఁ కనేరి
సవతు గ నాఁగా నయనయనమ్యక్సగయుక్తిఁ
గవినుతమై దిగ్యతిఁ బ్రియకాంతాకృతి యొప్పున్. 75

న, య, న, య, స, గ.

ల. వ్యా:-

ప్రియకాంత - నయనయనగ-లు య.స్థా-11 అష్టిలో 13264

ప్రయోగానుసారముగా దిక్కులు=10గా గ్రహింపవలెను.

అంద పంచచామర మనువృత్తము :-

జరేఫలుఁ జరేఫలుఁ జసంయుతంబులై తగఁ
గురూపరిస్థితిం బొసంగి గుంఫనం బెలర్పఁగా
విరించిసంఖ్య నందమైనవి శ్రమంబులం దగుఁ
బ్రయూఢమైనఁ బద్మనాభ పంచచామరం బగున్. 76

జ, ర, జ, ర, జ, గ.

ల. వ్యా:-

పంచచామరము - జరజరజగ-లు - య-స్థా-10 - అష్టిలో 21846

అంద పద్మకమనువృత్తము :-

నకలితంబు నభజాజగణంబులు గాంతమై
సకలదిగ్విరమణంబులు సన్నుతమై చనఁ

శకట దైత్య మదభంజను సన్నుతిసేయఁగాఁ
బ్రకటమైకృతులఁ బద్మము పద్మకుఁ బట్టగున్. 77
న, భ, జ, జ, జ, గ.

లి. వ్యా:-
పద్మక్రమము - నభజజజగ-లు - య.స్థా-11 అష్టిలో 23416
నకలదిక్=10.

అంద ఫలసదనమనువృత్తము :-
ననలును ననలును దనరఁగ సగయుక్తిన్
వనరుహ భవయుతు లవహిత మతితోడన్
నినుపుచు సుకవులు మణివిలసదురస్కున్
గొనకొని పొగడఁగ నగు ఫలసదనంబుల్. 78
న, న, న, న, స, గ.

లి. వ్యా:-
ఫలసదనము - 4నగణములు+సగ-లు -య.స్థా-10 అష్టిలో 16384
వనరుహభవ=బ్రహ్మ -

అంద చంద్రశ్రీయనువృత్తము :-
జగన్నాథున్ లక్ష్మీహృదయ జలజప్రోద్యదర్కున్
ఖగాధీశారూఢున్ సుకవిజనకల్ప ద్రుమంబున్
దగ స్వర్ణింపంగా యమననయుతంబై రగంబుల్
మొగిం జంద్రశ్రీకి న్నిలుచు యతి ముక్కంటినొందున్.79
య, య, న, స, ర, గ.

లి. వ్యా:-
చంద్రశ్రీ - యయనసరగ-లు - య.స్థా 12 అష్టిలో 10187
ముక్కంటి=రుద్రులు=11

అంద మేదినియనువృత్తము :-

నగణముతో జకారభగణంబుల్ జకార
ప్రగుణిత రేఫయుఁ గురువు భాతిగాఁగ నొల్పఁ
దగ నవకార విశ్రమము దండిగా నొవర్పన్
మృగమదవర్ణుఁ డీయకొను మేదినీ సమాఖ్యన్. 80

న, జ, భ, జ, ర, గ.

లి. వ్యా:-

మేదిని - నజభజరగ-లు - య.స్థా 11 అష్టిలో 11184

పదునేడవయత్యష్టిచ్ఛందంబునందు నర్కుటమనువృత్తము.

కొలిచెద నందగోపసుతు కోమలపాదములన్
దులిచెదఁ బూర్వ సంచితపుదోషములన్ సుఖినై
నిలిచెద నన్న నర్కుటము నిర్మలవృత్తమగున్
సలలితమై నజంబుల భజావల దిగ్విరతిన్. 81

న, జ, భ, జ, జ, వ.

లి. వ్యా:-

నర్కుటము - నజభజజవ-లు - య.స్థా 11 అత్యష్టిలో 56240

అంద శిఖరిణియనువృత్తము :-

గజేంద్రాపధ్వంసిఁ ముదిరసదృశుం గంజనయనున్
భజింతుం దాత్పర్యంబున నని నచో భాస్కరయతిఁ
బ్రజాహ్లాదం బై నఁ యమనసభవ ప్రస్ఫురితమై
ద్విజశ్రేష్ఠు ల్మెచ్చఁ శిఖరిణి గదున్ విశ్రుతమగున్ 82

య, మ, న, స, భ, వ.

ల. వ్యాః-

శిఖరిణి - యమనసభవ-లు - య.స్థా 13 అత్యష్టిలో 51950

అంద మందాక్రాంతమనువృత్తము :-

చెందెం బాదాంబుజరజముచే, స్త్రీత్వ మారాతికిం జే
యందెం జాపం బిరుతునుకలై యద్భుతం బావహిల్లఁ
గ్రుందె న్మారొడ్డి దశముఖుఁడుఁ రాముచే నంచుఁ జెప్పఁ
మందాక్రాంతఁమభనతతగా మండితాశాయతుల్గాన్ 83

మ, భ, న, త, త, గగ.

ల. వ్యాః-

మందాక్రాంత - మభనవతగగ-లు -య స్థా 11 అత్యష్టిలో 10737

అంద పాలాశదళమనువృత్తము :-

పదునయిదు లఘువులును బరఁగ గగ మొందఁ
బదియగునెడ విరతులు బలసి పొదసూపన్
బొదలి హరినుతులఁగడు దొలుపగుచుఁబాలా
శదళ మనఁబరఁగుఁ గవిజనులు గొనియాడన్, 84

15 లఘువులు గగ.

ల. వ్యాః-

పాలాశదళము 15లఘువులు=5నగణములు+గగలు-లు యతిస్థానము 11
అత్యష్టిలో 32768.

అంద పృథ్వియనువృత్తము :-

జనంబులు జనంబులఁ యలగ సంగతిఁ సొంగమై
ఘనంగ నమృతాంశుభృద్యతులు పొందఁ బాదంబులై

బిసప్రసవలోచనా! వినుము పృథ్వినాఁ బృథ్విలో
నశంశయమగుఁ భవద్వినుతులందు నింపొందినన్. 85

జ, స, జ, స, య, లగ.

ల. వ్యా:-

పృథ్వి — జసజస యలగ-లు య.స్థా 12 అత్యష్టిలో 38750

అమృతాంశుమ=చంద్రుడు-ఆతని ధరించువాడు=రుద్రుడు-11,

అంద హరిణియనువృత్తము :-

జరగు నసమప్రోద్యద్దేఫల్ ససంగతమై లగల్
దొరయఁగ మురద్వేషిఁ సద్భక్తితో వినుతించెదఁ
నరసిరుహాగర్భశానాదిత్యసత్తము నన్నచో
హరిణి యనువృత్తం బొప్పారుఁ బురారి విరామమై. 86

న, స, మ, ర, స, లగ.

ల. వ్యా:-

హరిణి - నసమరసలగ—లు య.స్థా 12 అత్యష్టిలో 46112

పదునెనిమిదవధృతిచ్ఛందంబునందు మత్తకోకిలయనువృత్తము :-

ఒక్క చేత సుదర్శనంబును నొక్క చేతను శంఖముఁ
ఒక్క చేతఁ బయోరుహంబును నొక్క చేత గదం దగఁ
జక్కడం బగుమూర్తికిఁ రసజాభరంబులు దిగ్యతిఁ
మక్కువం దగఁ బాడి రార్యులు మత్తకోకిలవృత్తమున్ 87

ర, స, జ, జ, భ, ర.

ల. వ్యా:-

మత్తకోకిల - రసజజభర-లు య.స్థా 11 ధృతిలో - 93019

ఆంద కుసుమితలతా వేల్లితయను వృత్తము:-

శ్రీనాథుఁ బ్రహ్మాద్యమరవరసం సేవ్య పాదారవిందుఁ
దీనానాథవ్రాతభరనుగుణోదీర్ణునిం బాడి రోలిఁ
గానారూఢాత్మల్ మతనయయయల్ కామజిద్విశ్రమంబై
వీనుల్ విందారం గుసుమితలతావేల్లితావృత్తమొప్పన్
మ, త, న, య, య, య.

ల. వ్యా:-

కుసుమలతావేల్లిత - మతనయయయ-లు య.స్థా 12 ధృతిలో - 37857
కామజిత్ = మన్మధుని జయించిన రుద్రుడు = 11,

పందొమ్మిదవ యతిధృతిచ్ఛందంబునందు శార్దూలవిక్రీడితమను వృత్తము.-

పద్మప్రోద్భవసన్నిభుల్ మసజస ప్రవ్యక్తతాగంబులం
బద్మాప్తాంచితవిశ్రమంబుగ సముత్పాదింతు రుద్యన్మతిం
బద్మాక్షాయనిజాంఘ్రిసంశ్రితమహాపద్మాయ యోగీంద్రహృ
త్పద్మస్థాయ నమోస్తుతే యనుచు నీశార్దూలవిక్రీడితన్. 89
మ, స, జ, స, త, త, గ.

ల. వ్యా:-

శార్దులవిక్రీడితము - మసజసతతగ-లు య.స్థా 13 అతిధృతిలో 149337

ఆంద తరళమను వృత్తము.—

జలరుహాహితసోదరీముఖ చంద్రచంద్రిక లాదటన్
గొలఁదిమీఱఁగ లోచనంబులఁ గ్రోలియొప్పుమహాసుఖిన్
బలుకుచో నభరంబులుం బిదపన్ సజంబు జగంబులున్
జెలువుగా దరళంబునోలి రచింతు రంధకజిద్యతిన్. 90
న, భ, ర, స, జ, జ, గ.

ల. వ్యా:-

తరళము - నభరసజజగ-లు య.స్థా 12 - అతిధృతిలో 152941

అంధకజిత్=అంధకుడనే రాక్షసుని జయించినవాడు=రుద్రుడు=11,

అంద మేఘవిస్ఫూర్జితమనువృత్తము.—

రమానాథుఁ-నాథుఁ యదుకులశిరోరమ్యరత్నాయమానుఁ

సముద్య త్తేజిష్ణుఁ దనుజయువతిస్ఫారహారాపహారుఁ

మిముంబ్రీతింబేర్కొం-ద్రరుణవిరతిఁ-మేఘవిస్ఫూర్జితాఖ్యఁ

గ్రమంబొప్పఁ బెద్దల్ యమనసములఁ రాగముల్గాముకుందా

య, మ, న, స, ర, ర, గ.

ల. వ్యా:—

మేఘవిస్ఫూర్జితము - యమనసరరగ య స్థా 13 అతిధృతిలో 75715

అరుణ=సూర్యుడు=12-

అందభూతిలకమనువృత్తము.—

వాఁడె పద్మామణి చూడవే ద్రిదివద్రుమంబు ధరిత్రికిఁ

బోఁడిమి దెచ్చినశూరుఁ డీతనిఁ బోలలేరిల నెవ్వరుఁ

వీఁ డధికుం డని భీమవిక్రమవృత్తి భూతిలకం బగుఁ

వేఁడి నుతింతురు భారసంబుల వెంటజాగము లొందఁగాన్

భ, భ, ర, స, జ, జ, గ.

ల. వ్యా:—

భూతిలకము - భభరసజజగ-లు- య.స్థా 12 అతిధృతిలో 186039

అంద చంద్రకళయనువృత్తము.—

వీనులారఁ బ్రసిద్ధపదంబుల్ వేడుకఁ గూర్చి దిశాయతిఁ

గాన వచ్చి రసాతజలంబుల్ గల్గ దిటంబుగఁ జెప్పగఁ

జానకీవదనాంబుజశశ్వత్పరభభలోల మధువ్రతా
దానవాంతక చంద్రకళావృత్తంబు సభం గదు నొప్పగున్.
ర, స, స, త, జ, జ, గ.

ల. వ్యా:-
చంద్రకళ - రససతజజగ-లు య.స్థా 11 అతిధృతిలో 186587

ఇరువదియవ కృతిచ్ఛందంబునందు మత్తేభవిక్రీడితమనువృత్తము.—
భవరోగ ప్రవినాశనౌషధకలా ప్రావీణ్యగణ్యుండు శై
లవిభేది ప్రముఖాఖిలామరదరోల్లాసుండు గోవిందు డం
చు వివేకు ల్సభరంబులు న్నమయుపస్తోమంబు గూడఁ సమ
ర విధిం జెప్పదు రాత్రయోదశయతి న్మత్తేభవిక్రీడితన్. 94
స, భ, ర, న, మ, య, వ.

ల. వ్యా:-
మత్తేభవిక్రీడితము- సభరనమయలగ-లు- య.స్థా 14 కృతిలో 298676

అంద అంబురుహంబమవృత్తము.—
తారతుషారపటీరమ రాళి సుధాసమానమహాయశా
నీరదభృంగతమాలదళాసితనీరజేంద్ర మణిద్యుతీ
హారకిరీటముఖాభరణాంచిత యంచు శ్రీపతిఁగూర్చి భా
ఖారసవంబులభానువి రామముఁ బల్కు నంబురుహంబగున్.95
భ, భ, భ, భ, ర, స, వ.

ల. వ్యా:-
అంబురుహము - భభభభరసలగ-లు- య.స్థా - 13 కృతిలో 372151

అంద ఉత్పలమాలయను వృత్తము.—

శ్రీరమణీముఖాంబురుహసేవనషట్పద నాథ యంచు శృం
గారరమేశ యంచు ధృతకౌస్తుభ యంచు భరేఫసంబుల
భారలగంబులుం గదియఁ బల్కుచు నుత్పలమాలికాకృతిఁ
గారవమొప్పఁజెప్పుదురు కావ్యవిదుల్ యతితొమ్మిదింటఁగాన్

భ, ర, న, భ, భ, ర, లగ.

ల. వ్యా:-

ఉత్పలమాల - భరనభభరలగ—లు- య.స్థా - 10 కృతిలో 355799

ఇందాది గురువున రెండు లఘువులుగా మార్చినచో చంపకమాల అగును.

అంద ఖచరప్లుతమనువృత్తము—

వరద కేశవ దైత్యవిదారి వారిజనాథ జగన్నిధీ
కరుణఁ జూడుము మమ్ముఁ బ్రసన్నాకార హరీయనిపల్కినన్
వరుసతో సభభంబు మసావల్ వాలఁగ రుద్రవిరామ మై
యురుదుగా మునిపుంగవ వర్ణ్యంబై ఖచరప్లుత మొప్పుగున్

న, భ, భ, మ, స, స, వ.

ల. వ్యా:-

ఖచరప్లుతము - నభభమ ససలగ-లు- య.స్థా 12 కృతిలో 373172

ఇరువదియొక ప్రకృతి ఛ్ఛందంబునందు చంపకమాలయనువృత్తము.—

త్రిభువనవంద్య గోపయువతీజనసంచితభాగధేయ రుక్
ప్రభవసముత్కరోజ్జ్వలశిరస్థితరత్న మరీచిమంజరీ

విభవసముజ్జ్వలత్పదరవింద ముకుంద యనంగ నొప్పునా
జభములు జాజరేఫములుఁ జంపకమాల కగుఁ దిశాయతిన్,
న, జ, భ, జ, జ, జ, ర.

లా. వ్యా:-
చంపకమాల - నజభజజజర-లు- య.స్థా 11 ప్రకృతిలో 706200
'నాజభములు-' అనుచోట 'నా' యనునది దీర్ఘ నిర్దేశము మాత్రమే రెండు నగణములని చెప్పరాదు. 'కాకు గావచ్చును' వలె గ్రహింపవగును.

అంద స్రగ్ధరయనువృత్తము.—

తెల్లంబై శైలవిక్రాంతిని మునియతివిం
దేజరిల్లుఁ దృఢంబై
చెల్లం జెల్లై మహారాంచిత రభనయయల్
చెంద మీఁదఁ యకారం
బుల్లం బారఁ బుధారాధ్య సురగశయనుఁ
యోగివంద్యుం గదుఁ రం
జిల్లం జేయం గవీంద్రుల్ జితదనుజగురం
జెప్పుదుర్ స్రగ్ధరాఖ్యన్. 99
మ, ర, భ, న, య, య, య.

లా. వ్యా:-
స్రగ్ధర - 'మరభనయయయ-లు' య.స్థా 8-15 ప్రకృతిలో 299393

ఇందు రెండు యతిస్థానములుండును. ఇందు ప్రథమ గురువును రెండు లఘువులుగా మార్చినచో మహాస్రగ్ధరగా గలదు.

అంత వనమంజరి యనువృత్తము.—

హరి పురుషోత్తమ కృష్ణకృపానిధియాదిమూలమయంచు నా
కరిపతి పల్కఁగఁగాచె నితం డని కౌతుకంబునఁ బల్మరుఁ
జరగుఁ ద్రయోదశవిశ్రమముల్ నజజాజభాంచితరేఫలఁ
మరుగురునిం బ్రణుతింతు రిలఁ వనమంజరిం గవిపుంగవుల్.

న, జ, జ, జ, జ, భ, ర.

ల. వ్యా:-

వనమంజరి - నజజజజభర-లు య.స్థా 14 ప్రకృతిలో 744304

అంత మణిమాల యనువృత్తము.—

శరణాగతార్తిహర ణాంబుజాతదళసన్ని భాంబక యుగా
కరుణాసముద్ర జగదాదికారణ పురాణమూర్తి యనుచుఁ
వరుసఁ నజత్రితయముఁ ద్రివార మొనరుఁ నకారముతుదిఁ
దిర మొందదిగ్యతిఁ గవుల్నుతింపమణిమాలవృత్తమమరున్

స, జ, స, జ, స, జ స.

ల. వ్యా:-

మణిమాల - సజసజసజస—లు య.స్థా - 11 ప్రకృతిలో 965356

అంద లాటీవిట మనువృత్తము:-

నగణంబులునాల్గిటిపై మతయల్ సమ్యగ్భావంబై యరుదేరఁ
బగలింటికి నేలిక యెవ్వఁడు నా భావింపంగా భాసురభంగిఁ
మిగులన్మధురంబగు శబ్దములఁ విశ్రాంతిఁ లాటీవిటవృత్తం
బగునిందుకళాధరసన్నుతనామాంకాశంకాంతంకవిదారీ। 102

స, స, స, స, మ, త, య.

ల. వ్యా:-

లాటీవిటము - 4నగణములు+మతయ-లు. యు.స్థా 13-ప్రకృతిలో 394972

విశ్రాంతి=యతి, పగలింటికి నేలిక=సూర్యుడు=12

ఇరువదిరెండవ యాకృతిచ్ఛందంబునందు మానిని యనువృత్తము.—

క్రొన్నెలపువ్వును గోలలపాఁగయుఁ
గూర్చిన కెంజడకొప్పునకున్
వన్నె యొనర్చిన వాహిని యాతని
వామపదంబున వ్రాలె నన
జెన్నుగ నద్రిభసేవ్యగురు న్వ్రాల
సిల్లు రసత్రయ చిత్రయతుల్
పన్నుగ నొందఁ బ్రభాసురవిశ్రమ
భంగిగ మానిని భవ్యమగున్. 103

భ, భ, భ, భ, భ, భ, భ, గ.

ల. వ్యా:-

మానిని - 7భగణములు+గురువు- య.స్థా 7-13-19-ఆకృతిలో 1797558

ఇందు యతి స్థానములు మూడు.

అంద మహాస్రగ్ధర యనువృత్తము.—

కొలిచెం బ్రోత్సాహవృత్తిం
గులగగనముల్ గూడ రెండంఘ్రులం దా
బలిఁ బాతాళంబు చేరం
బనిచెఁ గడమకై బాపురే వామనుం డ

స్ఖలితాటోపాఢ్యుఁ డంచుం
గరిగిరివిగమాకార మార్గ సతానో
జ్జ్వలసోద్యద్దేఘయుగ్మా
శ్రయగురుల మహాస్రగ్ధరం జెప్ప నొప్పున్. 104
స, త, త, న, స, ర, ర, గ.

అ. వ్యా:-
మహాస్రగ్ధర - సతతనసరరగ య.స్థా 9-16- ఆకృతిలో 605988

అంద భద్రకమను వృత్తము.—
ఆది భఁజేసియవ్వలరనద్వయంబునొగిమూఁడు తానకములన్
బాదుకొనంగ నొక్కగురువొందఁబై విరతిరుద్రసంఖ్యనిడినన్
గాదనరాదుభద్రకమునాఁగగాథమగువృత్త మొప్పుఁ గృతుల
శ్రీదనరార నాశ్రితవితానచింతితఫలప్రదాన నృహరీ! 105
భ, ర, న, ర, న, ర, న, గ.

అ. వ్యా:-
భద్రకము - భరనరనతనగ—లు- య.స్థా 12- ఆకృతిలో 1030711

ఇరువదిమూడవ వికృతిచ్ఛందంబునందు కవిరాజవిరాజితమను వృత్తము:-

కమలదళంబులకైవడిఁ జెన్నగు
కన్నులు జారుముఖప్రభలున్
సమధికవృత్తకుచంబులు నొప్పఁగ
శైలరసర్తు విశాలయతిన్
సముచితనాన్వితమధ్యలగంబుల
జానుగఁ బాడిరి చక్రధరున్

రమణులు సొంపలరం గవి రాజవి
రాజితముఁ బహురాగములన్. 106

న, జ, జ, జ. జ, జ, జ, లగ.

లి. వ్యా:-

కవిరాజవిరాజితము-న-6 జగణములు-లగ-లు య.స్థా 8-14-20 వికృతిలో 896344

ఇందు యతివిషయమున మతభేదములు గలవు. 1) 14నమాత్రమే యతి వేయుట. 2) 14 - 20ల మాత్రమే యతివేయుట. (3) ఇందు చెప్ప బడినట్లుగా 8-14-20లలో యతిని గూర్చుట.

అంద అశ్వలలితమను వృత్తము.—

ఇనవిరమంబున న్నజభజంబులింపుగ భజంబుల్ భవములై
చనఁ జన నొప్పునశ్వలలితంబుసత్కృతులఁ జెప్పఁగా విశదమై
యనుపమవైభవోజ్జ్వల హరీ సహస్రకరదోర్విదారణచణా.
నినుఁగొనియాడధన్యుఁడుగదయ్య నీకరుణ దానంతమగుటన్

న, జ, భ, జ, భ, జ, భ, వ.

లి. వ్యా:-

అశ్వలలితము - నజభజభజభలగ—ములో య.స్థా-13 వికృతిలో 3861424

అంద పద్మనాభమను వృత్తము.—

మున్నెవ్వరున్ లేని కాలంబునన్ సృష్టి
మూలంబుగాఁ బద్మగర్భు న్సృజించెన్
మున్నీటిలోఁ బాఁపతల్పంబు పై వెన్న
మోపెం ద్రిలోకంబులుం గుక్షి నుండన్

ఎన్నంగ నీతం డనాద్యంతుఁ డంచుఁ ని
రీక్షింతు రెవ్వారి వాఁడెల్లనాఁడుఁ
నన్నేలు నా నర్కవిశ్రాంత మై పద్మ
నాభం బగుఁ సప్రతంబు ల్గగంటున్. 108

త, త, త, త, త, త, త, గగ.

ల. వ్యా:-
పద్మనాభము - 7తగణములుగగ-లు య.స్థా-13 వికృతిలో 1078373

ఇరువదినాలుగవ సంకృతిచ్ఛందంబునందు అష్టమూర్తియను వృత్తము.—

శ్రీనాథుఁ సరసిజాక్షుఁ సితసరోజాతనాభుఁ
జితనిశాటవరేణ్యుఁ
గానోదంచితరసజ్ఞుం గరిభయధ్వాంతభానుఁ
గనకవస్త్రవిలాసుఁ
జానొంద న్మనతయుక్తిన్ సగభజల్ యాంతమై కుం
జరయతిద్వయ మొప్పం
గా నిట్లిం పెసఁగఁ జెప్పెం గవిజనం బష్టమూర్తిఁ
ఘనసమాగమరీతిన్. 109

మ, న, త, స, ర, భ, జ, య.

ల. వ్యా:-
అష్టమూర్తి - మనతసరభజయ-లు య.స్థా 9-17-సంకృతిలో 3614521

అంద సరసిజమను వృత్తము—

మాళిం బిల్లంగోలాకచేత
న్నాతి యొకకరమున మణిమయలతయుఁ

బాలశ్రేణులొక్కొ్ళ్లిల వసింపఁ
బసులనొదిగి చనుపసగల ప్రభువుఁ
జాలం గొల్వంజాలినకోర్కుల్
సఫలములగునసరసిజమమరుఁ
బోలఁ బ్రహ్మవ్యాళవిరామ
స్ఫురదురుమతయసములు ననననసలున్. 110

మ, త, య, న, న, న, న, స.

లి. వ్యా:-
సరసిజము - మతయనననస-లు య.స్థా 10-18-సంకృతిలో 8387293

అంద క్రౌంచపదమను వృత్తము :-

కాంచనభూషాసంచయ మొప్పఁ
ఘనకుచభరమునఁ గవు నసియాడఁ
జంచలనేత్ర ల్వంచనతోడఁ
సముచితగతి వెనుచని తనుఁగొల్వఁ
అంచితలీల న్మించినశౌరిక్
హరిదిభపరిమితయతు లొనఁగూడఁ
ముంచి రచింపం గ్రౌంచపదం బి
మ్మొగి భమసభననముల నయులొందున్. 111

భ, మ, స, భ, న, న, న, య.

లి. వ్యా:-
ంచపదము-భమసభనననయ-లు య.స్థా 11-19-సంకృతిలో 4189879

ఇరువదియేనవ యతికృతిచ్ఛందంబునందు బంధురమను వృత్తము :-

ఋభువులు దితితనయులు సమబలులై
    యెంతయు మత్సరము ల్పెరయ్గ
రభస మలరఁ గలశనిధిఁ దఱవఁగం
    గ్రక్కున గవ్వపుఁగొండకు నీ
ప్రభు వనువుగఁ గుదురుగ నిలిచె ననం
    బంచదశాక్షరవిశ్రమమై
ప్రబ మిగులఁగ మిగులఁగ నననననభభభగల్
    బంధుర వృత్తము చెప్పఁదగున్. 112

న, న, న, న, స, భ, భ, భ, గ.

ల. వ్యా:-

బంధురము-4నగణములునభభభగ-లు-య.స్థా 16-అతికృతిలో 10089898

అంద భాస్కరవిలసితమను వృత్తము .—

గోపనికరముల నేలినవాని
    గోవృషదనుజుల నడఁచినవాని
గోపికలను భ్రమయించినవాని
    గుబ్బలు విలసన మొసఁగినవానిన్
గోపకులము వెలయించినవాని
    గొల్చెద మని బుధు లినయతిఁ బల్కన్
బ్రాపుగ భనజయభాశ్రిత నాసల్
    భాస్కర విలసిత మగు గురుయుక్తిన్. 113

భ, న, జ, య, భ, న, న, న, గ.

ల. వ్యా:-
భాస్కరవిలసితము - భనజయభననసగ-లు- య.స్థా 13- అతికృతిలో
118381311

ఇరువది ఆఱవయుత్కృతిచ్ఛందంబునందుభుజంగవిజృంభితమనువృత్తము

స్వారాజారి ప్రాతారాతీశశితపవసమనయన
సర్వదామునివందితా
గౌరీశాద్యామర్త్యస్తుత్య కమలభవజనక మధు
కైటభాసురమర్దనా
శ్రీరామాహ్వాత్స్వామీ యంచుఁ జెలఁగి మమతననలఁ
జెంద రేఫసలుఁ లగఁ
ఘోరాఘౌఘాభిద్వేషిం బేర్కొనఁగ వసుదశయతియు
గుఁ భుజంగవిజృంభితన్. 114

మ, మ, త, న, న, న, ర, స, లగ.

ల. వ్యా:-
భుజంగ విజృంభిత - మమతనననరసలగ-లు య.స్థా 9-19-ఉత్కృతిలో
22042849

అంద మంగళమహాశ్రీయను వృత్తము .——

చిత్తములఁ జూపులను జిత్తజునితంత్రిపయిఁ
జెంది గజదంతియతు లొందఁ
నృత్తములతోడఁ దరుణీమణులు గానరుచు
లింపుగను మంగళమహాశ్రీ
వృత్తములఁ బాడిరి సవృత్తకుచకుంభముల
వింతజిగి యొంతయుఁ దలిర్పఁ

మత్తిలుచు సభ్యజనసంబు లిరుచోటులఁద
సర్వఁగఁ దుదఁ గగ వెలర్పన్. 115

భ, జ, స, న, భ, జ, స, న, గగ

అ. వ్యా:-
మంగళమహశ్రీ - భజసనభజసన-గగ-లు- య.స్థా 1-17- ఉత్కృతిలో 11879865

ఇవి సమవృత్త భేదములు —

వ. మఱియు నర్ధసమవృత్తవిషమవృత్తంబు లెట్టివనిన-

అ. వ్యా:- స్పష్టము.

క. ధరనొకటియు మూఁడును నగు
చరణంబులు మఱిద్వితీయ చాతుర్థికవి
స్ఫురితాంఘ్రులుఁ దమలోనను
సరి యగునర్ధసమవృత్తచయమునఁ గృష్ణా! 117

అ. వ్యా:- 1-3 పాదములొక రీతిగను 2-4 పాదములొకరీతిగ నున్నచో అర్ధ సమవృత్తమనబడును-

గీ. ఇరగునందు స్వస్థానార్ధసమ మనంగ
ఛంద మొకటన నిట్టిలక్షణముదగుల
నమరు నట పరస్థానార్ధసమము నాఁగ
నెలమిఁ దరువాతి ఛందంబు గలయఁ గృష్ణ.

అ. వ్యా:- ఈ అర్ధసమవృత్తము రెండు విధములు 1) స్వస్థానార్ధ సమ వృత్తము అనగా ఒక ఛందసులోనే గణభేదములు గలిగిఉండును. ఛందో భేదములేనందున అక్షరసంఖ్య పాదములలో సమానముగా ఉండును. 2) పరస్థానార్ధ సమవృత్తము-ఇందు ఛందస్సులు వేరుగానుండును.

కావున గణభేదముతోఁబాటుగ అక్షరసంఖ్యయు మారును. ఇందు ప్రాయికముగా వరుస ఛందములే ప్రయోగింపబడుట యుక్తము.

పర శబ్దము-ఇతరమనునర్థమును కాక-అవ్యహిత పర్వతమునే సూచించదని సంప్రదాయము వలన తెలియుచున్నది.

సీ. విషమ వృత్తంబులు వెలయు పాదంబుల
గణములు వేర్వేఱుగా నొనర్ప
నవియు స్వస్థానంబు నటపరస్థానంబు
సర్వపరస్థానసంజ్ఞికంబు
నొక్క ఛందంబున నొగిఁ గొని పాదముల్
వేఱైన స్వస్థానవిషమ మయ్యె
నొకపాద మొక్కట నున్నపాదంబులు
క్రిందటిచందంబునందు నైన
తే. మీఁది చందంబునందైన మెఱయఁ జెప్ప
నవి పరస్థానవిషమవృత్తాహ్వయములు
వెండి సర్వపరస్థానవిషమమునకు
నన్నియుఁ జెప్ప ఛందంబు లబ్జనాభ. 119

అ. వ్యా:- విషమవృత్తములు- ఇవి మూడు విధములు. 1) స్వస్థానవిషమ వృత్తము. ఒకే ఛందమునగల భిన్నగణములు గలిగియున్న 2వృత్తముల లక్షణములతో పాదములను గూర్చవలెను.

2) పరస్థాన విషమవృత్తము— ఇందు ఒక పాదము ఒక ఛందస్సు లోను మిగిలిన 3పాదములు పూర్వ పరఛందస్సులలో నొకదాని యందలివి అగును.

3) నాల్గుపాదములు నాల్గువరుస ఛందస్సులలోనివి గైకొన్నచో సర్వపరస్థాన విషమవృత్తములగును.

స్వస్థానార్థసమవృత్తములలో నారీప్లుతమను వృత్తము —

క్షీరోదస్వన్మధ్యగేహా మహాగా
పారంబు నుద్యత్తతజ ల్గగంబుఁ
బూరింపంగాఁ బాదముల్ రెంట రెంటఁ
నారీప్లుతం బయ్యె ననంతమూర్తీ! 120

లి. వ్యా:- నారీప్లుతము - ఇది స్వస్థానార్థ సమవృత్తము. 1-3 పాదములలో 'మతతగగ'లు యతి స్థా 7
2-4 పాదములలో 'తజజగగ'-లు య.స్థా 8. త్రిష్టుప్ఛందము

పరస్థానార్థసమవృత్తంబులలో మనోహరమను వృత్తము.—

త్ర్యంబరాజ రమేశ తజావము లు
ద్ధుర మైనన కారచతుష్కముతోఁ
గూరంగ సగంబులు గూడి మనో
హరవృత్తము చెల్వగు నద్రిధరా! 121

లి. వ్యా:-
మనోహరము. 1-3పా.లలో 'తతజలగ'-ములు య-స్థా8, 2-4పా.లలో 4 సగణములు య.స్థా. 9. త్రిష్టుప్ఛందము.

స్వస్థాన విషమవృత్తంబులందు అంగశాస్త్రమను వృత్తము.—

భూరిభమంబుల్ పొందు సగం బిం
పారఁగ నర్థంబై యుటసాముఁ

శౌరీ విన్యసజంబు గాంతమై
యారూఢం బగు నంగజాస్త్రమున్. 122

ల. వ్యా:– అంగజాస్త్రము 1-2పా.లలో 'భగనగ'లు య.స్థా. 6. 3-4 పాదములలో 'మసజగ'లు. య।స్థా-6. ఇది స్వస్థాన విషమవృత్తము. ఇందు పంక్తిచ్ఛందము గైకొనబడినది.

అంద వరాంగియను వృత్తము.—

సరిత్పరాబ్జా జతజల్ గగల్ బం
ధురం బగుఁ రెంట జతుర్థకాంఘ్రిఁ
గారాముతోఁ దాజగగల్ వరాంగిఁ
హారార్చితా మూఁడవయంఘ్రి నొందున్. 123

ల. వ్యా:-
వరాంగి - 1-2-4 పాదములలో 'జతజగగ'-లు య.స్థా-8.3వపా.లో 'తతజగగ-'లు. య.స్థా -7 ఇది త్రిష్టుప్పు అనెడి 11 ఛందము.

అంద నదీప్రఘోషయను వృత్తము.

నాగతల్పా మొదల్నాల్గు రేఫంబులుఁ
జగన్నివాసా జతజంబు రేఫయుఁ
దగంగ నమ్మూఁడు పదంబులందు జా
తిగాఁ బ్రవర్తించు నదీ ప్రఘోషకుఁ 124

ల. వ్యా:-
నదీప్రఘోషము - 1వపాదమున 4రగణములు-య.స్థా 7.
2-3-4పాదములలో 'జతజర'లు- " 8. జగతి అను 12వ ఛందము.

పరస్థాన విషమ వృత్తంబులందు శ్రీరమణమను వృత్తము —

ధాత్రి భనంబుల్ తత్సగ మాదిన్
భ్రాతయుగాగణపద్ధతి మూఁటన్
గోత్రధరా యిటు గూర్పఁ బదంబుల్
చిత్రగతిం జను శ్రీరమణంబుల్ 125

ల. వ్యా:-
శ్రీరమణము - 1వపా-లో 'భమసగ'లు యతిస్థా - 6. పంక్తి ఛందము.
2-3-4 పాదములో 'భభభగగ'లు యతిస్థా-7-త్రిష్టుప్ఛందము

అంద రథగమన మనోహరమను వృత్తము.

రథగమన మనోహరంబు రెండవ ప్రాప్తిన్
ప్రథితం బగుఁ సజజంబు రప్రయుక్తయంబుఁ
ప్రథమపదమునందుఁ బైనగంబునందున్
గథితననరజంబు గద్వయంబుఁ గృష్ణా! 126

ల. వ్యా:- రథగమనమనోహరము. 1-3-4-పా.లలో 'ననరజగగ'-
యతిస్థా-9 శక్వరీఛందము.
2పా॥లో 'సజజరయ'—లు. య.స్థా 10 అతిశక్వరీ

సర్వపరస్థానవిషమవృత్తములందు వీణారచనమను వృత్తము.—

వీణారచనం బయ్యెఁ భువిన్ తయసాగల్
బాణప్రహరా తజనభభవ్యగగంబుల్
చాణూరహరా తజసభస ప్రకటయతిన్
వేణుధర భనసభసవిశ్రుత మగుచున్. 127

ల. వ్యా:— వీణారచనము —

1 పా- 'తయననగ'-లు యతి.స్థా - 9 అతిజగతీఛందము-
2 " తజనభగగ-లు " 10 శక్వరి

3 " 'తజవభవ'-లు " 10 అతిశక్వరి
4 " 'భవన భన'-లు " 10 ఇదియు అతిశక్వరియె

119లో చెప్పిన లక్షణముననుసరించి ఇందలి నాల్గవ పాదము 16 అక్షరములుగల 'అష్టి'ఛందములో నుండవలెను. లాక్షణిక గ్రంథకర్తలు రెండు విధములుగను చెప్పినట్లు కన్పడును.

ఇత్తెఱంగు గాక సమవృత్తంబులలో పంచపాది యను వృత్తము.

క. పాదచతుర్వృత్తంబున
నాదరమునఁ బంచపాది యనుసమవృత్తం
బైదవపదంబు గలిగిన
మాదయితా కృతులయందు మహనీయ మగున్. 128

వ్యా:- సమవృత్తములలో 5వ పాదమునుగూడ గూర్చినచో పంచపాది అగును.

ఉ. శ్రీసతిఁ జేరురంబున ధరించినభోగి చతుర్ముఖుండు నా
భీసరసీరుహంబునకు బిడ్డఁడుగా విలసిల్లు మేటి కై
లాసనగాలయుండు జడలన్ సవరించినయేటిపుట్టినిల్
భాసురపాదపద్మ మగుబల్లిదుఁ డివ్విభుఁ డంచు నన్నుతుల్
సేసిరి సన్మునీంద్రు లనఁ జెన్నగువృత్తము పంచపాదియై 129

వ్యా:- పంచపాదికిది ఉదాహరణము. ఉత్పలమాలలో గూర్చబడినది.

క. పరఁగఁగ నిఱువదియాఱ
క్షరములకును నధిక మగుచుఁ జరణంబుల ను
ద్ధురమాలావృత్తంబులు
జరగు లయగ్రాహి మొదలు జలరుహనాభా! 130

ల. వ్యా:- 26 అక్షరములకంటె అధికముగా అక్షరములు గలిగిన పాదములు గల పద్యములు ఉద్ధురమాలా వృత్తములనబడును. అందు లయగ్రాహి మొదటిది.

ఏకోనచత్వారింశ న్మాత్రాగర్భితంబుఁ ద్రింశదక్షరంబు నైన లయగ్రాహి —

ఎందు నిల దేజనులకుం దల్పరానితప
మందికొని చేసిరొకొ నందుఁడు యశోదా
సుందరియుఁ బూర్ణనిధిఁ బొందిరి కడుందొరసి
పొందగునుముప్పుత్రి నందనునిగా శ్రీ
మందిరుని నంచు నిటు లందముగఁ బ్రాసములు
గ్రందుకొని చెప్పమునిబృందము లయగ్రా
హిం దనర నబ్జజసలుం దగ నకారమును
బొంద నిరుచోట్లని బిఱంద భయ లొందన్. 131

ల. వ్యా:- లయగ్రాహి-'భజసనభజసనభయ-'లు 10 గణములు (10×3 =)30 అక్షరములు.

ఇందిమాత్రలు 39. అనగా 'భజసభజసభ' అను గణములలో ఒక్కొక్క మాత్ర చొప్పున 7 యగణమున 2 మాత్రలు పెరిగి అక్షర సంఖ్య కంటె మాత్రా సంఖ్య 9 పెరిగినది. ఇందు యతినియమములేదు. 2, 10, 18, 26, సాధనములలో ప్రాసము గూర్పవలెను.

ఏకోనచత్వారింశన్మాత్రాగర్భితపాదంబును చతుస్త్రింశదక్షరంబు నయన లయవిభాతి—

వడయరె తనూభవులఁ బడయుదురు గాక పెర
పడఁతులును భర్తలను బడసిరె తలంపన్
బుడమి నలనందుఁడును బడఁతుక యశోదయును
గడుపున జగత్త్రియము నిడికొనినపుత్రున్
బడసిరఁట యంచు వెసఁ గడరునసనత్రివృతి
గడనసగముల్ పొసఁగ నిడ లయవిభాతిన్
నొడువుదురు సత్కవు లెపుడును విరితేనియలు
వడియు పగిదిన్ రసము కడలుకొనుచుండన్.132

ల. వ్యా:- లయవిభాతి 'నసన నసన నసన నసగ-'లు (11×3=33+1=)34 అక్షరములు. నసన త్రికృతి='నసనగణముల మూడావృతులు. ఇందు మాత్రలు 39. నాల్గునగణములలో 4- గురువులో 1=5మాత్రలు అక్షరసంఖ్య కంటె పెరిగినవి. 2, 11, 20, 29 స్థానములలో ప్రాసను కూర్చవలెను. యతి నియమములేదు.

ఏకోనచత్వారింశన్మాత్రా గర్భితపాదంబులు సప్తత్రింశదక్షరంబు నయన లయహారియను వృత్తము.

చదువులును గిదువులను జదువ ధన మొదవు నని
మదిఁ దలఁపవలదు మును చదివిరె ధరిత్రిన్
నదమలినహృదయుఁ డనఁ బొదలుదితిసుతసుతుఁడు
మొదలఁ బలికినపలుకు జదువఁగ ముకుందుం
డద నెఱిఁగి కదిసెఁ గద! చదివినభృగువుకొడుకు
చదువుతుది నొకపనికి నొదవెనె యటంచున్

వదునొకఁడు నగణములు గదిసి నగమైనయ భువి
విదితముగ బుధులు పలుకుదురు లయహారిన్.133

ఆ. వ్యా:- లయహారి - 11 నగణములు+నగ-లు (12×3=36+1=).
37 అక్షరములు. ఇందును 39 మాత్రలు నగణములో 1 గురువులో 1
మాత్రలు అక్షర సంఖ్య కంటె పెరిగి 39 మాత్రలు. యతినియమములేదు
2, 12, 22, 32, స్థానములలో ప్రాసమును పాటింపవలెను.

"ద్విచత్వారింశన్మాత్రా గర్భిత పాదంబునుజతుస్త్రింశ దక్షరంబునయిన
త్రిభంగి-11. త్రిభంగియను వృత్తము....

ననన నననన లును భమనగలును
దనరి నటింపఁ గణంబుల్ నలువంకల్ బెంపుదొలంకన్
మునుకొని నఖముఖమున వెడఁగదలుపఁ
జనుఁ గడునొప్పగువీణల్ నెరజాణల్ వేలుపుగాణల్
వనరుహ జనితుని తనయులు మొదలుగ
ఘనమతులాదటతోడన్ శ్రుతిగూడన్ వెన్నునిఁబాడన్
వినఁగలిగిన నదిజననము ఫలమని
మునిజను లిందు శుభాంగుల్ దగుభంగిన్ జెప్పఁ
త్రిభంగిన్ 134

ఆ. వ్యా:- త్రిభంగి- '6 నగణములు+2నగణములు+భమనగ-లు
(11×3+33+1)34 అక్షరములు. ఇందు 42మాత్రలు. 3 నగణము
లలో 3, భగణమున 1, మగణమున 3, గురువులో1, 8 మాత్రలు అక్షర
సంఖ్యకంటె పెరిగి 42 మాత్రలైనవి. యతినియమములేదు. 2, 10, 18,
స్థానములలో ప్రాసము గూర్చవలెను.

అంద అనియతాక్షరంబైన దండకము.—

సిరి నేలురసికుండు శ్రీవత్సవక్షుండు నీరేరుహాక్షుండునిత్యా
సదృక్షుండు త్రైలోక్యసంరక్షణోపాయదక్షుండు మాపాలి
దేవుండు ధీరుం డుదారం డితం డిచ్చు మాయిచ్చకు న్వచ్చు
సౌఖ్యమ్ము లంచు న్మదిం గోరి పెద్దల్ సకారంబుతో సంగ
తంబై నహం బాది నొండెన్ దకారాదిగా నైన; లో నెల్ల
చోటన్ దకారంబులం బెల్లు చెందన్ గకారావసానంబు నై
దండకాకార మేపారఁ గీర్తింతు రెల్ల ప్పుడున్. 135

ల. వ్యా:- దండకము- ఇందు ససహ(=గల)లతోగాని- తగణముతోగాని ప్రారంభించి మధ్యలో తగణంబుల నుంచి-చివర గురువుతో పూర్తిచేయ నగును. ప్రకృత దండకోదాహరణమున 'ససహ'లతో ప్రారంభమైనది. 'సిరినేలు రసికుండు' అను పదములను విడిచి 'శ్రీవత్సవక్షుండు'తో ప్రారంభమైనచో రెండవ లక్షణమునకుదాహరణముగా గలదు.

గద్యము. ఇది శ్రీవాణీవరప్రసాదలబ్ధవాగ్విభవతిక్కనామాత్య తనుసంభవ సుకవిజనవిధేయ అనంతయనామధేయప్రణీతం బైనఛందోదర్పణంబునందు నుభయభాషానురూపంబు లగు గద్యపద్యంబులవిధంబును షడ్వింశతిచ్ఛందోనామంబులును, తదుద్భవంబు లగుసమవృత్తంబులును, వృత్తమిశ్రంబు లగు నర్ధసమవిషమవృత్తంబులును, ఛందోఽతిరిక్తంబు లగుమా లావృత్తంబులును, తద్భేదం బగుదండకంబు నన్నది ద్వితీయాశ్వాసము.

—★—

శ్రీ ర స్తు

# ఛందోదర్పణము

## తృతీయాశ్వాసము

శ్రీమదనంతశయన భవ
భీమదహన నిఖిలహరణభీషణవక్షా
సామజభీతి నివారణ
కామజనక శిష్టలోకకామితవరదా ॥ 1

కందములు

క. నలగగభజసలు కందం
బుల మూఁడును నైదు షష్ఠముల నలజలు బే
సుల జగణరహిత మంత్యగ
మలఘుపదత్రిగణవిరతి యర్ధముల హరీ! 2

లి. వ్యా:- ఇందు నల-గగ-భ-జ-స-అను చతుర్మాత్రా గణములుండును. 1-3పాదములలో మూడేసి గణములు, 2-4 పాదములలో ఐదేసి గణము లుండును. రెండవ—నాల్గవపాదములలో 3వగణము జగణముతేక నగణము ఉండవలెను, బేసి గణములలో జగణముండరాదు. (ఈ నియమమునకు పూర్వార్ధమంతయు కలిసి ఎనిమిది గణములుగా పరిగణింపవలెను.) 2-4 పాదముల చివర గురువుతో పూర్తిగావలెను. (అనగా నగణముగాని-గగము-కాని చివరి గణముగా ఉండవలెను.) రెండు నాలుగు, పాదములలో నాల్గవగణము మొదటి అక్షరము యతిస్థానము. ఆపాదముల మొదటిఅక్షరముతోనే యతిమైత్రి పాటింపవలెను. ప్రథమ పాదమున యతిస్థాన నియమము లేదు. ఈ లక్షణ పద్యమే ఉదాహరణము.

గీ. కంద మరయ నార్యాగీతికడగణంబు
నపరవష్ఠంబు గురులఘు లై ననార్య
నలఘు లాఱింట గిరిశరస్థలుల నున్న
నగు ద్వితీయ ప్రథానలఘ్వాదియతులు. 3

అ. వ్యా:-

1) కందమునే సంస్కృతమున 'ఆర్యాగీతి' అందురు. అనగా ఈ రెంటికి లక్షణము సమానము. (యతి ప్రాసనియమములలో మాత్రము భేదముండును)

2) కందముయొక్క 2-4పాదముల అంత్యగణము కేవలము గురువు మాత్రమై.ఉత్తరార్థమున (4వపాదమున) ఆరవ (మూఁడవ)గణము కేవలము ఒక్కలఘువు మాత్రమై ఒప్పినచో 'ఆర్య'యగును. ఇందు 6వ గణమున లఘువైనచో ఆరవగణము మొదటి లఘువు తరువాత, ఏడవ గణమున లఘువైనచో 6వగణము తరువాత, ఉత్తరార్థమున 5గణమున లఘువైనచో 4వగణము తరువాత, యతిని గూర్చవలెను. ఉత్తరార్థ ద్వితీయ చరణమున 6వగణము కేవలము ఒక్క లఘువు మాత్రమే గావలెను. ఇట్లు సంస్కృత లక్షణము చెప్పబడినది. ఈ అర్థము సంపూర్ణముగ ఈ పద్యమున గలుగుటలేదు.

ఈ చెప్పిన యతినియమంబులు సంస్కృతాదులకయ్యె. మఱియుఁ దెలుఁగునఁ కెట్లనిన:-

క. వడియగు నార్యకు రెండవ
యడుగునఁ ద్రిగణంబుమీఁద సంధ్రకవిశకుల్
గడపటిపాదమునకు వడి
యడరును ద్విగణయుతలఘువు కవ్వాలి-చోటన్. 4

ల. వ్యా:- ఆర్యకు-రెండవ పాదమున మూడవగణము దాటిన తరువాత యతి స్థానమగును.

నాల్గవ పాదమున (మూడవగణము ఒక్క లఘువు మాత్రమే గావున) రెండు గణముల లఘువు తరువాత యతిస్థానమగును. ఇది స్పష్టార్థము చెప్పబడినది.

ఆ.వె. సరవిఁ బథ్య విపుల చపలార్య ముఖ జఘ
నాఖ్యచపల లనఁగ నార్య లైదు
నొనర గీతి యనఁగ నుపగీతి యుద్గీతి
యార్యపేరిగీతి యనఁగ నాల్గు. 5

ల. వ్యా:- ఆర్యలు-ఐదు విధములు. పథ్యార్య-విపులార్య-చపలార్య-ముఖ చపలార్య-జఘన చపలార్య-(ఈ చివరి రెండు చపలార్యలోని అవాంతర భేదములే అనుట యుక్తము) గీతి-ఉపగీతి-ఉద్గీతి-ఆర్యాగీతి-అని గీతులు నాల్గు.

పథ్యార్య

క. బేసులు త్రిగణయుతములై
యాసమపాదములఁ బొరసి యార్య యనఁ గడుఁ
భాసిల్లుఁ బథ్య యనఁగా
వాసవముఖసకలదివిజవర్గప్రణుతా! 6

ల. వ్యా:-

1-3 పాదములలో మూడుగణములతో పదవిచ్ఛేదము గలిగి 2-4 పాదములలో మిగిలిన ఆర్యాలక్షణములున్నచో పథ్యార్యయగును. ఇందు దాహృతము కందమే. అనంతుడు పథ్యార్యనే ఉదహరించి యుండునని దాని స్వరూపమిట్లుండునని శ్రీగిడుగు వెంకట సీతాపతిగారూహించి ఉదాహరించినారు. వారిసవరణలు పద్యార్యా లక్షణమునకు సరిపడి యుండును.

ఆపద్యమిది (7వగణము మొదటి వర్ణము యతి స్థానమగును)
"శేషలు త్రిగణయుతములై; యానమపాదములఁ బొరసి-యార్యయనఁజా
ణాసిల్లు పద్యయనఁగా; వాస్తవము ఇదివిజ-వర్గనుతా!"

విపులార్య

క. ప్రకటసమపాదముల నిలు
వక శబ్దమునవలఁ జొచ్చి వచ్చె ననంద
కృ-క విపులార్య యగును సే
వకజనమందార ధీర వనజదళాక్షా! 7

తా. వ్యా:- సమపాదములలో పదవిచ్ఛేదము కలుగకుండగా పూర్వపాదాంతము నందలి పదముత్తర పాదమునగూడ వ్యాపించినచో విపులార్య యగును. (ఇందుసమ పాదములనుట అసంగతము.)

సంస్కృతమున 2-3 పాదముల మధ్యలో విరామముండి తీరవలెను! తెలుగున ఆ నియమము లేనందున అన్ని పాదములలో అని చెప్పుట యుక్తము. లక్ష్యమట్లేయున్నది. ఇదిగూడ అనంతుని ఛందస్సులో కందముగానే గలదు. శ్రీగిడిగు వారిచే సవరింపబడిన రూపమిది.

"ప్రకట సమపాదములనిలు; వకశబ్దమునవలఁజొచ్చివచ్చినఁద
కృ-క; విపులార్యయగుసే; వకజనమందార-వనజాక్షా-" ఇది ఆర్యా లక్ష్యమై ప్రకృతోదాహృత పద్ధతిగూడ నున్నందున 'విపులార్య'యగుచున్నది. తెనుగున పాదవిచ్ఛేదనియమము లేకున్నను పదవ్యాప్తి కావలెనను నియమము విపులార్యయగుటకు హేతువుగా పరిగణింపనగును.

చపలార్య

క. వసుపను ద్వితీయ మంత్యము
స్ఫురణ స్మధ్యగజకారములను దగఁ రెం

డరయుఁగఁ దనర్చు నేనిన్
సరవి నదియ హారి మురారి చపలార్య యగున్. 8

అ. వ్యా:- రెండవగణము, చివరిగణము(అనగా జగణ యోగ్యత గలిగిన వానిలో చివరిది అని వ్యాఖ్యానింపనగును. సంస్కృతమున 'ద్వితీయతుర్యే' అని గలదు. అనగా 2-4 గణములు. అని అర్థము. జగణ యోగ్యత రెండవపాదమున మొదటి గణము మాత్రమే) జగణములున్నచో చపలార్యయగును. ఇందు పూర్వార్థమున షష్ఠగణముగూడ జగణమై యున్నది. సంస్కృతమునను ఈరీతిగనే కన్పడుచున్నది. కాని ఆరవ గణము గూడ జగణమె కావలెనను నియతి లక్షణములో కన్పడుటలేదు. ఇదియు అనంతునిదికందమే! శ్రీగిడుగువారి పద్యము—

"వరుసను ద్వితీయ మంత్యము-స్ఫురద్గ మాద్యగ జకారములు దగరెఁ
డరయగఁ దనర్చునేనిన్ - హారీము రారిచపలార్యయగున్"

మఖచపలార్య

క. చపలాగణప్రకారం
బపారకారుణ్యసాగరా ప్రథమార్థం
బపరం బగుచున్నది ముఖ
చపలార్య యనంగఁ జనును జక్కఁగఁ గృతులన్. 9

ల. వ్యా:- పూర్వార్థము చపలాలక్షణములతో నున్నచో ముఖచపలార్య- అనంతునిదికందమే"

శ్రీగిడుగువారి పద్యము -

"చపలాగణప్రకారం - బపార కారుణ్యసాగ రాప్రథమా
ర్థపరంబగుచున్నది ముఖ-చపలార్యయనంగఁజనుఁగృతులన్"

ఇది లక్షణయుక్తమై యున్నది.

జఘనచపలార్య

క. మొదలిసగము చపలార్య
స్పదగణలక్షణము సొరక చరమార్ధం బం
దుదితప్రకారరేఖన్
గదాధరా చనుఁ గృతుల జఘనచపలార్యన్. 10

లి. వ్యా:- ఉత్తరార్థము మాత్రము చపలాలక్షణములతోనున్నచో జఘన చపలార్య.

శ్రీగిడుగువారి పద్యము

"మొదలిసగము చపలార్యా-స్పదగణ లక్షణము సొరక-చరమార్ధం
బుదిత ప్రకారరేఖన్. గదాధరా చనుజఘన చపలన్"

ఇది లక్షణ యుక్తమై యున్నది.

గీతి

క, లసదార్య మొదలిసగమున
నెసఁగఁగ రెండరలుఁ జెప్పిరే నదియే గీ
తిసమాహ్వాయ మగుఁ గృతులన్
వసుధాధం కృష్ణ యాదవస్వామి యనన్. 11

లి. వ్యా:- ఆర్యాపూర్వార్ధ లక్షణములతో ఉత్తరార్థము గూడ చెప్పినచో గీతియగును. షష్ఠగణము 'జ' లేక 'నల'యగుట నాల్గవపాదమున గూడ జరుగవలెనని తాత్పర్యము.

శ్రీగిడుగువారి పద్యము:-

"లసదార్య మొదలిసగమున-, నెసఁగఁగ రెండరలు చెప్పి రేనదిగీ
తిసమాహ్వాయ మగు గృతులన్, వసుధాధరకృష్ణ యాదవస్వామీ"

ఇది యుక్తమైన లక్ష్యము.

ఉపగీతి

క. ధర నార్యమీఁదిసగమున
నిరుసగమున నట్లు చెప్పి రేని యదియ దాఁ
బరఁగు నుపగీతి యనఁగా
సరసిజదళనేత్ర కృష్ణశార్ఙ్గధర హరీ ! 12

అ. వ్యాః- ఆర్యయొక్క ఉత్తరార్థ లక్షణములతో పూర్వార్థమునుగూడ చెప్పనచో ఉపగీతి.

శ్రీగిడుగువారి పద్యము

"ధరనార్యమీఁది సగమున-, నిరుసగమును జెప్పరేనది దాఁ
బరగును పగీతియనఁగా। సరసిజదళనేత్ర-శార్ఙ్గధరా!"

ఇది యుక్తమైన లక్ష్యము.

ఉద్గీతి

క. విదితార్యచరమదళముౕ
మొదలి సగము చేసి యందు మొదలింటిసగం
బది యపరార్థముఁ జేసినఁ
బొదు వగు నుద్గీతి భుజగభుగ్వరగమనా! 13

అ. వ్యాః- ఆర్యాపూర్వార్థ లక్షణములతో ఉత్తరార్థమును; ఉత్తరార్థ లక్షణములతో పూర్వార్థమును గూర్చినచో ఉద్గీతియగును.

శ్రీగిడుగువారి పద్యము

"విదితార్యచరమదళమున్-, మొదలినగముచేసి-మొదలినగం
బది యపరార్థము జేసినఁ, బొదుపగు నుద్గీతి భుజగ-భుగ్గమనా!"

ఇది చక్కని లక్ష్యము. (ఈ పాఠములు శ్రీగిడుగువారు చూసిన వరవస్తువారి ప్రతిలో ఒకటి రెండుచోటల తప్ప ఈరీతిగానే ఉన్నవని వారి యుపోద్ఘాతములో తెలిపియున్నారు. కావున) వీనిని గ్రహించుట యుక్తమని తోచును.

ఆర్యాగీతి

క. కందములకుఁ గలనియమము
లం దేమియుఁ గడమ వడక యడరిన నది యిం
పొందఁగ నార్యాగీతి య
నం దగు నిట్లురగభూషణప్రణుతగుణా! 14

ఆ వ్యా:- కందలక్షణములతో నున్నచో ఆర్యా గీతియనబడును. ప్రాకృతమున స్కంధకము, ఇదియే సంస్కృతమున ఆర్యాగీతి, తెనుగున కందము అని వ్యవహారములోనికి వచ్చినది. వృత్తరత్నాకర నారాయణీయ వ్యాఖ్యలో "అన్తి మస్తుగణోద్వి గురురేవ" అనుట ప్రామాదికము-నరిగాదు. అన్తమున గురువుండుటయే నియమము గావున సగణమైనను వాత వచ్చును.

సమ విషమగీతులు

క. అమర మతిగీతులందు వి
షమగీతులు మూఁడు రెండు సమగీతులు నై
సమము లగు నవకలిప్రా
సముల యతుల విషమములఁ బొసఁగు బ్రావళ్లున్. 15

ఒ. వ్యా:- విషమగీతులు మూడు. సమగీతులు రెండు. విషమగీతులలో యతులు ప్రాసములు గూర్చవలెను. సమగీతులలో యతులనుగాని-ప్రాస యతులనుగాని గూర్చవలెను.

విమగీతులందు ఎత్తుగీతి :—

ఆదిప్రాసంబు మారియు
నాదిత్యయుగము నగుచు
నీదెసయతుల నెత్తు
గీదియ నెగడుఁ గృష్ణ. 16

ల. వ్యా:- 1 ఇంద్రగణము-2 సూర్య గణములు-2వ అక్షరమున ప్రాసము గూర్చబడెను. 3వగణము మొదటి అక్షరము యతిస్థానము, ఇది ఎత్తుగీతి. (నల-నగ-సల-భ-ర-త-లింద్ర గణములు. న-గల—నేక-హ సూర్య గణములు.)

పవడగీతి :—

పవడగీతియందుఁ బ్రాసంబు విలిచి మూఁ
డవగణంబుమీఁద నమరు విరతి
రవులు మువ్వురును బురందరు లిద్దఱు
నవుల నేగు రినులు నర్థములకు. 17

ల. వ్యా:- సూర్యగణములు 3-ఇంద్రగణము లు 2-ఇది ప్రథమపాదము. 5సూర్యగణములు రెండవపాదము. ప్రాసనియమున్నది. రెండు పాదములయందు నాల్గవ గణము మొదటివర్ణము యతిస్థానము.

ఇదియె ప్రాసనియమము వీడిన ఆటవెలది. కానిఆటవెలదిలో ప్రాస మతియు గూర్చవచ్చును. ఇందట్లు కాదు.

మేలనగీతి :—

నగణమొండె హగణమొండె నగణహగణయుగము
తగిలియుండె నప్తసంఖ్య తత్పదంబు లమరఁ

దగఁ జతుర్థగణముపై సుదాత్తవిశ్రమంబు
నిగుడు మేలనాఖ్య గీతి నెరయుఁబ్రాస మొదవి. 18

ల. వ్యా:- వ-హ— గణములతో ఏడు గణములను గూర్చవలెను. ప్రాస నియమమున్నది. 5వగణము మొదటి వర్ణము యతి స్థానము. ఇది మేలన గీతి.

సమగీతులందు ఆటవెలఁది :—

ఇనులు మగుడు పాడ నిద్ద ఱింద్రులు మృదం
గములు దాల్ప వంశకాహళాదు
లేగుఱర్కు లూఁద నిరుమేళగతి నాట
వెలఁది యొప్పుచుండు విష్ణునభల. 19

ల. వ్యా:- 3 సూర్యగణములు 2 ఇంద్రగణములు- ప్రథమపాదము. 5 సూర్యగణములు రెండవ పాదము ఇట్లే ఉత్తరార్థము. 4వగణము మొదటి వర్ణము యతిస్థానము. ఇది ఆటవెలది. ప్రాసనియమములేదు.

తేటగీతి :—

ఒక్కఁ డర్కుఁ డిద్దఱుజిష్ణు లొనర మఱియు
నిద్ద ఱర్కు లిచ్చొప్పున నేగురేసి
నాల్గువంకలఁ గదిసి వర్ణన మొనర్పఁ
తేటగీతి విష్ణుని వేశ్మఁ దేటపఱుచు. 20

ల. వ్యా:- 1 సూర్యగణము-2 ఇంద్రగణములు-2 సూర్యగణములు. 4వ గణము మొదటివర్ణము యతిస్థానము. ఇట్లు నాల్గు పాదములుండును. ఇది తేట గీతి. ప్రాసనియమములేదు.

క. పెనఁగి గణత్రియతములై
నొనరఁగ వడియొండెఁ బ్రాసమొండెను నిలుపన్
జను నాటవెలఁది యందును
ననవొందిన తేటగీతియందు ముకుందా ! 21

ల. వ్యా:— నాల్గవ గణము మొదటి వర్ణము యతి స్థానముగుట—అచ్చట యతివిగాని తదనంతర వర్ణమున ప్రాసయతివిగాని కూర్చినచో-ఆట వెలది-తేటగీతిలకు చాలును....

మఱియు సీసంబులు :—

క. నలనగసలభరతలలో
పల నాఱును మీఁద రెండుఁ బద్మాప్తగణం
బులఁ దగి నాలుగుపదములఁ
జెలు వగు నొకగీతితోడ సీసముకృష్ణా ! 22

ల. వ్యా:- 6 ఇంద్ర గణములు—2సూర్యగణములు-ఇట్లు నాల్గు పాదము లుండును. చివర ఆటవెలది-తేటగీతులలో ఒకటి గూర్చవలెను. ఇది సీస మునకు లక్షణము (ఇందుమొదటి నాల్గు ఇంద్రగణములు-ఒకపాదము గాను—2 ఇంద్రగణములు-రెండు సూర్యగణములు వేరొక పాదముగాను మొత్తము 8పాదములు సీసమునకున్నట్లుగా భావించాలి. యతి ప్రాసము లను గూడ అట్లె కూర్చుట సంప్రదాయము).

క. సీసము రెండుగణంబులఁ
బ్రాసం బేసియును మఱి విరామంబైనన్
భాసిల్లుఁ బృథివిమీఁదన్
జేసిననియమములఁ బ్రాససీపాదు లజా. 23

లం. వ్యా:- సీసమున మూడవగణము మొదటి వర్ణము యతిస్థానము. ప్రాస యతి నైనను గూర్చవచ్చును. (ఇందు సీసమునకు ముందు చెప్పిన సాంప్రదాయిక విభాగము ననుసరించి మూడవ గణము యొక్క ప్రథమవర్ణము యతిస్థానమనుట యుక్తము. కానిచో అన్వయింపదు.) పై చెప్పఁబోవు నియమములతో ప్రాససీసాదులు ఏర్పడును.

సీ. వృత్తంబులకుఁబోలె వెలయు నాల్గడుగునఁ
ప్రాసముల్నిల్పి విరతులు నునుపఁ
ప్రాససీసము లగుఁ, బశ్చిమార్ధములట్ల
భాసిల్ల నక్కలిప్రాససీస
మగు, మున్నగైకొన్న యతిపాదమందెల్ల
నడరిన వడిసీస మనఁగఁ బరఁగు,
నర్ధమర్ధమునకు యతులు వేఱైచనఁ
జెప్ప నక్కలివడి సీసమయ్యె.

గీ. నవకలికి నిట్లు ప్రాసంబు లవతరిల్లు,
యతులు ప్రాసంబు లిష్టసంగతుల నడవ
నదియ సమసీస, ముత్సాహ తుదనుగీది
పరఁగ విషమసీసం బగుఁ బద్మనాభ ! 24

లం. వ్యా:- వృత్తములలోవలె నాల్గు పాదములందు ప్రాసములనుగూర్చి యతులను గూర్చినచో ప్రాససీసము అనబడును (1) ఇందుగీతులలో గూడ 1-3 పాదములయందు ప్రాసములను గూర్చుట కనబడుచున్నది. కాని వృత్తశబ్దముచే నాల్గుపాదములలోనున్నచో సరిపడునని తోచును. కాని షట్పదలుగూడ వృత్తములే అయినందున అట్లు భావించు గీతులలో గూడ ప్రాసములను పాటించుటయె యుక్తమని తోచును.

పాదమును రెండుభాగములుగా జేసి రెండు భాగములందు (8 పాదములందు) ప్రాసమును (గీతులలో 2-4 పాదములను గూడ) గూర్చి నచో అక్కిలి ప్రాససీసము (2)

మొదటి అరంభించిన యతినే పాదమునగ మిగిలిన మూడు స్థానములయందు గూర్చినచో వడిసీసమనబడును (3).

పాదమునగల రెండు భాగములలో ఏ భాగమున కాభాగమే వడివి మాత్రమే గూర్చినచో అక్కిలివడి సీసమగును. (4) ప్రాసయతులను మాత్రమేవాడినచో అవకలి ప్రాససీసమగును 5). యతులను, ప్రాస లను (=ప్రాసయతులను) ఇష్టము వచ్చినట్లుగూర్చినచో సమసీస మగును (6)ఉత్సాహవృత్తము చివరగీతివి గూర్చినచో విషమసీసమగును(7)

గీ. అగు సమప్రాససీస మాఅడుగులందు,
నాలుగింట వృత్తప్రాసనామసీస,
మన్ని చోటులఁ బ్రాసంబు నందెనేని
సర్వతః ప్రాససీసంబు జలజనాభ ! 25

ట. వ్యా:- సమ ప్రాససీసమునకు ఆఱుపాదములందు (అనగా గీతిలోవి రెండుపాదములు కలిపి (8) వృత్తప్రాససీసమునకు నాలుగు పాదము లందు (9) ప్రాసమును గూర్చవలెను. అన్ని చోటులందు ప్రాసముగూర్చి నచో సర్వతః ప్రాససీసము (10) అనబడును.

అందు సమసీసము :—

ఇంద్రులు తమలోన నిద్దఱిద్దఱుఁగూడి
యతులకు నాధార మై తనర్చి
మూఁడుచోటుల నుండ మొగి నిద్ద ఱర్కులు
గదియ నాల్కియ నొక్కపదము మెఱయ

నిటువంటిపదము లింపెసఁగంగ నాల్గింట
సమధర్మగతి నతిశయము నొందు
నట్టిధర్మమునకు నాస్పదంబై పేర్చి
యాతతచ్ఛందోవిభాతిఁ దనరి

ఆ.వె. ఆట వెలఁది యొండెఁ దేటగీతియు నొండె
విమలభావ మమర విష్ణుదేవుఁ
డొప్పు ననుచుఁ బొసఁగఁ జెప్పిన సీసంబు
పసిఁడి యగు ధరిత్రిఁ బద్మనాభ! 26

ల. వ్యా:- మొదటి పాదార్ధమున 4 ఇంద్రగణములు, 3వగణము మొదటి వర్ణము యతిస్థానము. రెండవ పాదార్థమున 2 ఇంద్ర గణములు, 2 సూర్యగణములు, 3వగణము మొదటివర్ణము యతిస్థానము. ఈ రెండు పాదార్ధములు కలిపి ఒక పాదము. ఇట్లు నాల్గు పాదములు గలిగి ఆటవెల దిని గాని, తేటగీతిగాని గూడియున్నచో-సీసము అగును.

ప్రాససీసము :—

భామినిచే నున్న పట్టుతోరముఁ జూచి
ప్రల్లదంబునఁ ద్రెంచి పాఱవైచి
యామునిద్రోహ మత్యంత మై తనుఁ బట్టి
యతిదరిద్రునిఁ జేయ నార్తి నొంది
భూమి వెల్వడి పోయి పురపురఁ బొక్కుచుఁ
బుండరీకాక్ష యోభువనవంద్య
స్వామి నాయపరాధశతసహస్రంబులు
సైరింపవే కృపాజలధి యనుచు

గీ. ప్రేమఁ బెంచు కౌండిన్యుని భీతిఁ బాపి
పృథులసౌఖ్యంబు లొసఁగి గాంభీర్యమమరఁ
బాముపైఁ బవ్వళించిన ప్రభుఁడ వనఁ
బ్రాసనీసంబు విలసిల్లుఁ బద్మనాభ. 27

ల. వ్యా:- ఆరు పాదములలో (మకార) ప్రాసము, ఆరుపాదములలో (పాదమునకు నాల్గు యతిస్థానములలో ఒకే వర్ణమునకు) యతిని గూర్చిన ప్రాసనీసమునకుదాహరణము.

వృత్తప్రాసనీసము :—

శ్రీశ్రితవత్సుండు సింధురవరదుండు
చింతిత ఫలదానశీలుఁ డితఁడు
ఆశ్రితావనలోలుఁ డాభీరకాంతాకు
చాగ్రకుంకుమభూషితాంగుఁ డితఁడు
ఆక్రాంతజయధాముఁ డాశాంతవిశ్రాంత
యశుఁడు ధారధరశ్యాముఁ డితఁడు
విశ్రుతవిభవుండు విపులబలాఢ్యుండు
వికసితవదనారవిందుఁ డితఁడు

గీ. అనుచు మునులును దివిజులు నభినుతింపఁ
జూపు చెవులపాన్పున వెన్ను మోపియుండు
నంబుజోదరుఁ డంచు ని ట్లాంధ్రకృతులఁ
జెప్పి రేని వృత్తప్రాసనీస మగును. 28

ల. వ్యా:- (గీతితో సంబంధములేకుండగా) నాల్గు పాదములలో ప్రాస

ము-నాల్గుపాదములలో యతిని గూర్చి చివరగీతిని మాత్రము గూర్చిన వృత్తప్రాససీసమునకుదాహరణము.

సర్వతఃప్రాససీసము :—

నీరదవర్ణుండు నీరేరుహాక్షుండు
నీరధిబంధనోదారబలుఁడు
కారుణ్యరసరాశి గౌరీరసజ్ఞావి
హారిశోభితనామగౌరవుండు
ధీరుండు త్రిభువనాధారుండు దశరథ
క్ష్మారమణేంద్రకుమారవరుఁడు
మారీచదమనుండు నారాచవిద్యావి
శారదుం డసురవిదారణుండు

గీ. ధారుణీసుత వదనచకోరసరసి
జారి యన సర్వతఃప్రాసచారుసీస
మారయఁగ సత్కవిజనవిస్ఫారనుతులఁ
దేరు శ్రీపద్మనాభ శృంగారసార! 29

అ. వ్యా:- గీతితో కలిపి మొత్తము ఇరవైనాలుగు స్థానములందు కేవలము ప్రాసయతి అగునట్లుగా ఒకేవర్ణమును ప్రాసముగా గూర్చిన సర్వతః ప్రాససీసమునకుదాహరణము.

అక్కృతిప్రాససీసము :—

ఉరగతల్పుని గాని యుల్లంబులలో నిల్ప
శరధితల్పుని గాని సన్నుతింప

మురసంహారుని గాని మ్రొక్కులఁ గయిసేయ
నరమృగేంద్రులఁ గాని నమ్మి కొలువ
గరుడవాహను పేరుఁగాని వీనులఁ జొన్ప
బురుషోత్తముని గాని పూజసేయ
హరిప్రసాదముఁగాని యర్థిమైఁ గొనవొల్లఁ
బరమాత్మువనిఁ గాని భక్తిఁ బూన

గీ. ధరణి నివినాడు నిత్యవర్తనము లనుచుఁ
బరఁగు వ్రతిఁగాని నీవు చేపట్టవనిన
జరుగు నక్కలిప్రాసనీసంబు కృతులఁ
బరభృతాతసిపుష్పాభ పద్మనాభ ! 30

తా. వ్యా:- పంద్రెండు పాదములందు ఒకవర్ణము తోడనే ప్రాసమును గూర్చి యతులను వేరుగా పాటించినందున ఇది అక్కలి ప్రాససీసమునకు దాహరణము.

**వడిసీసము :—**

కరుణాసముద్రుండు గజరాజవరదుండు
గర్వితాసురశిరఃఖండనుండు
విహగేంద్రవాహుండు విబుధేంద్రవంద్యుండు
విశ్వరక్షాచణవీక్షణుండు
రతిరాజజనకుండు రఘువంశతిలకుండు
రణబలోదగ్రుండు రమ్యగుణుఁడు

గోకులాధీశుండు గోపికారమణుండు
గోవిందుఁ డురుకళాకోవిదుండు

గీ. అనుచు వడిసీసముల నిన్ను నభినుతింతు
రఖిలవిద్యావిశారదు లైనమునులు
పన్నగాధీశతల్ప నాపాలివేల్ప
భక్తజనకామ్యలాభ శ్రీపద్మనాభ! 31

లం. వ్యా:- ప్రతిపాదమునందు నాల్గు స్థానములలో ఒకేవర్ణముగా యతిని గూర్చుచు ఆరు పాదములందు యతిని పాటించుటచే ఇది వడి సీసమున కుదాహరణము.

అక్కిలివడిసీసము :—
పద్మాక్షి యీతఁడే బలి రసాతల మేలు
మని పంపనేర్చిన యధికబలుఁడు
హరిణాక్షి యీతఁడే యలవిభీషణు లంకఁ
బట్టంబుగట్టినబల్లిదుండు
తొయ్యలి యీతఁడే ధ్రువుని నున్నతపదం
బునఁ బ్రతిష్ఠించిన భూరియశుఁడు
ధవలాక్షి యీతఁడేధనువుద్రుంచినయట్టి
రఘువంశతిలకుండు రాఘవుండు
గీ. బాణబాహావిఖండన ప్రముఖుఁ డితఁడు
నీలగళసు త్రికరబాణనిపుణుఁ డితఁడు
ననుచు నక్కిలివడిసీస మమర వేల్పుఁ
బడఁతు లభినుతింతురు నిన్నుఁ బద్మనాభ ! 32

అ. వ్యా:- పన్నెండు పాదములందు ఏ పాదమునకాపాదమున యతినే వాడుటచే అక్కిలివడి సీసమునకుదాహరణమైనది.

అవకళిప్రాససీసము :—

వరదుఁ డుద్యద్గుణాకరుఁడు వియన్నదీ
పాదుఁడు భక్తప్రమోదకరుఁడు
సింధుబంధనుఁ డబ్జబంధుతా రాధీశ
నేత్రుఁడు కాశ్యపగోత్రజుండు
సుగ్రీవ విభుఁడు దశగ్రీవదమనుండు
లలితకంబుగ్రీవపిలసితుండు
పూతనాజీవితనూతనస్తన్యపా
నాభిలోలుఁడు నిత్యశోభనుండు

అ. వె. భువనవంద్యుఁ డనుచు నవకళిప్రాససీ
సముల నిన్నుఁ బొగడు సమరసమితి
శరణభరణనిపుణ వరయోగివిమలహృ
త్పద్మసద్మ దేవ పద్మనాభ ! 33

అ. వ్యా:- 12పాదములందు వేరువేరుగా ప్రాసయతులను మాత్రమే వాడుటచే ఇది అవకళి ప్రాససీసమునకుదాహరణము.

విషమసీసము :— (మఱియు నుత్సాహము)

సాహచర్య మమర సప్త సవితృవర్గమును సము
త్సాహ మెక్క నొక్కగురుఁడు చరణములు భజింపఁగా
నీహితప్రదానలీల లెసగుకమతమూర్తిను
త్సాహరీతు లుల్లసిల్ల సంస్తుతింతు రచ్యుతున్. 34

౯. వ్యా:— ఏడు సూర్యగణములు ఒక్క గురువు నేవగణము మొదట వర్ణము యతి స్థానము. ప్రాసనియమము గలదు. ఇది ఉత్సాహమను వృత్తము.

ఆ.వె. ప్రాసములును వదులు భాసురంబుగ నిట్లు
విలసితముగ నాటవెలఁదియందు
నుత్సుకత నొనర్చి యుత్సాహ మది నిల్ప
విషమసీస మమరు విషధిశయన ‖ 35

౦. వ్యా:- ఈ ఉత్సాహము చివర ఆటవెలదిని గూర్చుటచే ఈ రెండును గలసి విషమసీసమునకుదాహరణము.

క. ద్వాదశపదమగు మఱి య
ష్టాదశపాదమగు గీతి సహితంబుగఁ దా
నేదియగు సీసమాలిక
శ్రీదయితా నిలుపవలయు సీసవు(ని)యతిన్. 36

౦. వ్యా:- గీతితో కలిపి పండ్రెండుగాని పదునెనిమిది గాని పాదములను గూర్చినచో సీసమాలిక కాగలదు. అనగా రెండు సీసములు—ఒకగీతి, లేదా రెండున్నర సీసములు — ఒకగీతి - (లేదా 12 లేక 18 పాదములు సీస-లక్షణము లతోడనుండి తర్వాత గీతి యుండునట్లు - అనియు వ్యాఖ్యానింపనగును) ఉన్నచో సీసమాలికయగును. మొత్తము మీద ఎనిమిది పాదములకంటె అధికముగా సీసపాదములున్నచో సీసమాలిక యనదగినట్లు తోచును.

పై సీసములలో ఒకటి రెండిటికి తప్ప ప్రాచీన కావ్యములలో లక్ష్యములు కన్పట్టులేదు.

క. సర్వలఘూసీసమునకు స
ఖర్వాంఘ్రులపదును నింద్రగణములు మాత్రై

యార్వంచలఘుగణంబులు
సుర్వీధర త్రిలఘుయుగము నొకగీతితుదన్. 37

అ. వ్యా:- సర్వలఘు సీసములందు అరింద్రగణముల స్థానములో ఆరు పంచ లఘు గణములు (నలల) చివర రెండు సూర్యగణములు నగణ ములు మాత్రమే కూర్చవలెను. చివర గీతి ఉండవలెను. (యతిప్రాసా దులు సీసములకువలెనే) ఆరు+పంచలఘు=ఆర్వంచలఘు' అని వ్యాఖ్యా నింపవలెను. గీతిని గూడ సర్వలఘువుగ కొందరు లాక్షణికులు చూపిరి. ఉదాహరణమునమసరించి అనంతుడట్లు చూపలేదు.

సర్వలఘుసీసము :—

మృగమదము తిలకమును నగు మొగముచెలువమును
నలఁతిపవడముఁ దెగడు నధరపుటము
పలుదజఘనములు బొలుపలరుకనకపువలువ
కలితకరచరణమణికటకములును
విరులతురుమును నమిలిపురిసొబగుమకరికము
రచన నెసఁగినచెవులరవణములును
కరకమలయుగళధృతిమురళియును ద్రివిధమగు
నిలుకడయు నిటలతటి నెఱయుకురులుం

గీ॥ తెల్లదమ్మిరేకులభంగి నుల్లసిల్లు
వెడఁదకన్నులు గలగోపవేషశౌరి
నాత్రికొయించెద ననుచు నిట్లమరఁ జెప్ప
సర్వలఘుసీస మగు నంద్రుజలజనాథ ! 38

అ.వ్యా:- ఇది సర్వలఘుసీసమునకు లక్ష్యము. గీతిసామాన్యగీతియే, సర్వ లఘువుగాదు. కావున ఈ నియమము వికల్పమని తోచుచున్నది.

తరువోజ :—

ముగురు జిష్ణులు త్రయీమూర్తియు మఱియు
　　ముగురు జిష్ణులు త్రయీమూర్తియుఁ గూడి
యొగి నుండ గరయతి నొక్కొక్కచరణ
　　ముడుగక సేవింప నుజ్జ్వలం బగుచుఁ
దగ నుల్లసిల్లు పాదములు నాల్గింటఁ
　　దనరు వరాహావతారోదయునకు
నిగురొత్తు భావంబు లేనఁగఁ దరోజ
　　నీరోజ నొనరింతు రెల్ల సత్కవులు　　39

అ. వ్యా:- మూడు ఇంద్రగణములు-ఒక సూర్యగణము-మూడు ఇంద్రగణ ములు-ఒక సూర్యగణము ఇట్లు పాదమున 8 గణములు. ప్రాసనియమము గలదు. రెండేసి గణములకు యతిస్థానము. అనగా 1-3-5-7 గణాదులు యతి స్థానములు. 'కరయతి' ఈ శబ్దమునకు ప్రకరణమునమనరించి గణ పరముగా వ్యాఖ్యానింపనగును. ద్విపద మంజరీద్విపద లక్షణములు దీనితో సమముగానే యున్నవి. వాటిని రెట్టించి యతి ప్రాసములను గూర్చిన తరు వోజయగును.

మఱి యక్కరజాతులందు మహాక్కర :—

ఆదివార మాదిగ నను క్రమమున
　　నన్ని వాసరముల నొక్కొక్కనుండు
నాదితేయాధినాథు లేగురు నల
　　రారంగ నొక్కసుధాకరుండు

నాది హరిఁ గొల్వ రెండును నాలుగు
    నగు వాసరంబున నర్కుఁడై న
నాదరంబున నెడసొచ్చునని మ
    హాక్కరం బలుకుదు రార్యులెల్ల. 40

ల. వ్యాః- 1 సూర్యగణము-5 ఇంద్రగణములు-1 చంద్రగణము. 5వ గణము మొదటి వర్ణము యతిస్థానము. మొదట సూర్యగణముండి 2 లేక 4 గణములు సూర్యగణములు కూడ గావచ్చును. ఇదివికల్పము. ఈ విష యము మూడవపాదమున చెప్పబడినది. నాల్గవపాదమున నాల్గవగణము సూర్యగణముగా గూర్చబడినది. ప్రాసనియమముగలదు. ఇది మహాక్కర.

మధ్యాక్కరము :—

ఓజతో నిద్దఱింద్రులును నొక్కయాదిత్యుండు మఱియు
రాజితంబుగ నిద్ద ఱమర రాజులు నొక్కసూర్యుండు
పూజింతు రత్యంతభక్తిఁ బుండరీకాక్షు ననంతు
భ్రాజిల్లు బుధులు మధ్యాక్కరంబు నొప్పారఁ బల్కుదురు
41

ల. వ్యాః- 2 ఇంద్రగణములు 1 సూర్యగణము 2 ఇంద్రగణములు 1 సూర్యగణము. ఇట్లు పాదమునకు 6గణములు. 4వగణము మొదట వర్ణము యతి స్థానము. ప్రాసనియమము గలదు. ఇది మధ్యాక్కరము.

మధురాక్కరము :—

రవియు నింద్రులు మువ్వురు రాజొకండును గలసి
రవిసుధాకరలోచను రాజితాననసరోజు
రవికులేశుఁ గొలుతు రని ప్రస్తుతింతురు ధరిత్రి
నవిరళం బగుమధురాక్కరాఖ్యచే సత్కవులు. 42

అ. వ్యా:- 1 సూర్యగణము. 3 ఇంద్రగణములు- 1 చంద్రగణము. 4వ గణము మొదటి వర్ణము యతిస్థానము. ప్రాసనియమముగలదు. ఇది మధ్యాక్కరము.

అంతరాక్కరము :—

ఇనుఁ డొకండును నింద్రు లిద్దఱును నొక్క
వనజవైరియుఁ గూడి వైభవ మొనర్ప
గనకవస్త్రవిగృత్తకైటభుని గొల్చి
రనుచుఁ జెప్పుదు రంతరాక్కర బుధులు. 43

అ. వ్యా:- 1 సూర్యగణము 2 ఇంద్రగణములు- 1 చంద్రగణము. 3వ గణము చివరి వర్ణము యతిస్థానము. ప్రాసనియమము గలదు. ఇది అంతరాక్కరము.

అల్పాక్కర :—

ఒగి నిద్దఱింద్రులు నొకవిధుండు
జగతీధరుని పదాబ్జములు గొల్చి
రగణితభక్తి నం చభినుతింప
నగు నల్పాక్కర నియతితోడ 44

అ. వ్యా:- 2 ఇంద్రగణములు, 1 చంద్రగణము. 3వగణము మొదటి వర్ణము యతి స్థానము. ప్రాసనియమము గలదు. ఇది అల్పాక్కర.

అక్కరలయతినిర్ణయము :—

విరతిచతుర్గణము మహా
క్కర కొకోనాక్షరత్రిగణ మంతరకుఁ

వరగణయుగయతి నల్పా
క్కర మధ్యయుమధురయుంద్రిగణయతుల హారీ ! 45

ల. వ్యా:- అక్కరలకు పూర్వపదములలో యతిస్థానములు చూపబడలేదు. వానికన్నింటికి యతి స్థానములను ఇందు చెప్పుచున్నాడు.

| | |
|---|---|
| మహాక్కరకు | - 5 గణము మొదటి వర్ణము. |
| అంతరాక్కరకు | - 3గణము చివరి వర్ణము. |
| అల్పాక్కరకు | - 3గణము మొదటి వర్ణము. |
| మధ్యాక్కరకు<br>మధురాక్కరకు | నాల్గవ గణము మొదటి వర్ణము |

షట్పద :—

మెఱయంగ నిద్దఱి
ద్దఱు సురేంద్రులుమూఁడు
తెఱఁగులన్ శశిఁగూడ నక్షత్రంబులన్
నెఱిఁ గ్రాలఁగా వఱ్ఱ
దొఱఁగ షట్పదరీతి
వఱలుఁ జక్రిపదాబ్జవర్ణనంబు 46

ల. వ్యా:- రెండు పాదములలో రెండేసి ఇంద్రగణములు, మూడవ పాదమున 2 ఇంద్రగణములు, ఒక చంద్రగణము. ఈ మూడు పాదములు పూర్వార్థము. ఇట్లే ఉత్తరార్థము. ప్రాసనియమము గలదు. యతినియమములేదు. ఇది షట్పదము.

త్రిపద :—

సరవిఁ బ్రాసమునొంది సురపతులు నలువురు
వారియు నైన శార్కులు కలియ
జరగు నిప్పగిది నైత్రిపద. 47

అ. వ్యా:- 4 ఇంద్రగణములు 1వ పాదము. 2 ఇంద్రగణములు, 1 సూర్య గణము రెండవపాదము. ఇట్లే మూడవ పాదము. ప్రాసనియమముగలదు. ప్రథమ పాదమున 3వగణము ఆరంభమున ప్రాసయతి. అనగా మూడవ గణము రెండవ వర్ణమున ప్రాసయతి గూర్చవలెను. ఇది త్రిపద.

మఱిద్విపద :—

ఇంద్రులు మువ్వురు నినుఁ డొక్కరుండు
సాంద్రమై యొక్కొక్కచరణంబుఁ గొలువ
నలరుఁ బద్మోదరుఁ డంచు ధీరోత్త
ములు విస్తరింతురు ముదముతో ద్విపద. 48

అ. వ్యా:- 3 ఇంద్రగణములు, 1 సూర్యగణము. ఇది ఒకపాదము. ఇట్లు రెండు పాదములు. 3వగణము మొదటి వర్ణము యతిస్థానము. ప్రాస నియమము గలదు. ఇది ద్విపద.

మంజరీ (ప్రాసరహిత) ద్విపద :—

శ్రీమందిరాకారు జితదైత్యధీరుఁ
గీర్తించుచోఁ బుణ్యవర్తనం డనుచు
యతిమాఱుప్రాస మిట్లుచ్చోట నిడక
సరసిజనాభాయ సముద్రగసాహ

పాయ నవమోాయుంచు శబ్దమొకట్టియు
రెండుపాదముల నీక్రియఁ బంచియిదక
వెలయు ప్రాసమూలేనిద్విపద దైహ పరఁగఁ
బూజింపవలయును వాక్పుష్పమంజరుల. 49

ల. వ్యా:- పూర్వోక్త లక్షణమె. ప్రాసనియమములేదు. ఇంధు ప్రాస యతియు గూర్చవచ్చును. ఇది మంజరీద్విపద.

మఱియుఁ జౌపదము :—

కలసి చతుర్లఘుగణములయందు
నలిఁ ద్రిగణంబై నగణము వొందు
నలరుగణద్వయ యతిగోవిందుఁ
బలుకఁ గృతులఁ జౌపద చెలువందు. 50

ల వ్యా:- గా-భ-జ-నల- ములతోమూడు+1 నగణము (ఇది సూర్యగణ మనుట యుక్తము) ఇది ఒకపాదము. ప్రాసనియతి గలదు. 3వగణము మొదటి వర్ణము యతిస్థానము. 4పాదములుండును. ఇదిచౌపదము.

అందు వితాళమను చౌపదము :—

అర్కనామగణ మనువుగ రెండు
దార్కొని లఘువొందఁగ నిట్టుండుఁ
దర్కింపఁగ ను వితాళము నందు
పేర్కొనఁ దగు హరిబిరుదులపిందు. 51

ల. వ్యా:- 1 సూర్యగణము-2 చతుర్మాత్రాగణములు, 1 లఘువు, ఇది ఒక పాదము. ఇట్లు నాలుగు పాదములు. ప్రాసనియమము గలదు. అనువుగ రెండు దార్కొని=రెండు చతుర్మాత్రాగణములను, పొందిఅవి క్రమతరతా

నుగతార్థము. పూర్వపద్యమున 'చతుర్లఘగణములయందు' అను దానిని ప్రకరణముచేత గ్రహించి అందు రెండు గణములను అని గ్రహింపవలెను. (శ్రీమాన్ కో.వెం. కృష్ణమాచార్యులుగారు తమవ్యాఖ్యానములో ఈ పద్యమును చాలా మార్పు చేసి ఉదాహరించినారు. అట్టిపాదమునకు మూలమేమియోతెలియదు. అందు విశాళచౌపదమునకు కేవలచౌపదమునకు భేదము లేదనివారు వ్రాయుట విచార్యము. భేదము లేకున్నచో 51వ పద్యమును చెప్పనవసరములేదు. వస్తుస్థితిలో ఈ 51వ పద్యము-అన్వయించుటలేదు. ఏవిధముగా సమన్వయించినను లక్ష్య లక్షణ సమన్వయము కుదురుటలేదు. దీనిని షోడశమాత్రలుగల పాదముగా కవిజనాశ్రయాదులలో గలదు. ఇందలి లక్షణము 15 మాత్రలకే పరిమితమై గన్పట్టుచున్నది. ఈ విషయమున ప్రామాణిక పాఠ-లక్ష్యములు గోచరించినచో తెలుపగోరెదను!)

రగడలు :—

క. ఆద్యంతప్రాసంబులు
హృద్యంబుగ రెంట రెంట నిడి పాదములు
ద్యద్యతులఁ గూర్పఁ దగు నన
పద్యంబగు రగడలందు వారిజనాభా! 52

ల. వ్యా:- రెండేసి పాదములకు ఆదిప్రాసము అంత్యప్రాసము గూర్చ నగును. ఉక్త స్థానములందు యతులను గూర్చవలెను. ఇవి రగడలకు సామాన్య లక్షణము. (కన్నడమున వీనినే 'రఘులు'లని అందురు.)

అందు హయప్రచారరగడ :—

హసచతుష్టయంబు యుతుల
జనితయతుల జరగుఁ గృతులఁ
జను హయప్రచారరగడ
వినుతశాస్త్రవిధులు వొగడ.

ల. వ్యా:- 4 సూర్యగణములు ఒక పాదము. 3వగణము మొదటి వర్ణము యతిస్థానము. ప్రాసనియమముగలదు. అంత్యప్రాసము-(హ్రస్వములకైనందున) రెండు వర్ణములకు రెండేసి పాదములలో కూర్పవలెను. రగడ ద్విపదవలెనే రెండేసి పాదములతో లక్షితములగును. తరువాతి రెండు పాదములలో వేరొక అంత్యప్రాసఉండును. ఇది హయప్రచారరగడ-హనచతుష్టయంబు=హనగణములతో ఏర్పడిననాల్గుగణముల సముదాయము.

అందు తురగవల్గనమనురగడ :—

శ్రీసతీశుఁ బరమపురుషుఁ జిత్తమున దలంచువారు
వాసవాదినిఖిలదివిజవంద్యు నాశ్రయించువారు
నిట జనింప రనఁగ నన్వయించుఁ దురగవల్గనంబు
పటుదినేశలఘువిరామభానుమద్గణాష్టకంబు. 54

ల. వ్యా:- 8 సూర్యగణములు-13వ మాత్ర యతిస్థానము. 5గణము మొదటి వర్ణమని భావము. రెండేసి పాదములలో ఆదిప్రాస, అంత్యప్రాసము ఉండవలెను. ఇది తురగవల్గనమనరగడ. ఇందు రెండేస పాదములే ఉండును కావున రెండు రగడలుదాహరింపబడినవని తోచును.

అందు విజయమంగళమను రగడ :—

శ్రీధరాయ శిష్టజనసిషేవితాయ భక్తలోక
జీవితాయ గర్వితోరుసింధురాజబంధనాయ
గాధిపుత్రయజ్ఞవిఘ్నకరమహాసురీమహోగ్ర
కాయశైలదళననిపుణఘనసురాధిపాయుధాయ

కేశవాయ తే నమోఽస్తు కృష్ణ పాహిపాహి యనుచుఁ
గేలు మొగచి మోళినునిచి కృష్ణుఁ బలికెననుచునిట్లు
దేశభాషణములఁ జెప్ప ద్విగుణతురగవల్గనమునఁ
దేరు విజయమంగళంబు తీయ చెఱకు రసమునట్లు. 55

ల. వ్యా:- తురగవల్గనమును రెట్టింపు చేసినచో 'విజయ మంగళరగడ' ఆగును. ప్రతిపాదమునందు నాలుగు యతిస్థానములుండును. అనగా_1, 5,9,13,-గణముల మొదట వర్ణము యతిస్థానము. ప్రాసనియమముగలదు.

అందు ద్విరదగతి యనురగడ :—

శ్రీయువతి నిజయువతిఁ జేసి యెంతయు మించి
కాయజునిఁ దనతినయుఁ గా నెలమిఁ బాటించి
సకలదేవతలఁ బరిజనులుగా మన్నించి
ప్రకటగతి శ్రుతుల నుతిపాఠకులఁ గావించి
హరి యొప్పు నన నొప్పు నవతారలఘువిరతి
శరది నగనలలభలసలతరలద్విరదగతి. 56

ల. వ్యా:- నగ-నలఙ-భల-సల-తర- అను పంచమాత్రాగణములలో 4గణములు ఒకపాదము. 3 గణముల మొదటవర్ణము (11వమాత్రా) యతిస్థానము. ప్రాసమును గూర్చనగును. ఇట్టి రెండు పాదములలో అంత్యానుప్రాసమును గూర్చవలెను. ఇది ద్విరదగతి రగడ.

అందు జయభద్రరగడ :—

శ్రీకి నొడయం డనఁగఁ జిత్తజునిగురుఁ డనఁగ
శేషశయనుం డనఁగఁ జెలువుగఁ జతుర్భుజుఁడు

నాకౌకసుల నేలు నముచిసూదనువ్రాజ
　　నతఁడు దాఁ గైకొన్న నందగోపాత్మజుఁడు
ఇతనిఁ గొల్చినఁ గాని యిహపరంబులు గలుగ
　　వితరసేవల ననఁగ నెసఁగు నివ్విభుఁ డంచుఁ
జతురమతు లొనరింప జయభద్రరగడలిటు
　　సద్ద్విరదగతి రెంటఁ జాటింపులం బెంచు. 57

ల. వ్యాః- ద్విరదగతి రగడను రెట్టింపు చేసిన "జయభద్రరగడ" అగును. పూర్వోక్త పంచమాత్రా గణములు 8 ఉండును. 11-21-31 మాత్రలు యతిస్థానము. రెండేసి పాదములకు-అదిప్రాస అంత్యానుప్రాసము ఉండ వలెను. ఈ ఉదాహరణమున రెండవపాదమున నాకౌకసుల-నముచి-నతడు-నంద-అనువానిలో 'నతడు' అనుచో అఖండయతి యగుచున్నది. అఖండయతి ననంతుడు నిషేధించియు ఇచట గూర్చుట చింత్యము.

అందు మధురగతి యనురగడ ;—

శ్రీపతి తాధిపుఁ జేరి భజంపుఁడు
భావజజనకుని భక్తిఁ దలంపుఁడు
అని గగనలభసలను నాల్గిటఁ గృతి
జను గజలఘువిశ్రమము మధురగతి. 58

ల. వ్యాః- గగ-నల-భ-స-అనుచతుర్మాత్రా గణములలో 4గణములు ఒక పాదము. రెండుపాదములలో ఆదిప్రాసము అంత్యప్రాసము గూడ గూర్చ వలెను. 8వమాత్ర 3వగణము మొదటి వర్ణము యతిస్థానము. ఇది మధుర గతి రగడ.

అందు హరిగతి యనురగడ :—

శ్రీరామాకుచకుంకుమపంకము
　　చేఁ బొలుపగువిపులోరఃఫలకము

తారతుషారపటీరసమానో
దకవాహిని యొదవినపదకమలము
వతిశయ మై యలవడు నేదేవుని
ననవరతోదారత నాహరిగతి
యితరుల కలవడ దని నృప లఘుయతి
నిభనలగగభసల నగును హరిగతి. 59

ల. వ్యా:- జగణమును విడిచి మిగిలిన (పూర్వోక్త) చతుర్మాత్రా గణములలో 8ని గూర్చిన ఒక పాదము 5వ గణము మొదటి వర్ణము యతి స్థానము. రెండు పాదములకు అద్యంత్యప్రాసములుండవలెను. ఇది హరి గీతి రగడ.

అందు వృషభగమన మనురగడ :—

శ్రీమనోహరు నంబుజోదరుఁ
జిత్తజాతగురుం దలంచెదఁ
గామితార్థవిధాయి నిర్జిత
కాళియాహిని నాశ్రయించెద
ననువుగా భసనల భానుస
మన్వితద్వితయములు నాలుగు
ననిమిషాధికలఘుయతినిడఁగ
నలరువృషభగమనము మేలగు. 60

ల. వ్యా:- 1 సూర్యగణము. భ,స,నల,లలో ఒక గణము. ఈ రెంటిని ఆవర్తింపగా నాలుగుగణములు, దానిని మరల ఆవర్తింపగా ఎనిమిది గణములు=ఒకపాదము. 5వ గణము మొదటివర్ణము యతిస్థానము. ఆద్యంత

ప్రాసములు గూర్చగా వృషభగీతి రగడయగును. "అనువుగా భగణనులు భానుస" అని పూర్వముద్రణ పాఠము గలదు కాని-'అనిమిషాధిప' అను పాదములో 'లఘుయుతినిడఁగ' అనుచోట 'నల'ము ప్రయుక్తమైనందున పూర్వముద్రణ పాఠము యుక్తముగాదని తోచుచున్నది. ప్రకృతపాఠమె యుక్తముగా గన్పట్టినందున దీనిని స్వీకరించుట జరిగినది.

అందు హరిణగతి యనురగడ :—

శ్రీనివాసు భజింతు నే నని
 పూని కుజనులపొంత బోనని
భానుయుతనలభసగగంబుల
 లోననిరుదోలుననగంబుల
నిరవుగా నిరుమూఁడులఘువుల
 నెల్లవారును నొగి గణింపఁగ
విరతులను గావింపనిమ్ముల
 హరిణగతిచెలువగుజగమ్ముల. 61

ల. వ్యా:- 1 సూర్యగణము. నల, భ, స, గగ,ములలో నొకటి, ఇట్టి జంటలు 2 అనగా 4గణములు. 3వగణము మొదటివర్ణము యతిస్థానము. ఆద్యంత ప్రాసనియమము గలదు. ఇదిహరిణగీతిరగడ" లోననిరుదోలు" అను పాదము సరిగా అన్వయించుటలేదు. "నిరవుగా" నెల్లవారును" అను రెండుపాదములలో యతి భంగములు కన్పడుచున్నవి. శ్రీమాన్ కో.వెం కృష్ణమాచార్యులవారి వ్యాఖ్యానప్రతిలో "లోననిరుదోలు ననలంబుల" "నిరువుగాననునేడు లఘువుల" "నురువు మీరగ నొప్పు నెంపుల" అని పాఠములు గలవు. ఈ పాఠాంతరములలో యతి భంగము లేకున్నను "లోన నిరుదోలు" అను పాదమునకు అన్వయము సరిపడుటలేదు. వారి

వ్యాఖ్యానమునగూడ దీనికి వివరణము కన్పడుటలేదు. సరియైన పాదము అన్వేషణీయము.

మఱియు చాటుప్రబంధలక్షణము :—

సీ. ఒకపద్య మైనము క్తకము రెండును మూఁడు
ద్వికమును త్రికముసై విస్తరిల్లుఁ
బంచరత్నము లైదు పరఁగ నెన్మిది గజా
వళికి నామావళి ద్వాదశంబు
నెన్నంగ నిరువదియేడు తారావళి
తోయనయు ముప్పది రెండు నేఁబదియును
నూఱునూ టెనిమిది నుతికెక్కు ద్వాత్రింశ
దభిధాన పంచాశదాఖ్యనాఁగ

ఆ.వె. వెలయు శతక మనఁగ వెండి యష్టోత్తర
శతక మనఁగ నిట్లు సకలసుకవి
సమ్మతముగ నెగడు చాటు ప్రబంధము
లభిమతార్థరచన నబ్జనాభ. 62

అ. వ్యా:- ఒకే విషయమును గూర్చి రచించిన పద్యముల సంఖ్యను బట్టి పేర్లను చెప్పుచున్నాడు.

ఒకపద్యము - ముక్తకము. రెండు పద్యములు-ద్వికము మూడు—త్రికము ఐదు-పంచ రత్నములు- ఎనిమిది - గజావళి. పండ్రెండు-నామావళి. ఇరువదియేడు -తారావళి - ముప్పదిరెండు-ద్వాత్రింశత్తు, ఏబది-పంచశత్తు. పంచాశికయను పేరు ప్రసిద్ధము. నూరు-శతకము, నూటెనిమిది-అష్టోత్తర శతకము.

అనంతుడు పీటినన్నింటిని చాటు ప్రబంధములని పేర్కొనినాడు.

లోకమున చాటు శబ్దమునకు తత్తత్ప్రకరణానుగుణముగ చెప్పిన స్తుతివర్ణ నాది విషయములగు పద్యములనియర్థము ప్రసిద్ధము. (పూర్వోక్తములేగాక సప్తతి-ఇత్యాదులును గలవు. 32నకు 'ద్వాత్రింశిక'-50కి' 'పంచాశిక' శబ్దములు ప్రయోగమున గలవు. 'సదాశివపంచాశిక'-'సూర్యసప్తతి' మహాకవి మధునాపంతుల వారిచే రచింపబడినవి. ఇట్లె మిగిలినవి ఊహ్యములు.

**పక్షియు ఉదాహరణ లక్షణము.—**

సీ. ఖాసిల్లు సప్తవిభక్తులందును మఱి
  సంబోధనంబున సరవిగాఁగ
బ్రభునామయుతముగాఁ బద్య మొక్కటియును
  దగఁజెప్పి రగడ భేదంబులందుఁ
గళికలు ప్రత్యేక దళము లెన్మిది చేసి
  తత్పరార్ధముల నుత్కళిక లనఁగ
నేకసమాన మై యేడుదళంబులు
  తుద విభక్త్యర్థంబు దోఁపఁబలుక

గీ. దాని కెనగాఁగ జికిలిసదళ మమర్చి
  ఫణితులొడఁగూర్చి సార్వవిభక్తికముగఁ
గట్ట కడపటిపద్య మొక్కటి రచింప
  నది యుదాహరణం బగు నబ్జనాభ! 63

అ వ్యా:- సంబోధన ప్రథమతో గలిపి విభక్తులు ఎనిమిది. ఒక్కొక్క విభక్తితో స్తుతింపదగిన వానిపేరు కలిపి ఒక్కొక్క పద్యము—ఆవిభక్తి

తోడనే కళిక ఎనిమిది పాదములు-ఉత్కళిక నాలుగు పాదములు-ఉండు వట్లు రచింపవలెను. ఇట్లు ఏనిమిది విభక్తుల పద్యములు పూర్తయిన తరు వాత ఎనిమిది విభక్తులు ఒకే పద్యమున నుండునట్లొక పద్యముండవలెను. దీనిని ఉదాహరణ కావ్యమని అందురు. కళికలు-ఉత్కళికలు-రగడలలో నుండవలెను. కళికలయందు ప్రయోగింపబడిన రగడనె ఉత్కళికయందును ప్రయోగించుట సంప్రదాయము.

సీ. ప్రథమవిభక్తికిఁ బరఁగు వీరావళి
మఱి ద్వితీయకుఁ గీర్తిమతి దలంప
సుభగాభిధాన మచ్చుగఁ దృతీయకుఁ జతు
ర్థికి భోగమాలిని దృఢముగాఁగ
షష్ఠిఁ బంచమికిఁ గళావతి కాంతిమతి షష్ఠి
కమరు నుదాత్త సప్తమికిఁ గమల
సంబోధనమునకు జయవతి యాఁగతిఁ
దగు విభక్త్యధి దేవతాచయంబు

గీ. నెలమి నయ్యైవిభక్తుల నెనఁగఁ జెప్ప
గావ్యములను సంతోషించి కరుణతోడ
నాత్మనామాభిధానఫలాభివృద్ధి
భర్తలకుఁ గర్తలకుఁ జేయుఁ బద్మనాభ! 64

తా. వ్యా:- ఇందు ఒక్కొక్క విభక్తిలోనున్న పద్యములకు అధిదేవతలు పేర్కొనబడినవి. వీరావళి-కీర్తిమతి-సుభగ-భోగమాలిని-కళావతి-కాంతి మతి-కమల-జయవతి-అని ప్రథమనుండి సంబోధనాంతమగు విభక్తులకు అధిదేవతలు. ఈ క్రమమునుబట్టి పై విభక్తి పద్యములలోగూడ ప్రథమాది

సంబోధనాంతమగునట్లుగా విభక్తుల క్రమమును ప్రయోగింపనగునని తోచు చున్నది. విశేషములకై బసవుదాహరణాది కావ్యములను పరిశీలించి గ్రహింపనగును.

షట్ప్రత్యయంబులు.—

క. క్రమమునఁ బ్రస్తారము న
ష్టము నుద్దిష్టమును వృత్తసంఖ్యయు మఱి పెం
పమరు లగ క్రియయును న
ధ్వము లన షట్ప్రత్యయములు దనరు ముకుందా! 65

ల. వ్యా:- 1) ప్రస్తారము 2) నష్టము (దీనినే నష్టలబ్ధియని వ్యవహారమున నందురు. ఈ నామమే అన్వర్థము) 3) ఉద్దిష్టము. 4) వృత్తసంఖ్య 5) ల-గ-క్రియ 6) అధ్వము. (దీనినే అధ్వప్రక్రియ అందురు). ఈ ఆరును షట్ప్రత్యయము లనబడును 'పెంపు-అమరులగక్రియ' అనుటచే అందు భేదములు గలవని సూచితము. (విశేషము ల-గ క్రియ వద్ద చూడుడు)

ప్రస్తారము :—

క. చాలఁగ సర్వగురువు లిడి
లాలితముగ గురువుక్రింద లఘువును వలప
ల్లోలి సమంబులు డాపలి
వ్రాలకు గురువులను నిలుపఁ బ్రస్తారమగున్. 66

ల. వ్యా:- 26 ఛందములలో ఏన్నవఛందమునకు ప్రస్తారము చూపదలచిన అన్ని గురువులను వరుసలో వ్రాసి-రెండవ పంక్తిలో గురువు క్రింద లఘువు-లఘువు క్రింద గురువు వ్రాయుట ఆరంభించవలెను. ఈ రెండవ వరుసలో లఘువు మొదటిసారిగా వచ్చిన తరువాత మిగిలిన పంక్తి అంతయు పై మొదటి పంక్తిలో నున్నది ఉన్నట్లుగా ఇందును వ్రాయవలెను. ఇట్లు సర్వలఘువులు గల పంక్తి వచ్చువరకు వ్రాసినచో ప్రస్తారమగును. ఉదాహరణమునకు 5వఛందము యొక్క-ప్రస్తారము.

| | | | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|---|
| | U | U | U | U | U | U | U | U | U | I |
| I | I | U | U | U | U | I | U | U | U | I |
| | U | I | U | U | U | U | I | U | U | I |
| II | I | I | U | U | U | I | I | U | U | I |
| | U | U | I | U | U | U | U | I | U | I |
| | I | U | I | U | U | I | U | I | U | I |
| | U | I | I | U | U | U | I | I | U | I |
| III | I | I | I | U | U | I | I | I | U | I |
| | U | U | U | I | U | U | U | U | I | I |
| | I | U | U | I | U | I | U | U | I | I |
| | U | I | U | I | U | U | I | U | I | I |
| | I | I | U | I | U | I | I | U | I | I |
| | U | U | I | I | U | U | U | I | I | I |
| | I | U | I | I | U | I | U | I | I | I |
| | | I | I | I | U | U | I | I | I | I |
| IV | I | I | I | I | U | I | I | I | I | I |

(I ఒకటవ ఛందమునకు ప్రస్తారము. II రెండునకు III మూడునకు IV నాలుగునకు ప్రస్తారములగును.) ఈరీతిగా ప్రస్తరింపవలెను.

నష్టలబ్ధి :—

క. సరు లర్ధించినచోటుల
 నరయఁగ లఘువులను బేసులం దొక టిడి చె
 చ్చెర నర్ధించిన చోట్లఁ
 గురువుల నిడ నష్టలబ్ధి కుంజరవరదా! 67

ఇం. వ్యా:- ఇన్నవ ఛందమున-ఇన్నవ వృత్తమునకు గణములేవి? అను ప్రశ్నను సమాధానించుటకై 'నష్టలబ్ధి' అను ప్రత్యయము చెప్పబడుచున్నది. అనగా నష్టమైన=తెలియని—వృత్త గణములయొక్క లాభము దీనిచే గలుగును. కావున నష్టలబ్ధియని పేరు. ఇందు వృత్తము యొక్క సంఖ్యను రెండుచే భాగించుచుండవలెను. సరిసంఖ్యను భాగించునపుడు లఘువుగాను-బేసి సంఖ్యను భాగించునపుడు గురువుగాను గుర్తించవలెను. బేసి సంఖ్యను భాగించునపుడు ఒకటి కలిపి భాగించవలెను. కానిచో పూర్ణసంఖ్యగా భాగింపబడదు. అట్లు కలిపి భాగించునప్పుడు దానిని బేసి సంఖ్యగా గుర్తించి గురువుగా గుర్తింపవలెనని భావము. 5వ ఛందమున 30-29-లకుదాహరణ

| | | | | | |
|---|---|---|---|---|---|
| 2 | 30 | I | 2 | 29+1 30 | U |
| 2 | 15+1= 16 | U | 2 | 15+1 16 | U |
| 2 | 8 | I | 2 | 8 | I |
| 2 | 4 | I | 2 | 4 | I |
| 2 | 2 | I | 2 | 2 | I |
| | 1 | | | 1 | |

ఇందు అయిదవ ఛందమున ప్రశ్నించినందున అందు 1పాదమునకు అయిదువర్ణములే ఉండునుగావున గురులఘువులవరున అయిదు వచ్చువరకు భాగింపబడినది. ఇట్లు చేయగా 30వ వృత్తమునకు I U I I I, 29వ వృత్తమునకు U U I I I, (అనగా జలల, తలల,) గణములని సమాధానమువచ్చును. ప్రస్తారమున పరిశీలించి చూడవచ్చును. ఇట్లే 8వఛందమున 30వ వృత్తమే అగుచో గురులఘువులు ఎనిమిది వచ్చువరకు భాగింపనగును.

| | | | | | |
|---|---|---|---|---|---|
| 2 | 30 | I | 2 | 2 | I |
| 2 | 15+1<br>16 | U | 2 | 1+1<br>2 | U |
| 2 | 8 | I | 2 | 1+1<br>2 | U |
| 2 | 4 | I | 2 | 1+1 | U |

ఈ రీతిగా గుర్తింపనగును. అనగా I U I I I U U U-'జసగగ' ఈ వృత్తమున గణములు.

ఉద్దిష్టము :—

క. ఒక్కటి మొదలుగ నినుమ
డ్లెక్కినచో లఘుయుతంబు లిన్నియుఁ బ్రోఁగై -
యొక్కటి కలియఁగఁ దోఁచును
గ్రక్కున నుద్దిష్ట మిత్తు కార్ముకజనకా! 68

అ. వ్యా:- ఉద్దిష్టము=ఉద్దేశింపబడినది. అనగా ఒక గణసముదాయము లేక గురులఘువుల వరుసను చూపి ఇది ఏ ఛందమున ఎన్నవ వృత్తము? అను ప్రశ్నమునకు సమాధానమునకై ఈ ప్రత్యయము చెప్పబడినది.

ఇందు గురులఘువుల క్రమమును వేసి—ఒకటి నుండి రెట్టింపు చేయుచు ఆ క్రమము పూర్తియగువరకు సంఖ్యలను వేయవలెను. అందు లఘువుల స్థానములలో నున్న సంఖ్యలను కూడి-దానికొకటి కలుపగా వచ్చు సంఖ్య ఆ వృత్తము యొక్క సంఖ్యగాగలదు.

గురులఘువుల మొత్తము సంఖ్య ఛంద స్సంఖ్య అగును. ఉదాహరణము.

'IIUII' అనుదానిలో గురులఘువుల మొత్తము 5 గావున ఇది అయిదవ ఛందము.

1-2-4-8-16 ఇందు 4 గురుస్థానమున బడినందున దానిని విడిచి లఘుస్థాన సంఖ్యలను కూడగా 1+2+8+16=27+1=28 ఇది అయిదవ ఛందమున 28వ వృత్తము. ఇట్లే

UUUUU = ఇందు లఘువులు లేనందున-ఒకటి కలుపగా-ఒకటవ వృత్తముని తేలును.

IIIII= ఇందు గురువులు లేనందున 1+2+4+8+16= 31+1=32వ వృత్తము.

ప్రస్తారములో చూచి గమనింపవచ్చును. ఇనుమళ్ళెక్కుట=రెట్టింపు చేయుట; ప్రోగై=ఏకరాశియై.

వృత్తసంఖ్య :—

క. చేకొని ఛందోవర్ణము
లేకాదిద్విగుణితముగ నిడి కడలెక్కం
బ్రాకటముగ రెట్టించిన
శ్రీకరముగ వృత్తసంఖ్య శ్రీనరసింహా! 69

ల. వ్యా:- ఇన్నవఛందమున ఎన్ని వృత్తములు పుట్టును? అను

ప్రశ్నమునకు సమాధానించుటకై వృత్తసంఖ్యయను ప్రత్యయము చెప్ప బడినది. ఇందు ఒకటి మొదలుగా-ఎన్నవ ఛందమున వృత్తసంఖ్యను తెలియగోరితిమొ-అన్ని మారులు ఒకటినుండి రెట్టింపు చేయుచు సంఖ్యలను వేసకొని ఆ చివరి సంఖ్యను రెట్టింపు చేసినచో ఆ సంఖ్య ఆ ఛందము నందలి వృత్తసంఖ్యను తెలుపును. 5ఛందమున కుదాహరణము.

$1\times 2=2\times 2=4\times 2=8\times 2=16$ దీనిని రెట్టింపగా 32.
(1) (2) (3) (4) (5)

ఇది అయిదవ ఛందమున వృత్తసంఖ్య. ఇట్లె మిగిలినవి గూడ గుర్తింపనగును.

లగక్రియ :—

క. ఒకటి గలసిన ఛందపు
టక్కరముల దొంతి యిడి యుపాంతములతుదఁ
జక్కఁగ నొక్కొక్కటిలోఁ
గ్రక్కున నొడఁగూర్ప నగు లగక్రియ కృష్ణా! 70

ల. వ్యాః- ఇన్నవ ఛందమున ఏకగురుకవృత్తములెన్ని? ద్విగురుకము లెన్ని? త్రిగురుకములెన్ని? చతుర్గురుకములెన్ని? పంచగురుకములెన్ని? అవిగాని-ఏకలఘుకములెన్ని? ద్విలఘుకములెన్ని? ఇత్యాదిగాగల ప్రశ్నముల సమాధానించుటకై ఈ ల-గ-క్రియ చెప్పబడినది.

ఇందు ఎన్నవ చందమునుగూర్చి ప్రశ్నించితిమో దానికి ఒకటెక్కువ అగునట్లుగా వరుసలు వచ్చువరకు వేయవలెను 5 వఛందమునకే ఉదాహరణము.

1

1 - 1

1 - 2 - 1

1 - 3 - 3 - 1

1 - 4 - 6 - 4 - 1

1 - 5 - 10 - 10 - 5 - 1

ఇందు ఇటునటు-6 వరుసలు ఒకట్లున్నవి. పై పంక్తిలో 1 ప్రారంభించి, రెండవ పంక్తిలో అదే అంకెను ప్రారంభించి పై పంక్తిలో వేరొక అంకె లేనందున మరల దానిని వేసి రెండవ పంక్తిని పూర్తి చేయుట జరిగినది. మూడవ పంక్తిలో పై రెండవ పంక్తిలోని ఒకటితో ప్రారంభించి -పై పంక్తిలోని తరువాతి అంకెను కలిపి రెండువేసి-మరల చివరి అంకె అయిన ఒకటివి వేసి పూర్తిచేయుట జరిగినది. నాల్గవ పంక్తిలో పై ఒకటితో ప్రారంభించి-ప్రక్కనున్న సంఖ్యతో కలిపి మూడువేసి-మరల 2-నకు ప్రక్కనున్న ఒకటివి కలిపి మూడువేసి చివరి అంకెను గూడ దింపి పూర్తిచేయుట జరిగినది. అయిదవపంక్తిలో పైఒకటితో ప్రారంభించి -ప్రక్కనున్న మూడు కలుపగా వచ్చిన 4వేసి-మూడుకు ప్రక్కనున్న మూడును కలిపి 6వేసి—మూడుకు ప్రక్కనున్న ఒకటివి కలిపి నాలుగు వేసి-చివరి అంకెను యధాతధముగా దింపుటకై ఒకటినివేసి-పూరించుట జరిగినది. ఆరవపంక్తిలో పైనున్న ఒకటివివేసి ప్రక్క నున్న 4నుకలిపి 5 వేసి-మరల ఈనాలుగు సంఖ్యకు ప్రక్కనున్న 6నుకలిపి 10వేసి—ఆరుకు ప్రక్కనున్న 4ను కలిపి 10 వేసి-మరల నాలుగుకు ప్రక్కనున్న ఒకటివి కలిపి 5వేసి-చివరి సంఖ్యను దింపి పూర్తిచేయుట జరిగినది. అయిదవ ఛందముగాన ఇట్లు ఆరు పంక్తులు వచ్చువరకు వేయగా-ఇందలి 1 సర్వ

గురువులుగల వృత్తములను సూచించును. 5 చతుర్గురువులను-10 త్రి గురువులను-మరల పది ద్విగురుకములను-5 ఏక గురుకములను—మరల ఒకటి నిర్గురుకములను-లేదా సర్వలఘువులను సూచించును. ఇందు రెండవ పంక్తి ఒకటవ ఛందమునకు-మూడవపంక్తి రెండవఛందమునకు,—నాల్గవ పంక్తి మూడవ ఛందమునకు-అయిదవ పంక్తి నాల్గవ ఛందమునకు పై విధముగ తెలుపును. ఇట్లే 26ఛందములకు చేయవచ్చును. లఘు-గురువుల జ్ఞానమును గూర్చిన క్రియగావున లగక్రియ అని ఈ ప్రత్యయమునకు సంజ్ఞ గలిగెను.

ఈ చక్రమునే మఱియొక రీతిలో చూపుట గలదు. వాస్తవమునకు రెండూ ఒకటే.

| | | | | | |
|---|---|---|---|---|---|
| 1 | | | | | |
| 1 | 5 | | | | |
| 1 | 4 | 10 | | | |
| 1 | 3 | 6 | 10 | | |
| 1 | 2 | 3 | 4 | 5 | |
| 1 | 1 | 1 | 1 | 1 | 1 |

ఈ చక్రమును రచించుటలో గల పద్ధతులను ఈ పద్యము స్పష్టముగా వివరింపలేదు.

క. తొలుత ప్రతి సర్వగురువగు
లలి నేకద్విత్రికాదిలఘుయుతవృత్తం
బులు వరప్రతతు లగుఁ జక్రా
కలితము లౌనెలవు లగు లగక్రియఁ గృష్ణా ! 17

ల. వ్యా:- మొదటిరాశి సర్వగురుకము. రెండవది ఏకలఘుకము. మూఁడవది ద్విలఘుకము. నాల్గవది త్రిలఘుకము. ఈరీతిగా పరిగణింపవలెనని తాత్పర్యము. 'తొలుతప్రతి' 'పరప్రతులు' అనువానితో గల'ప్రతి'శబ్దము రాశివాచకముగ గుర్తింపవలెను.

సగణలగక్రియాంక మగుచక్రము :—

చ. సగణలగక్రియాంక మగుచక్రమునం దొకఁడాదిగాఁగఁద
ద్విగుణము లడ్డవీథి నొదవింపఁగ వామగృహాంక సంఖ్యతో
నొగిఁదరువాతియిండ్ల ప్రతులొందదనధో౽ంకములన్ సమాధికం
బగుప్రతిమానుచుంగడమకొలప్రతుల్ దొరలించినిల్పఁగాన్. 72

గీ. ఇందు సమమగునది తొల్తయిండ్ల వ్రాయఁ
బడిన సంఖ్యతో సమమైనఁ బ్రతికిఁ జేసు
సధిక మగునది వృత్తసంఖ్యాధికంబు
వ్రాయ రివి రెండు ప్రతులచక్రములయందు. 73

ల. వ్యా:- పై చక్రమున ఎన్ని గురువులుగల—లేక ఎన్ని లఘువులు గల వృత్తములు ఆ ఛందమున ఎన్ని గలవు? అను ప్రశ్నకు సమాధానము చూపబడినది. అందు అన్ని గురువులు గల వృత్తముల క్రమ సంఖ్య గూడా అనగాఏఏ వృత్తముల సర్వ గురుకములు —ఏఏ వృత్తములు ఏక లఘుకములు అను ప్రశ్న కిందు సమాధానము చూపబడును. దీనిని సగణ లగ క్రియాంకమగు ప్రత్యయముగా వ్యవహరించెదరు. దీనిని సంస్కృతమున వృత్తరత్నాకరాదులలో 'పతాకోద్బావవిక' అని వ్యవహరించుటగలదు. ఈ చక్రమున ఏ ఛందమునకీ ప్రక్రియచేయదలచితిమో దానికొకటి కలిపి అన్నిస్థానములలో వరుసగా

ఒకటినుండి రెట్టింపు చేయుచు అంకములను కూర్చవలెను. రెండవ వరుస నుండి ఎడమ సంఖ్యను రెట్టింపుచేయుచు ఒకటి తగ్గించుచు కుడిప్రక్క వేసికొనుచుండవలెను. చివరి సంఖ్యను దాటివచ్చిన సంఖ్యను మాత్రము వేయరాదు. ఇట్లే మూడవవరుసలో గూడ వేయవలెను. ఆవరుసలో చివరి సంఖ్యనుదాటని అంకెలను వేసిన తరువాత పై వరుసలో నున్న రెండవ స్థానపు అంకెను ద్విగుణముచేసి యథాతథముగ వేయవలెను. పిదపదానిని రెట్టించి ఒకటి తగ్గించి వేయు చుండవలెను. ఈరీతిగ పై వరుసనంతను క్రింద వరుసలో కూర్చవలెను. ఎప్పుడైనను చివరి (వృత్త సంఖ్యను తెలుపు) సంఖ్యనతిక్రమింపకుండగా కూర్చవలెను. ఇట్లు వేసిన ఈ చక్రములలో మొదటి వరుసలో గల సంఖ్య సర్వగురుకవృత్తమును రెండవ వరుసలో గల సంఖ్యలు ఏకలఘుకములను-మూడు వరుసలలో గల సంఖ్యలు ద్విలఘుకములను సూచించును. చివరివరుసలోగల సంఖ్య నిర్గురుకము లేదా సర్వలఘుకమును సూచించును. 5వఛందమునకుదాహరణము. కావున 6వరుసలు ద్విగుణితాంకములను వేయవలెను.

1) 5వ ఛందములో 1వ వృత్తము సర్వగురుకము.

2) ఈ సంఖ్యలు గలవి ఏకలఘుకములులేక చతుర్గురుకములు

| | | | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|---|
| 1 | | | | | | | | | | 1) |
| 2 | 3 | 5 | 9 | 17 | | | | | | 2) |
| 4 | 7 | 13 | 25 | 6 | 11 | 21 | 10 | 19 | 18 | 3) |
| 8 | 15 | 29 | 14 | 27 | 26 | 12 | 23 | 22 | 20 | 4) |
| 16 | 31 | 30 | 28 | 24 | | | | | | 5) |
| 32 | | | | | | | | | | 6) |

3) ఈ సంఖ్యలు గలవి ద్విలఘువులు లేదా త్రిగురుకములు

4) ఈ సంఖ్యలు గలవి త్రిలఘువులు లేదా గురువులు

5) ఈ సంఖ్యలు గలవి చతుర్లఘువులు లేదా ఏక గురుకములు.

6) 32వ వృత్తము పంచ (సర్వ)లఘుకము లేదా నిర్గురుకము అని గ్రహింపనగును.

ఈ చక్రమునే ఈ క్రింది విధముగా గూడ వేయుదురు వాస్తవ మునకీ రెండు విధములలో భేదములేదు.

| | | | | | |
|---|---|---|---|---|---|
| 1 | 2 | 4 | 8 | 16 | 32 |
| | 3 | 7 | 15 | 31 | |
| | 5 | 13 | 29 | 30 | |
| | 9 | 25 | 14 | 28 | |
| | 17 | 6 | 27 | 24 | |
| | | 11 | 26 | | |
| | | 21 | 12 | | |
| | | 10 | 23 | | |
| | | 19 | 22 | | |
| | | 18 | 20 | | |

ఈ చక్రమును రచించుటను తెలుపు ఈ పద్యములు గూడ సంపూర్ణార్థమును స్పష్టపరచుటలేదు.

వ. సుప్రతిష్ఠకు లగక్రియాచక్రోద్ధారం బెట్టిదనిన. 74

అ. వ్యా:- స్పష్టము. సుప్రతిష్ఠ-5వ ఛందము.

చ.మునుగలయొండు రెండునిటమూఁడుగమూఁడును రెండునై
దునై,దును నట నాల్గుతొమ్మిదగుఁదొమ్మిది నెన్మిదియుం బదే

డుగా, ననువగు పం_క్తి రెండు మొదలై నవి నాల్గిట నాలుగా
డిగా, నెనిమిదియుం దదాదికము లెల్లఁ బబాఆటఁ గూడఁగా
నగున్. 75

అ. వ్యా:- ఇందు పై ప్రక్రియలో రెండవవరసకు అంకెలు వివరింపబడి
నవి. ఇట్లె మిగిలిన వరసలతో వేసికొనవలెనవి చెప్పినాడు.

అధ్వప్రక్రియ :—

క. తిరముగ ఛందోఽక్షరములు
నురుతరముగ వృత్తసంఖ్యయను ద్విగుణము లై
పొరి నొక్కొక్కఁడు తొలఁగఁగఁ
బరిశిష్టాంగుళము లధ్వభాగ ముపేంద్రా ! 76

అ. వ్యా:- ఇన్నవ ఛందమునకు ప్రస్తారము వేయవలెనన్నచో ఎంతప్రదే
శము గావలె? నను ప్రశ్నకు సమాధానము ఈ ప్రత్యయముచే చెప్పబడి
నది. దీనిని అధ్వ ప్రక్రియ అని అందురు.

ఛందమున పాదమునకు గల అక్షరసంఖ్య-అందలి వృత్తసంఖ్య-లను రెట్టింపుచేసి ఒకటి తగ్గించి అన్ని అంగుళములు కావలెనని గ్రహింపవగును. 5ఛందమునకుదాహరణము అయిదవ ఛందమున పాదమునకు అయిదక్షరములుండును.కావున $5\times 2=10-1=9$.9అంగుళములవెడల్పు. ఇందు 32వృత్తములు పుట్టును. $32\times 2=64-1=63$ అంగుళముల పొడవు ప్రదేశములో 5వ ఛందముయొక్క ప్రస్తారమువేయనగును ఇందు అంగుళము=గురువునుగాని-లఘువునుగాని వ్రాయుప్రదేశము అని గ్రహింపవగును. అట్లె గురులఘు చిహ్నములకు మధ్యనుండు కాళీప్రదేశమును గూడ అంగుళశబ్దముచే గ్రహింపనగును. దీని ప్రయోజనము స్పష్టార్థమనియె తోచుచున్నది.

సమవృత్తముల వెలసు :—

క. కడపటివృత్తంబుల యిను
   మడి లోపలఁ బ్రథమవృత్తమండలిఁ దీర్పన్
   వడినిష్టచ్ఛందంబులఁ
   బొడమినవృత్తముల వెలసు పొలుపగుఁ గృష్ణా 77

ల. వ్యా:- ఇన్నవఛందము వరకు గల అన్ని ఛందములలోను పుట్టు మొత్తము వృత్తములెన్ని? అను ప్రశ్నమునకు సులభముగా సమాధానించు రీతి ఇందు చెప్పబడుచున్నది. 5వ ఛందమువరకు గల 5 ఛందములయందు పుట్టు వృత్తముల మొత్తము సంఖ్య ఎంత అనునప్పుడు—: 5వ ఛందమున మాత్రము పుట్టు వృత్తముల సంఖ్య 32, దీనిని రెట్టింపు చేయగా 32×2=64 ఇందు ప్రథమ వృత్తమండలి=ఒకటవ ఛందమున ఏర్పడిన వృత్తసంఖ్య=2 దీని తగ్గింపగా 64—2=62 అని సమాధానము- ప్రత్యక్షముగా కలిపి చూసినను అదే సమాధానము వచ్చును-

| | | |
|---|---|---|
| 1వ | ఛందమున | 2 |
| 2వ | " | 4 |
| 3వ | " | 8 |
| 4వ | " | 16 |
| 5వ | " | 32 |
| | | 62 |

ఇది సమవృత్తములవెలసు-అని పేర్కొనబడినది.

దీనిని ఆశ్వాసాంత గద్యలో సప్తమ ప్రత్యయవి అనంతుడవినాడు.

మఱియు ఛందోవృత్తముల వెలసు :—

చ. ఒగిఁబదుమూఁడుకోటులునునొప్పఁగనల్వదిరెండులక్షలున్
దగఁ బదునేడు వేలు నుచితంబుగ నవ్వల నేడునూటిపై
నగణితవైభవా యిరువదాఱు గదా సమవృత్తభేదముల్
ప్రగుణితలక్షణస్ఫురణఁ బంచినఛందము లిర్వదాఱిటన్. 78

లి. వ్యా:- ఇఱవదాఱు ఛందములలో పుట్టిన సమవృత్తముల సంఖ్య చూప బడినది. ఈ పద్యము 2వ ఆశ్వాసమున 8వ పద్యము. ఇచట మరల చెప్పబడినందున పునరుక్త మనదగియున్నది.

గద్యము. ఇది శ్రీవాణీచరణప్రసాదలబ్ధవాగ్వైభవతిక్కనామాత్యతనుసంభవ సుకవిజనవిధేయ యనంతనామధేయప్రణీతం బైనఛందోదర్పణంబునందు జాతిలక్షణలక్షితంబు లగు కందంబులును, మాత్రాలక్షణయుక్తంబు లగుగీతులును సీసంబులు నుత్సాహము దరువోజయు నక్కరయు షట్పదయుఁ ద్విపదయు మంజరియుఁ జౌపదయు రగడలును జాతు కావ్యప్రమాణంబులును, ఉదాహరణంబులును, వట్రువృత్తయంబులును, సప్తమ్రవత్యయం బైనసమవృత్తముల వెలసు తెలుంగు నన్నది తృతీయాశ్వాసము.

—★—

శ్రీ ర స్తు

# ఛందోదర్పణము

## చతుర్థాశ్వాసము

—0—

దోషాధికారము :

శ్రీధర తనురుచివిజితప
యోధర యనవరతఘోషయోషిత్పరివీ
తాధర తల్పీకృతవసు
ధాధర రిపుభయద ఘనగదాధర కృష్ణా ! 1

క. జగమున దోషవివర్జిత
ముగఁ జెప్పఁగవలయుఁ గావ్యములు సత్కవు ల
ట్లగుటఁ దశదోషమ్ములు
తగఁ జెప్పెదఁ బూర్వకవిమతంబుగఁ గృష్ణా ! 2

అ. వ్యా:- కావ్యము దోషరహితముగా ఉండవలెను. దోషములు దశవిధములు.

దశదోషములు :

గీ. పదియుఁ గీడుఛందోయతిభంగములు వి
సంధికము పునరుక్తి సంశయ మపక్ర
మంబు వ్యర్థ మపార్థము మఱి విరూపి
తాపశబ్దవిరోధంబు లనఁగఁ గృష్ణ ! 3

అ. వ్యా:- 1) ఛందోభంగము 2) యతిభంగము 3) విసంధి 4) పునరుక్తకము 5) సంశయము 6) అపక్రమము 7) వ్యర్థము 8) అపార్థము

9) అపశబ్దము 10) విరోధము. ఇందు అపశబ్ద, విరోధములు పెక్కు రీతులు గలవు. మీద వివరింపబడును.

1. ఛందోభంగము :—

క. ఛందోభంగం బగు గురు
వొందెడునెడ లఘువుగాఁ బ్రయోగించుట గో
విందయనిపలుకుచోట ము
కుంద యనుచుఁ బలుక నిట్లు కుంజరవరదా ! 4

లఘు వ్యా:- గురులఘువులను విపర్యాసముగ ప్రయోగించినచో ఛందోభంగ మగును. గోవింద-అనదగిన చోట 'ముకుంద'-అనుట అనగా తగణము ప్రయోగింపదగియుండగా జగణమును ప్రయోగించుట అని భావము.

2. యతిభంగము :—

ఆ.వె. విమలకమలనేత్ర విశ్వలోకస్తోత్ర
విమలదైత్యకులవినాశ యనుచు
వలయుచోట లేక వడి యొండుచో నుండఁ
బలికిరేని యతిభంగ మండ్రు. 5

లఘు వ్యా:- యతి ఉండదగిన స్థానమున లేకుండుట-లేక-ఇతరస్థానమునం దుండుట-అనిరెండు విధములుగా యతి భంగదోషమేర్పడును. ఇందు రెండవ పాదమున 3వగణము మొదటివర్ణము యతిస్థానము. అచ్చట 'నా' అనువర్ణము పాదాదియందుగల 'వి' అను వర్ణమునకు మిత్రవర్ణము కాదు కావున యతి భంగమైనది. (ఇందు ఇతర స్థానములలో నుండుటను దోషముగా చెప్పరాదు. నియతస్థలములో -నియతవర్ణమైత్రి లేకుండుటయే యతి భంగమనదగును.)

3. విసంధికము :—

ఆ.వె. అమృత ఉదధిశయన అమర ఈశానుజ
అబ్జమందిరాస్య అబ్జమిత్ర
అనుచు నిట్లు సంధి నెనయనిశబ్దముల్
దొరయుటయ విసంధిదోష మండ్రు. 6

ల. వ్యా:- ఒకపాదములోనున్న పదములకు సంధికార్యములను చేయ కుండుట విసంధియగును. ఇందు మొదటి రెండుపాదములలో యడాగమము లేకపోవుటచే విసంధి అయినది. ఇచ్చట కొందరు అమృత+ఉదధి యనుచో 'అమృతోదధి' అనికావలసియుండగా అమృత-ఉదధి అని ప్రయోగించుట విసంధియని భావించెదరు. అది యుక్తముగాలేదు. అచట సంధిలేకున్నను సమన్వయము కుదురును.

4. పునరుక్తకము :—

గీ. తొలుతఁ దా నెద్దియైనను బలికి మఱియు
నదియ పలికినఁ బునరుక్తి యండ్రు బుధులు
శబ్దపునరుక్తి పూర్వోక్తశబ్దమైన
నర్థపునరుక్తి యేకార్థ మైనఁ గృష్ణ ! 7

ల. వ్యా:- పునరుక్తి రెండు విధములు. శబ్దపునరుక్తి-అర్థపునరుక్తి.

గీ. శబ్దపునరుక్తి యగుఁ గాంతిచంద్రుఁ డని వ
చించి మఱి కాంతి చంద్రుఁ డటంచుఁ బలుక
నర్థపునరుక్తి యగుఁ గీర్తి నమృతకిరణుఁ
డని యశోమృగాంకుం డన నబ్జనాథ ! 8

ల. వ్యా:- కాంతి చంద్రుడను శబ్దము రెండు మారులర్థ భేదములేకయే
[illegible]

ల. వ్యా:- ఇల్లిల్లు=ప్రతియిల్లు, వీప్సకుదాహరణము. ఇటు వచ్చివచ్చి= పలుమారులు వచ్చి-ఆభీక్ష్ణ్యమునకుదాహరణము. ఇమ్మిమ్ము=తొందరగా లేక తప్పక ఇమ్ము క్రియసమభివ్యాహారమునకుదాహరణము. అర్థవిశేష ములున్నందున పునరుక్తిదోషముగాదు.

5. సంశయము :—

ఆ. వె. కడఁగి వానిఁ గదియఁగాఁ గదా నేఁడు నీ
కింతపట్టుగలిగె నిందువదన
యూరకున్నఁ గలదొకో యని సంశయా
ర్థముగఁ బలుక సంశయము ముకుంద ! 11

ల. వ్యా:- సందేహమునకు నిర్ణయము లేకుండగా రచించిన యెడల 'సంశయమ'ను దోషమగును.

6. అపక్రమము :—

క. పదమున నాభికమలమున
హృదయమునఁ బయోజభవ రతీశ్వరదివిష
న్నదు లుదయించెం గమలా
స్పదనకు నను వ్యుత్క్రమం బపక్రమ మయ్యెన్ 12

ల. వ్యా:- పదమున-నాభియందు-హృదయమందు, బ్రహ్మ-మన్మథ-దివిష న్నదులుదయించెను, అనుటలో పదమునదివిషన్నది-నాభియందు బ్రహ్మ-హృదయమందు మన్మధుడు ప్రాదుర్భవించినట్లు చెప్పవలసిన-ఆక్రమము విపరీతమైనది గావున అపక్రమమనుదోషమయినది.

7. వ్యర్థము :—

క. మును దాఁ బలికినమాటకు
ననుగుణములు గాక వ్యర్థ మగుమాటలతోఁ

బెనఁచిన పది వ్యర్థంబనఁ
జనుదోషం బనిరి కావ్యచతురులు కృష్ణా!

అ. వ్యా:- ముందు చెప్పిన విషయమునకు అనుగుణముగాని వ్యర్థమైనప ములు ప్రయోగించినచో వ్యర్థమనుదోషము అగును.

ఆ.వె. త్యాగి వగుదు నీవు తారంబు వెట్టవు
చేరి నిన్ను నడుగు వారు పెద్ద
యింతఁ గీర్తి ప్రాతియే యని యొరుఁ బల్క
వ్యర్థదోష మండ్రు వనజనాభ!

అ. వ్యా:- "నీవుత్యాగివి" అనివర్ణించుచు "తారంబువెట్టవు" అనుట తద గుణము కానందున వ్యర్థమనుదోషము. తారము=నాలుగు కాసుల నాణెము-ఒకజాతి ముత్తెము. దానిని గూడ పెట్టనివాడవని భావము. ( విరుద్ధమను దోషమనదగును. వ్యర్థమను దోషమునకు ఇది ఉదాహ ముగా గన్పట్టదు.)

ఆ.వె. ప్రేమ మెఱిఁగి వాఁడు బిగియుచు నున్నాఁడు
వానిఁ గననెయొల్ల వాఁడుఁ నాకుఁ
గూర్పఁ దెలుఁగు లేదొకో నాఁగ విరహిణి
యందు నిట్లు వ్యర్థ మమరుఁ కృష్ణ!

అ. వ్యా:- "నా ప్రేమ నెఱిగిన ప్రియుడు పట్టుదలను విడుచుటలేదు. నే వానిని చూచుటకైనను అంగీకరించను. వానిని నాకు గూర్చుటకు మార్గ రము లేదా? "అనుమాటలలో" వానిని చూడ నంగీకరించ"నను మ విరుద్ధముగానున్నను— విరహిణిగావున క్రోధసముద్భవమని తెలి చున్నందున వ్యర్థమైనను (విరుద్ధమైనను) తగియే యున్నదని భావమ

8. అపార్థము :—

క. కరిచర్మము గైరికశిల
సురగిరి యని సముదయార్థశూన్యపదంబుల్
బెరసిన నపార్థ మగు నది
జరగు మదోన్మత్తబాలచరితలఁ గృష్ణా! 16

ల. వ్యా:- ఏనుగు చర్మము-గైరికధాతుశిల-మేరుపర్వతము-ఈ తీరుగా అన్వయము కుదరని పదములున్నచో అపార్థము అనుదోషమగును. అప గత=అన్వయింపని-అర్థము గలది అను అర్థము చెప్పనగును.

9. అపశబ్దము :—

ఆ.వె. కనుఁగొనంగ నాదికవులకావ్యంబుల
లలితమైనలక్ష్యలక్షణముల
రూఢిగాని పెఱవిరోధోక్తు లపశబ్ద
సంజ్ఞికంబు లం్రదు జగతిఁ గృష్ణ! 17

ల. వ్యా:- ప్రాచీన కావ్యములందు లక్ష్యలక్షణములుగా ప్రసిద్ధమైనవానికి-శాస్త్రలక్షణములకు విరుద్ధముగా నున్నవాని అపశబ్దములని అందురు.'

వ.అవిమొయ్యవియనినంగుసంధి, దుస్సంధి, చుట్టుంబ్రావ, వైరి
వర్గంబు, కాకుదోషంబు, కుఱుచకాకు, తెనుంగనకుఁజొరని
సంస్కృతక్రియలంబెరయు దుష్ప్రయోగంబులుమఱియు
నిట్టిగ్రామ్యంబు లెన్నిగల వన్నియు నపశబ్దంబులు వాని
వివరించెద. 18

ల. వ్యా:- కుసంధి—దుస్సంధి-చుట్టుఁబ్రావ-వైరివర్గము-కాకుదోషము-కుఱు

చకాకు తెనుగున ప్రవేశింపని (భవద్గీర్ముఖ) శబ్దములను (అసమాసములో) తెనుగున ప్రయోగించుట—ఈ మొదలయినవి అపశబ్దదోషములు. వీనినె గ్రామ్యములనియు పేర్కొనినాడు. (అనియమాద్గ్రామ్యంహి-అని చింతామణి.- నియమాభావతస్తుతత్ అని అధ్వరణి కారికలు అగ్రామ్యమునకు నిర్వచనము చూపినవి.)

కుసంధి :—

క. మొదల నికారముపైన
 చ్చొదవి యకారముగ దీనియొడయం డిది యె
 ట్లొదవె ననక దీనొండయం
 డిదెట్లొదవె ననఁ గుసంధు లినశశినయనా! 19

లి. వ్యా:-(దీని+ఒక్కయదు=) 'దీనియొడయడు' అని ప్రయోగింపవలసియుండగా 'దీనొడయడు' అని సంధిచేయుటకు సంధి. అనగా శాస్త్రమున గాని ప్రయోగములందుగాని ఇట్టి ఇకారమునకు సంధిచేయుట కన్పడదు. అట్టి సంధిని చేయుటచే కుసంధి. ఒడయడు=స్వామి-ప్రభువు. ఇది యెట్లొదలె - ఇదేట్లొదలె ఇది శబ్దైకారమునకు సంధి వికల్పము గావున ఇదిసాధు ప్రయోగమే. దీనిని గూడ కుసంధికుదాహరించుట ప్రామాదికము.

దుస్సంధి :—

క. క్షితి స్వరసంధి నకారం
 బతిశయముగ నతఁడు నతఁడు ననుచో నతఁడు
 న్నతఁడు నని యూఁది పలికిన
 సతతము దుస్సంధి యండ్రు సత్కవులు హరీ! 20

లి. వ్యా:- (అతడున్+అతడు=) అతడునతడు-అని గావలసియున్నది. 'అతడున్నతుడు' అని ప్రయోగించుట 'దుస్సంధి' అనబడును. (ఎన్నడు

నెన్ని ఇత్యాదిప్రయోగములున్నందున దీనిని దుస్సంధి అనఁబనిలేదని తోచు చున్నది. ఇందుకుసంధి-దుస్సంధులు ఏకార్థములుగా కన్పట్టుచున్నవి. భేదపరిగణనము యుక్తముగా గన్పట్టదు).

చుట్టుఁబ్రావ :—

మొద లాఱు వడ్డి మూఁ డనఁ
గదియింపక యెత్తి కట్టి ఖరమున నగువాఁ
డిదె వచ్చెడి నన నొగ్గై
యొదవిన యీచుట్టుఁబ్రావ లొల్లరు కృష్ణా! 21

అ వ్యా:- అశ్లీలార్థము భాసించినచో 'చుట్టుఁబ్రావ' అను దోషమగును. ఇందు మొదలు=మూలధనము, ఆరు ఆరు సంఖ్యగలది. వడ్డి-మూడుఁ అను నర్థములో ప్రయోగించినను, మొదలాఱు=సమూలముగా నశించు వడ్డిమూడు-అని అశ్లీలార్థము గోచరించుచున్నది. అట్లే 'ఖరమున నగు వాడు-, తీక్ష్ణముగనవ్వువాడు. అనుచోట 'ఖరమున' పదమునువేరుగా అన్వయించిన గాడిదపై (కూర్చొని) వచ్చువాడు-అనురీతిగా అశ్లీలార్థము గోచరించుచున్నది గావున అశ్లీలము.

ప్రావ=దోషము. చుట్టుఁబ్రావ అనుపదము అశ్లీలార్థక మెట్లయి నదో స్పష్టముగా తెలియుటలేదు. అనవసరముగా చుట్టు త్రిప్పి చెప్పుట యన్నబాగుండునేమొ? 'లక్ష్మీపతి' అనదగినచోట "గణపవాహన విరోధి తిండి బుట్టిన పడతిపెనిమిటి" ఇత్యాదులను చుట్టుఁబ్రావ అనుట యుక్త మని తోచును. పొడుపు కథలు మొదలైన వానిలో మాత్రము ఇవి యుక్త ములు

వైరివర్గము :—

ఆ. వె. తుదలు తెలుఁగుఁ జేసి యుదికె పుష్పపువిల్లు
పరంగ భూరుహంపుఁబండ్లు నాక
పుష్పవిల్లు నాఁగ భూరుహపండ్లు నా
వైరివర్గ మంద్రు వనజనాభ! 22

ల. వ్యా:- తెలుగువిభక్తి ప్రత్యయములను చేర్చి-సమపాదులలో సంస్కృత పదములను ప్రయోగింపవలసియుండగా-అట్టి ప్రత్యయములను చేర్చకుండగా- ప్రయోగించుట వైరివర్గము పుష్పము + విల్లు = పుష్పపువిల్లు-, భూరుహము + పండ్లు - భూరుహపుఁబండ్లు. ఇట్లు ప్రయోగింపవచ్చును. పుష్పవిల్లు - భూరుహపండ్లు ఇట్లు ప్రయోగించిన వైరివర్గమనబడును. (జానపదములందును-ఆధునికముగా వచ్చుగేయ-వచన కవిత్వములయందును ఇట్టి ప్రయోగములు చాలా కన్పట్టును.)

ఆ. వె. కోమటీంద్రునాఁగ భూమితీరనఁ బలు
గ్రహము లనఁగ వానకాల మనఁగ
వైరివర్గమైన వదల రిట్టివిలోక
రూఢిఁ జెల్లునని సరోజనాభ. 23

ల. వ్యా:— కోమటీంద్రుడు-భూమితీరు-పలుగ్రహములు—వానకాలము ఇట్టివివైరివర్గమైనను ప్రాచీన కవిప్రయోగా రూఢమైనందున దోషములుకావని భావము. ఈ ఉదాహరణములు వైరి వర్గమనుటలో నిమిత్తము గోచరింపదు. 'తురలు తెలుగుజేసి' అను పూర్వపద్యములోని లక్షణమునకివి విరుద్ధముగాలేవు.

గీ. మొదలితెలుఁగుపై సంస్కృతపద మొకండు
జరగు లోకరూఢిని సమాసంబు చొరదు
వూని ముజ్జగంబులు నన, బోలుఁ గాని
యతఁడు ముజ్జగద్వందితుఁ డనఁగఁ జనదు. 24

ల. వ్యా:- తెలుగు పదముతో సమాసమునొందిన సంస్కృతపదముతో వేరొక సంస్కృతపదము సమసింపరాదు. 'ముజ్జగములు' మూడు+జగ ములు) ఇట్టి పదములోని 'జగత్.' పదము వేరొక సంస్కృత పదమగు వందిత శబ్దముతో సమసంపనందున 'ముజ్జగద్వందితుఁడు' ఇత్యాదులు ప్రయోగింపతగవు.

కాకుదోషము :—

క. పొలుపుగఁ బొగాడదండలు
లలన ముడిచినక్ మకార లాంఛనుఁ డొందెక్
జలమునఁ జెఱాకువి ల్లన
కల నిడుదలఁ గాకు దోషమండ్రు ముకుందా! 25

ల. వ్యా:- బొగడ దండలు-మకర లాంఛనుడు-చెఱకువిల్లు-ఇత్యాదులు యుక్తములు .

బొగాడ - మకార - చెఱాకు - అనురీతిగా లేని దీర్ఘములను ప్రయోగించుటచే కాకు దోషమగును. (దీనిని కాకు దోషమనుటలో నామేచిత్య మున్నట్లు దోచదు. కాకువులలో సర్వభేదము వంటి స్వరభేదముఅర్థ విశేషములేని చోటునగూడ ప్రయోగించుట అని అర్థముచెప్పి సరిపెట్టుకోదగి యున్నది.)

కుటచకాకు :—

క. ఎలుఁగుపడ నీవు చెపుమా
యెలిక వనుచు నసవడితిమి యెమి నివు నయెడక్

చలుఁజలు ననునిడుపులు గుఱు
చలు సేసినఁ గుఱుచకాకు చను నిది కృష్ణా! 26

ల. వ్యా:- ఏలిక-ఆసపడు-ఏమి - నీవు-చాలుఁజాలు - నాయెడన్- ఇత్యాది పదములను దీర్ఘములను హ్రస్వములుగాచేసి ప్రయోగించుట కుఱుచకాకు దోషమనబడును. నిడుపులు=దీర్ఘములు, కుఱుచలు=హ్రస్వములు.

దుష్ప్రయోగము :—

క. సత్వరము నృపస్య పదం
గత్వా యాతఁడు విహాత్య కంటకుల సఖీ
భూత్వా మెలఁగెడు నన్నఁ గ
విత్వవిదులు దుష్ప్రయోగవిధ మండ్రు హరీ! 27

ల. వ్యా:- నృపస్య, పదం, గత్వా, విహాత్య, సఖీభూత్వా, అనునవి సంస్కృత పదములు. సత్వరము-ఆతడు-కంటకుల-మెలగెడు అనునవి తెనుగు పదములు.

పై సంస్కృత పదములు తెలుగు విభక్తులను పొందకుండగ-సంస్కృత విభక్తి ప్రత్యయాంత రూపములు గలిగి తెలుగు పదములతో కలిసి అన్వయించునట్లు ప్రయోగించుటచే ఇది దుష్ప్రయోగమగును. (ఇట్టి ప్రయోగము మణిప్రవాళ శైలిలో మాత్రము సమ్మతమే- అని యెరుంగవలెను.)

వ, సంస్కృతవిభక్తులయ్యును దెనుఁగునకుఁజెల్లుసుప్రయోగం
బెట్టిదనిన :— 28

ల.వ్యా. :- స్పష్టము.

క. సిక్కు మగు సుప్రయోగము
ధిక్కృతదురితాయ భగవతేఽస్తు నమో యం

చక్కడ నీకును నమరులు

ప్రొక్కుదు రని తిట్టుబంతములఁ గూర్ప హరీ! 29

ల. వ్యా:- "ధిక్కృతదురితాయభగవతేస్తునమో" అను వాక్యము-'అంచు' అను 'అనుకరణము'తో గూడినందున--ఇది దోషముగాదు. అట్లే నీకు అమరులు ప్రొక్కుదురు' అనువాక్యములో-'అమరులు' పదము-తెలుగు విభక్తి ప్రత్యయ వికారములను గలిగియున్నందున దోషముగాదు. ఇట్లు ప్రయోగింపవలెను గాని పూర్వోక్తముగా గాదని తాత్పర్యము. ఇంతటితో అపశబ్ద వివరణము పూర్తియైనది.

10. విరోధములు :—

క. సమయవిరోధమ్మును నా

గమలోకవిరుద్ధములును గాలవిరోధ

క్రమము కళాదేశవిరో

ధములును జొరకుండఁ జెప్పఁదగుఁ గృతుల హరీ! 30

ల. వ్యా:- విరోధము_సమయ, ఆగమ, లోక, కాల, కళా,దేశ, (ముఖ) భేదములచే పలు విధములు. అట్టి విరోధములను పరిహరించవిచో విరోధము అను దోషము కలుగును. కావున అట్టి దోషములు కలుగకుండగా రచింపవలెను.

సమయవిరోధము :—

క. సందులఁ గుండలముల్ గుడి

నందిని శివలింగమును నొసల భూతియుఁ బెం

పొందఁగ నొకదరిచేసి మ

రుం దెగడెను నన సమయవిరోధము కృష్ణా! 31

ల. వ్యా:- దరిచేసి=దీనుడు పిసివిగొట్టువాడు 1 సంధి=భుజమునకు

మోచేతికి నడిమిభాగము. ఒక పిసివిగొట్టువాడు కుండలములను ధరించుట; శివలింగమును భూతియు ధరించుటచే వ్రతపరాయణుఁడు అని తెలియు చున్నందున-అట్టివాడు మన్మధుని దూరుట-అనునది సమయవిరుద్ధము.అట్లే కుండలములను 'సందుల' ధరించుటయు-(కుండలములు=కర్ణాభరణములు) సమయవిరుద్ధమే. సమయము=ఆచారము-నియమము-శాస్త్రము-కట్టుబాటు-హద్దు- - - 1 కావున ఇది సమయవిరోధమను దోషము.

ఆగమవిరోధము :—

క. ఎక్కుడిధర్మము హింసయ
నిక్కు మనుచు వృత్రవధకు నిర్జరపతియుం
ద్రొక్కె దయపేర్మి ననవుడు
నక్కడ నాగమవిరోధ మంద్రు మునీంద్రా! 32

ల. వ్యా:- ఆగమము=శాస్త్రము- 'హింసయనిక్కము' అనుచు-దయతో వృత్రవధకు నిర్జరపతియుం ద్రొక్కె అనుటలో 'హింసయనిక్కము'అను మాట శాస్త్రవిరుద్ధము. హింసజేయరాదని శాస్త్రవచనము. త్రొక్కు=ప్రవర్తించు, ఇచ్చుట కొందరు. 'ఎక్కుటి ధర్మమహింసయు, నిక్కమనుచు వృత్రవధకు నిర్జరపతియుందెక్కెదయ పేర్మి' అని పాఠాంతరమును కల్పించి వృత్రవధఇంద్రుడు చేసినట్లు వేదపురాణములలో నున్నదిగావున దానికి భిన్నముగా చంపలేదనుట వేదపురాణ విరుద్ధమగుటంజేసి ఆగమ విరోధమని వ్యాఖ్యానించిరి. దుష్టులను-రణరంగమున శత్రువులను-వధించుట-హింసయనుట యుక్తముగానందున పైవ్యాఖ్య యుక్తముగాదని తోచు చున్నది, ప్రసిద్ధపాఠము కుదురుచుండగా పాఠాంతర కల్పనాక్లేశము కూడ.

కళావిరోధము :—

క. తాళము పట్టక చదువుక్
బోలఁగఁ బుస్తకము జేత ముట్టక పాడుక్
మేలితనిజాణతన మన
నోలి నిది కళావిరోధ ముదధివిహారా! 33

ల. వ్యా:- 'తాళము పట్టకుండగా చదువును-పుస్తకము చేతముట్టకుండగా పాడును' అని వర్ణించుటలో తాళము-పుస్తకము పాడెడివానికి-చదువువానికి చెప్పవలసియుండగా విరుద్ధముగా వర్ణించుటచే ఆయా కళల సంప్రదాయములకు విరుద్ధము గావున-కళావిరోధము.

దేశవిరోధము :—

క. బహుకూపతటాకోదక
మహితము మరుదేశ మని సమర్థించిన ని
మ్మహి నదిదేశవిరోధా
వహ మంత్రుకవీంద్రు లమృతవారిధిశయనా! 34

ల వ్యా:- మరుదేశము=ఎడారి-నీరులేనిచోటు, అట్టి దేశము బహుకూపతటాకోదకమహితము" అని వర్ణించుట దేశ విరోధము.

క. ఇట్టివి దశదోషము లనఁ
బట్టగుఁ గృతులందు నివియ భాసురముగఁ జే
పట్టుదురు ధీరు లౌక్కొక
పట్టున డెందమ్ము లలరఁ బల్కినఁ గృష్ణా! 35

ల. వ్యా:- ఇవి దశదోషములు. వీనిని మహాకవులు కొన్ని చోటులలో చమత్కారమునకై ప్రయోగించెదరు. అనగా విరోధాభాసాదులలోనని చెప్ప నగును. అట్లుకానిచో దోషములగును.

క. పదిదోషంబులఁ దెలిపెడు
నదనఁ బ్రయోగించినట్టి యపయోగములం
దొదవవు దోషంబులు నీ
సదమలనామములఁ గూడఁ జలుపుటఁ గృష్ణా ! 36

లి. వ్యా:- ఈ దశదోషములను చూపుటలో తాను చేసిన ప్రయోగములలో దోషము-విష్ణునామములు నుచ్చరించుట చేతనకు కలుగదని నిరూపించు కొనుచున్నాడు. ప్రయోగించి చూపకుండగ దోషములను తెలుపుట దుశ్శకముగదా.

క. క్రమమున నిటుచెప్పినదో
షములం దత్యుత్కటము విసంధిక మని రా
దిమునులు తత్పరిహారా
ర్థము సంధి సమాసములు దిరంబుగఁ జేర్తున్. 37

లి. వ్యా:- ఇట్టి దోషములలో విసంధి చాలా పెద్దదోషమని పెద్దలు చెప్పినందువలన-ఆ దోషమును పరిహరించుటకై సంధిసమాసజ్ఞాన మావశ్యకము గావున వానివి, తెలుప నారంభించుచున్నాడు.

క. సంధిఁ దెలిపెడుచో సూత్రసమ్మతముగఁ
దొలుతఁ బలికి చూపెడువర్ణముల విసంధి
నాటుకొనదు శిష్టోచ్చారణంబుఁ జేసి
చూపునదియు నిశ్చయసంధిసూచకంబు. 38

లి. వ్యా:- సంధులను చూపు ప్రక్రియలో పదములను భిన్నముగా ప్రయోగించిచూపునపుడు దానిని విసంధి దోషమనదగదు. సంధికార్యములు చేసిన సిద్ధరూపములనే గ్రహింపనగును.

షట్సంధులు :—

గీ. వరఁగుఁ దుక్సంధి స్వరసంధి ప్రకృతిభావ
సంధి వ్యంజనసంధి విసర్గసంధి
స్వాదిసంధి నా షట్సంధు లందులోనఁ
బ్రకృతిసంధి యన్నది యాంధ్రభాషఁ జొరదు. 39

అ. వ్యా:- తుక్సంధి-స్వరసంధి - ప్రకృతిభావసంధి - వ్యంజనసంధి-విసర్గ సంధి-స్వాదిసంధి-అని ఆరు విధములుగ సంధులుగలవు ఇందు ప్రకృతి భావసంధి తెలుగులో నుండదు. (సప్తఋషులు, బ్రహ్మఋషి ఇత్యాదులు సమాసములుగా తెలుగులో చేరుట దోషముగాదు).

తుక్సంధి :—

క. పదమధ్యదీర్ఘలఘువులు
పదాంతలఘువులు ఛకారపరమై యూఁదుక్
మది మ్లేచ్ఛుఁడు తుచ్ఛుం డనఁ
ద్రిదశచ్ఛత్ర మన సీగతిని దుక్సంధిన్. 40

అ. వ్యా:- పదమధ్యములోనున్న దీర్ఘములు-హ్రస్వములు-పదాంత హ్రస్వ ములు వీనికి ఛకారము పరమైనచో తుగాగమమువచ్చి పైవర్ణమునకు ద్విత్వముగలుగును. మ్లేచ్ఛుడు-తుచ్ఛుడు-త్రిదశచ్ఛత్రము-అని క్రమముగా ఉదాహరణములు.

గీ. లలిఁ బదాంతదీర్ఘము వికల్పంబు నొందుఁ
బుత్రిచ్ఛాత్రి మాత్మజాఛత్ర మనఁగ
నటఁ బదాంతదీర్ఘం బయ్యె నాప్రియుక్తి
నిత్య మాచ్ఛాదనం బని నెఱయ నూఁదు 41

ల వ్యా:- పదాంత దీర్ఘమునకు ఛకారము పరమైనపుడు ఈ ద్విత్వము వికల్పము. పుత్రికాచ్ఛత్రము ఆత్మజాఛత్రము 'ఆఙ్' అను ఉపసర్గము కంటె ఛకారము పరమైనపుడు ఈద్విత్వము నిత్యమే. ఆచ్ఛాదనము, 'ఈదన్' అను పదమునకు మీదివర్ణము ద్విత్వమగునని ఫలితార్థము. తుగాగమము సంస్కృతమున విధింపబడినది. దానితోవచ్చిన సంధి విశేష మగుటచే తుక్సంధియను పేరుతో వ్యవహరించినాడు.

స్వరసంధి :—

క. ధర అఇఉఋలు సవర్ణము
పర మగుచో దీర్ఘ మగు సువర్ణాద్రి యనన్
శరధీంద్రుఁ డన జహూదక
సరసి యనఁ బిత్రూణములు వెసం దీర్ఘ మనన్. 42

ల. వ్యా:- అ-ఇ-ఉ-ఋ-వర్ణములకు సవర్ణాచ్చులు పరమైనపుడు దీర్ఘమే కాదేశము వచ్చును. దీనిని సవర్ణ దీర్ఘసంధి యందురు. సువర్ణ+అద్రి=సువర్ణాద్రి, శరధి+ఇంద్రుడు=శరధీంద్రుడు, జహు+ఉదకము=జహూదకము, పితృ+ఋణము=పితౄణము, అని క్రమముగా ఉదాహరణములు

క. చెచ్చెర ఇఉఋలు మూఁటికి
వచ్చు పరం బైన యవర లాదేశ మగున్
మెచ్చుగ దధ్యన్నం బనఁ
బెచ్చుగ మృద్వన్న మనఁగఁ బిత్రర్థ మనన్. 43

ల. వ్యా:- ఇ-ఉ-ఋ-అనువర్ణములకు అసవర్ణాచ్చులు పరమైనచో య-వ-ర-అను వర్ణములాదేశమగును. దధి+అన్నము=దధ్యన్నము, మృదు+అన్నము=మృద్వన్నము, పితృ+అర్థము=పిత్రర్థము, దీనిని యణాదేశసంధి అందురు. (ఇందు ఌవర్ణమునకు లకారమాదేశమగుననియుచెప్ప

నగును. 'ఌ+ఆకృతి'=లాకృతి అని ఉదాహరణము, ఌవర్ణము ఇతర పదాంతవర్ణముగా సంస్కృతములో గూడా లేనందున అనవసరమని భావించి అనంతుడు విడిచియుండును.)

క. తగు నే+అన మన నయనం
బగుఁ బో+అన మనఁగఁ బవన మగు నై అక నా
నగు నాయక పౌ+అకయన
నగుఁ బావక ఏజవాప్తి నయవాయావల్. 44

అ. వ్యా:- నే+అన=నయన -పో+అన=పవన-నై+అక=నాయక-పౌ+అక=పావక, అనురీతిగ-ఏ-ఓ-ఐ-ఔ-అను వర్ణములకు అచ్చు పరమగునపుడు క్రమముగా అయ్-అవ్-ఆయ్-ఆవ్-అనునవి ఆదేశములగును. దీని 'అయవాయవాదేశసంధి' అందురు.

గీ. సరవి నీనాల్గుపదమధ్యసంధులందు
సప్రసిద్ధ మేకారాంత మైత్వమునకు
నోత్వమునకు నౌత్వమునకు నొగిఁ బదాంత
సంధి నగు విశేషంబు లేచంద మనిన. 45

అ. వ్యా:- పై నాల్గు సంధులలో ఏకాంత పదముల ప్రసిద్ధమైనందున దానినుదహరింపగాదు. ఐ-ఓ-ఔ-లకీ క్రింద విధమున ఇతర పదములతో సంధి జరుగును.

క. గోశబ్దముపై నవజా
దేశమున గవాక్ష మనఁగ దీపించు నవా
దేశము ద్యోశబ్దముపై
నాశక్రుండు ద్యవధీశుఁ డన సత్సంధిన్. 46

ల. వ్యా:- గో+అక్ష=గవాక్ష=(ఇచట అవఆదేశము గలిగినది.
ద్యో+అధీశుడు = ద్యవధీశుఁడు ఇది అవాదేశమునకుదాహరణము.

క. రై శిఖరాచ్చున కాయా
దేశం బగుసంధి రాయధీశ్వరుఁ డనఁగా
గ్లౌశిఖరాచ్చున కావా
దేశం బగుసంధిగ్లావుదీర్ణ యనంగన్. 47

ల.వ్యా:- రై+అధీశ్వరుడు=(అయ్ ఆదేశముగా) రాయధీశ్వరుడు.
గ్లౌ+ఉదీర్ణ=(అవ్ ఆదేశమురాగా) గ్లావుదీర్ణ.
శిఖరాచ్చు = అంతిపవర్ణమగు అచ్చు. రై = ధనము,
గ్లౌ=చంద్రుడు.

క. మొదలిఅకారము ఇఉఋులు
పొదవిన నేత్వమును నోత్వమును రేఫయుఁ బెం
పొదవు సురేంద్రుఁ డనఁగ నీ
రదోత్కరం బనఁగ సంధి బ్రహ్మర్షు లనన్. 48

ల. వ్యా:- పదాంతమగు అకారమునకు-ఇ-ఉ-ఋ-వర్ణములు పరమైనపుడు -ఏ-ఓ-అర్-ఏకాదేశముగా వచ్చును. 'రేఫయుఁబెంపొదవు'= రేఫ అధికముగా వచ్చును. అని చెప్పనగును. సుర+ఇంద్ర=సురేంద్ర, నీరద+ఉత్కంఠ=నీరదోత్కంఠ, బ్రహ్మ+ఋషి=బ్రహ్మర్షి ఇది గుణసంధి అనబడును.

గీ. ఇత్వ ముత్వ మోత్వం బైత్వ మౌత్వ మైదు
నాది యై ఋకారము పరమైనచోట

మహితకన్యృద్ధి మనన్వృద్ధి మఱిద్యవృద్ధి
యద్ది రాయ్ఋద్ధి గ్లావృద్ధి యనఁగఁ బరఁగు. 49

ల. వ్యా:- ఇ-ఉ-ఓ-ఐ-ఔ అను వర్ణములు పదాంతమున నుండి-ఋవర్ణము పరమైనచో వి+ఋద్ధి=వ్యృద్ధి, అను+ఋద్ధి=అన్వృద్ధి, ద్యో+ఋద్ధి=ద్యవృద్ధి, రై+ఋద్ధి=రాయ్ఋద్ధి, గ్లౌ+ఋద్ధి=గ్లావృద్ధి అనురూపములను పొందును. (పైసంధి వికల్పము గావున-వి-అను-అనుచోట్లలో ప్రకృతి భావముగూడ గలుగవచ్చును.)

క. వశగతి ఋణపద మధికపు
దశఁ బ్రవసనకంబళార్ణ దశవత్సతరా
ఖ్యశిఖిభసంఖ్యపదంబులు
రశిరస్కాకార మొంది ప్రార్ణాదు లగున్. 50

ల. వ్యా:- ప్ర-వసన-కంబళ-ఋణ-దశ-వత్సతర—శబ్దములకు ఋణశబ్దము పరమైనచో రేఫగూడ చివరగలిగినవై-ప్రార్ణము-వసనార్ణము-కంబళార్ణము ఋణార్ణము-దశార్ణము-వత్సతరార్ణము- అను రూపములేర్పడును. 'శిఖి సంఖ్య పదంబులు' అనుచోట 'శిఖిభసంఖ్య' అనుపాఠమును శ్రీమాన్-కో. వెం-కృష్ణమాచార్యులుచూపిరి. శిఖి=అగ్ని-తత్సంబధియగు భ=నక్షత్రము =కృత్తిక-దానిసంఖ్య 6—అనగా కృత్తికా నక్షత్రము 6 చుక్కలతోనుం డును. ఆ సంఖ్యగల పదములు అని భావము. 'శిఖి' శబ్దము ఇట్టి అర్థము నొసగుటలేదు.

క. ఐలగు నేవ లోఁబౌ
లొలగు నాద్యంతములకు నఖిలైకవిభుం
డాలలితైశ్వర్యుఁడు స
త్యాలాపౌదనుఁడు భవమహాంమధ మనఁగన్. 51

ల. వ్యా:- ఏఐలు—ఐగాను, ఓఔలు—ఔగాను ఆద్యంతములకు (ఏక) ఆదేశమగును. అనగా అకారాంతమునకు పరపదాదులగు ఏఐలు పరమగు నపుడు ఐకారము-ఓఔలు పరమగునపుడు ఔకారము ఏకాదేశమగును. అఖిల+ఏక=అఖిలైక, లలిత+ఐశ్వర్య=లలితైశ్వర్య, ఆలావ+ఓదన =ఆలావౌదన, మహా+ఔషధ, మహౌషధ, ఇవి ఉదాహరణములు. ఇది వృద్ధి సంధి.

గీ. అత్వమున కోతు వోష్ఠమంత్యమునఁ గదియఁ
గలుగు నోత్వౌత్వయుగ్మ వికల్పసంధి
ఆడఁ జెందె ఘనోతు వల్పౌతు వనఁగ
నాఁగ బింబోష్ఠి నొక్క-బింబౌష్ఠి యనఁగ 52

ల. వ్యా:- అకారమునకు-ఓతు-ఓష్ఠ—అనుపదములు పరమగునపుడు పర రూప వృద్ధి సంధులువచ్చును.
ఘన+ఓతు=ఘనోతు (ఘనేతు), అల్ప+ఓతు=అల్పౌతు= (అలోప్తు) బింబ+ఓష్ఠ=బింబోష్ఠి—బింబౌష్ఠి అవి ఉదాహరణములు.

ఆఙ్ప్రయోగచతుష్టయము ;—

క. అందముగ నీషదర్థము
నం దాతుద నుత్వ మోత్వ మై యోష్ణ మగుఁ
జెంది క్రియాయోగము తుద
యందలియత్వ మది యాత్వ మావన మనఁగన్. 53

ల. వ్యా:- ఆ(ఙ్)=(1) ఈషత్తు (కొంచెము), (2) మర్యాద(=దాని వరకు_దానితో కలిసిగాదు) (3) అభివిధి=దానివరకు(=దానితోకలిసి) అవి అర్థములు గలవు. క్రియయోగమున ఉపసర్గగా గూడ ప్రయోగింప బడును. ఈ షదర్థమున-ఆ+ఉష్ణము=ఓష్ణము, గుణసంధివచ్చును. (ఉత్వ

మొత్వమై' అనుట యుక్తముగాదు. ఇది ఏకాదేశము.) క్రియయోగమున
ఆ+అవనము=ఆపనము, అవనము=రక్షణము.

క. ఇల మర్యాదాదులయం
దలియత్వం బాత్వ మై పొదలు నాద్రి యనఁ
లలి నభివిద్యాదులయం
దలియత్వము నాత్వమై పొదలునాద్రియనన్. 54

అ. వ్యా:- మర్యాద-అభివిది అనునర్థములలో—ఆ+అద్రి=ఆద్రి=పర్వతము వరకు అనిఅర్థము.

గీ. ఈషదర్థ మనఁగ నించుక యగుఁ గ్రియా
యోగ మనఁగ నతిక్రియోపయుక్తి
యంతదాఁక యనుట యైచను మర్యాద
యదియు ననుట యర్థ మభివిధికిని 55

అ. వ్యా:-

ఈషదర్థము=ఇంచుక అనునర్థము.
క్రియాయోగము=క్రియతోగూడి ప్రయోగింపబడుట
మర్యాద=దానివరకు-(దానిని కలుపకుండగ)
అభివిధి=దానివరకు—(దానితోకలిపి) అవి అర్థములు ఆఙ్నకు కలవు.

క. ఈనాల్గిట సుపసర్గయు
తానఁ గలిగె సంధి యట్లుగావు ప్రకృతిభా
వానుగతాకారము లవి
జానుగఁ దెలుగునకుఁ జొరవు సంధికలియమిన్. 56

ల. వ్యా:- పై నాలుగర్థములలో ఆజ్ ఉపసర్గ గావున-సంధియగును.

ప్రకృతి భావము (సంధి లేకుండ యథాతథముగ నుండుట)-రూపములు తెనుగున కలుగవు. 42 పద్యము నుండి 56వరకు స్వరసంధి చెప్పబడినవి.

క. ప్రతిషేధాకారోత్తర
గతశబ్దాద్యచ్చు లవి నకారము లగునా
శ్రితులకుఁ బంకజనేత్రుఁ డ
నతిదూరుం డనఁగ నతఁ డనాద్యంతుఁ డనన్.

ల. వ్యా:- ప్రతిషేధమును చెప్పున (ష్) వర్ణము అజాదిపదముల సంధించునపుడు ఉత్తరపదాదికి నకారము చేరును. న+అతిదురుడు=అతిదూరుడు న+ఆద్యంతుడు=అనాద్యంతుడు. (ప్రథమ పదములోని నకారము లోపించునవియు చెప్పవలసియున్నది. పతిషేధార్థకముగ అకార లేదు.)

వ్యంజనసంధి :—

క. షోడవగు దిగిభ మజంతము
షడంగములు జగదరిష్ట శాంతి సుబంతం
బడరె నసఁ దృతీయము లల
వడు వర్గవ్యంజనములపై నచ్ సంధిన్.

ల. వ్యా:- వర్గములలోని హల్లులు (మొదటినాలుగు) పరపదాదిని అచ్చుతో గలియునపుడు తత్తద్వర్గ తృతీయవర్ణములుగా మారును. దిక్+ఇభ=దిగిభ, అచ్+అంతము=అజంతము. షట్+అంగములు=షడంగములు. జగత్+అరిష్ట=జగదరిష్ట- సుప్+అంతము=సుబంతము.

గీ. షడృతుధర్మభూషిత తరుషండలక్ష్మి
నిర్మలాబ్బృద్ధదీర్ఘిక నిజవిశిష్ట
వాగృజుత్వంబు భవదృషిత్వమున కమరె
నా౯గ ఋత్వవర్గ వ్యంజనముల సంధి 59

ల- వ్యా:- షట్ + ఋతు = షడృతు-అప్ + బుద్ధ = అబ్బృద్ధ, వాక్ + ఋజుత్వ = వాగృజుత్వ: భవత్ + ఋషిత్వ = భవదృషిత్వ-అని ఉదాహరణములు. పరమైన అచ్చు ఋవర్ణమయినను తృతీయవర్ణము వచ్చుననుటకై ఈపద్య మందలి ఉదాహరణములు చూపబడినవి-ఇది స్పష్టార్థమే!

గీ. ఆదిఙఙణనముల పొల్లు లచ్చు లంట
స్వస్వరూపంబ యగు ఋత్వసంధి నైన
నడఁగు గుడి హాలంతము నాఁ దిఙంతమన ని
కోయణచి నా నన్నృజువనఁ గూడుఁ గాన. 60

ల. వ్యా:- ప్రథమపదాంతములగు ఙ-ఞ-ణ-నమ హల్లులు పరపదాది స్వర ముతో కూడినప్పుడు (ఋకారముతో కూడినప్పుడుగూడ) స్వస్వరూపము తోనె ఉండును. తృతీయవర్ణములుగా మారవవి భావము.

తిఙ్ + అంతము = తిఙంతము. యణ్ + అచి = యణచి (ఇది సంస్కృత పదము.)

న + ఋజువు = అన్నృజువు. ఇందు హాలంత పదస్థానమున 'అనంత' పదమును కొందరు జూపిరి. (ఇందు 'అన్నృజువు' నకారాంతపదము గానందున ఉదాహరణయోగ్యముగాదు.)

క. పన్నగ మకార హల్లగు
సున్న మకార మగు నచ్చు సోఁక నమగ్రం

బన్న మన ఋకారం బా
సన్నమ్మగ మృత్వ మగు రసనమృద్ధి యనన్. 61

లి. వ్యా:- సంస్కృతములో 'మ్' అనువర్ణము అంతమందుగల పదములు తెలుగులో సున్నగా వ్రాయుట సంప్రదాయమైయున్నది. అట్టివర్ణములచ్చు పరమగునపుడు ఋవర్ణము పరమైనపుడుగూడ మకారముగ కన్పట్టును. సమ్+అగ్రము=సమగ్రము-సమ్+ఋద్ధి=సమృద్ధి.

క. తథతమవర్ణంబుల ద్వి
త్వము లగుఁ దత్తరుణి తత్తదర్థము తద్దా
నము తద్ధనంబు తన్నయ
నము నా నిటు వర్గములఁ దనరు వ్యంజనముల్. 62

లి. వ్యా:- వర్గములోనున్న (మొదటి నాల్గు) హల్లులు స్వవర్గీయములగు హల్లులు పరమైనపుడు పరవర్ణములుగా మారి ద్విత్వము కన్పట్టును. తద్ + తరుణి=తత్తరుణి. తద్+తదర్థము=తత్తదర్థము. తద్+దానము=తద్దానము, తద్+ధనము=తద్ధనము, తద్+నయనము=తన్నయనము. (తద్నయనముగూడ ఉండును)

సీ. వర్గహల్లులచేరువను హాకారము చతు
ర్థాక్షరం బై సంధి నడఁగు నొండె
మూఁడవ వ్రాలతోఁ బొడిగ దీపింప
ద్రుగ్ధార మనఁగ నజ్ఝల్లు లనఁగ
వద్ధలంబులునాఁగ సకలజగద్ధిత
ప్రౌఢిమనాఁగఁ గకుబ్భస్తు లనఁగ

నవియు స్రగ్ హారంబు లనఁగ నజ్ హల్లు ల
    నంగ షడ్ హాలములు నా జగద్ హి

తానువర్తను లనఁ గకుబ్ హస్తు లనఁగ
శపరమైన వాక్ శాంతి వాక్ఛాంతి యట్లు
చపటహల్లులు మూఁటను జను విభావ
ఛత్వమగుఁ దకారమునఁదచ్ఛాఖయనఁగ. 68

ల. వ్యా:- వర్గములలోని హల్లులు (4మాత్రమె) హకారముతో గూడి నపుడు హకారము తద్వర్గీయ చతుర్థవర్ణముగా వికల్పముగా మారి-తత్పూర్వవర్ణము-తద్వర్గీయ తృతీయ వర్ణముగా మారును. స్రక్+హారము=స్రగ్ఘారము-స్రగ్హారము, అచ్+హల్లులు=అజ్ఝల్లులు-అజ్హల్లులు, షట్+హాలంబులు=షడ్ఢలంబులు-షడ్హలంబులు: జగత్+హితము=జగద్ధితము-జగద్హితము. కకుప్+హస్తులు=కకుబ్భస్తులు-కకుబ్హస్తులు.

కచటతప హల్లులకు పరమైన శకారము వికల్పముగా ఛకారమగును.

వాక్+శాంతి=వాక్ఛాంతి - వాక్శాంతి, అచ్+శాస్త్రము=అచ్ఛాస్త్రము, అచ్శాస్త్రము. రుట్+శోభ=రుట్ఛోభ-రుట్శోభ, అప్+శోణితములు=అప్ఛోణితములు-అప్శోణితములు తద్+శాఖ=తచ్ఛాఖ. (ఇట్టిచో పూర్వదకారము చకారముగా నిత్యముగా మారును. తచ్ఛబ్దమును దకారాంతముగనే గ్రహింపవలెను. తకారాంతముగా గ్రహించుట ప్రామాదికము.)

గీ. లలిని దవ్యంజనంబుపై లత్వమునకు
ద్విగతి తల్లీల యనఁగఁ దల్లీల యనఁగ

నంచితసకార మడఁగును నడఁగకుండు
నుత్థితం బుత్స్థితం బన నుండుఁగాన. 64

లి. వ్యా:- తకారమునకు లకారము పరమైనచో లకారము వికల్పముగా వచ్చును. తత్+లీల=తల్లీల-తద్లీల, ఈ ఆదేశము నిత్యమెగాని వికల్పము కాదు. కావున 'తద్లీల' అని ఉదహరించుట ప్రామాదికము. (వాపదాన్తస్య-8-4-59-తోర్లి - 60-ఉదఃస్థాస్తంభోఃపూర్వస్య 61-ఝయోహోఽన్యతరస్యామ్ 8-4-62. అనుపాణిని సూత్రములలో 'వాపదాన్తస్య' అను సూత్రము నుండి - 'వా'ను అనువర్తింపజేసి అనంతుని ఉదాహరణము సమన్వయింప బూనుట యుక్తము గాదు. అట్లయినచో 'ఝయోహోన్య తరస్యామ్'లో వికల్పద్యోతకమయిన 'అన్యతరస్యామ్' అను పదము వ్యర్థమనవలసి వచ్చును. కావున 'తల్లీల' అనునదియె సాధు రూపము.)

ఇట్లె ఉత్+స్థితము—అనుచోట సవర్ణము వికల్పముగా లోపించి ఉత్థితము-ఉత్త్థితము అనురూపములేర్పడును. (ఇదియు దోషగ్రస్తమే. సలోపము వచ్చునన్న శ్రీమాన్‌కో-వెం-కృష్ణమాచార్యులగారి వ్యాఖ్యయు ప్రామాదికమె.

ఉత్—స్థితము అనియుండగా సకారమునకు థకారము నిత్యము గావచ్చును. ఉత్-థ్థితము. ఈ అవస్థలో థకారమునకు థకారము పరమైనందున 'ఝరోఝరిసవర్ణే' సూత్రముచే ఒక థకారమునకు వికల్పముగా లోపము రాగా ఉత్థితము-లోపము రాని పక్షమున ఉత్థ్థితము-అనగా తకార -థకార ఇకారములు, తకార-థకారద్వయ-ఇకారములు. గల రూపము లుండునుగాని—సకారము ఏరూపమునను ఉండే అవకాశములేదు. సకారమునకులోప ప్రసక్తిలేదు. 'ఉత్‌త్థానము. ఉత్థానము' అని శ్రీ ఆచార్యుల వారు ఉదహరించుటగూడ ప్రామాదికమే.

'తవ్యంజనంబు' అనుచోట 'తద్వ్యంజనంబుపై' అని పూర్వముద్ర ణములలో గలదు. అట్లయిన 'తత్' అను-శబ్దము పూర్వపరామర్శకము గావున పూర్వపద్యాంత్యపాదగత తకారహల్లని గ్రహింపనగును. (అనం తుని గ్రంథమునను సరించి సకారము పరమైనపుడని భావము గల్గుచున్నది. కాని 'ఉత్' అను ఉపసర్గకంటె పరమైన స్థా- స్తంభ్ ధాతువులకు మాత్రమే ఈ కార్యము వర్తించునని 'ఉదఃస్థాస్తమ్భోః పూర్వస్య' అనుపాణినీయ సూత్రము నిర్దేశించుచున్నది. కావున ఆ రెండు ధాతువుల సకారమునకే ఈ కార్యమని గ్రహింపనగును.) 'తత్స్థానము' ఇత్యాదులిందు లక్ష్యములు గాదు.)

క. అనునాసిక వర్గవ్యం
జనముల నిజరూప మొండె జరగుఁ దృతీయం
బునఁ బ్రాఙ్ముఖంబు ప్రాగ్ముఖ
మన వాఙ్నియమంబు వాగ్నియ మమనుచోటన్. 65

ల. వ్యా:- వర్గాక్షరములకు పంచమవర్ణములు పరమైనపుడు- స్వవర్గీయ పంచమవర్ణము వికల్పముగా ఆదేశమగును. ప్రాక్+ముఖము=ప్రాఙ్ము ఖము-ప్రాగ్ముఖము. వాక్+నియమము=వాఙ్నియమము-వాగ్నియమము. తద్+నియమము=తన్నియమము-తద్నియమము. (వాఙ్మయము—చిన్మా త్రము. అనుచో అనునాసికాదేశము నిత్యమేగావున రెండు రూపములేర్ప డవు. ఈవిషయము ననంతుడు చెప్పలేదు.)

గీ. కచటతపహల్లు పంచవర్గద్వివర్ణ
నలనిజాకృతి మీఁదియక్షరయుగముల
యరలవలఁ దృతీయంబు వా త్తరుణి వాక్ప
రంబు లనఁగ దృగ్దీప్తి దృగ్వ్రాత మనఁగ. 66

లి. వ్యా:- క-చ-ట-త-ప- వర్గములలోని వర్ణములకు-మొదటి వర్ణద్వయము గాని (శ-ష-)స-గాని పరమగునపుడు కచటతపలే ఉండును. వాక్+తరుణి=వాక్తరుణి, వాక్+సరము=వాక్సరము, ఇత్యాదులుదాహరణములు.

మీఁది అక్షరయుగము= తృతీయచతుర్థ వర్ణములు గాని యరల వలుగాని పరమైనపుడు తృతీయవర్ణములాదేశమగును. దృక్+దీప్తి=దృగ్దీప్తి. దృక్+వ్రాతము=దృగ్వ్రాతము. వాక్+పారుష్యము=వాక్పారుష్యము-దృక్+జాలము=దృగ్జాలము ఇత్యాదులుగూఁడ ఉదాహరింపదగియున్నవి. ఇందలి 'స' శబ్దము 'శ-ష'లకు ఏ లక్షణమని యెఱుంగవలెను.

గీ. కపల ప్రథమయుగ్మసకారగతులఁ దాన
అపరయుగయరలవతృతీయంబు తత్కృ
తంబు తత్పుత్రి తత్సతి తద్గతియు జ
గద్గురుఁడు సద్యశము నాఁ దకారహల్లు. 67

లి. వ్యా:- తకారము-క సవర్గములలో మొదటి రెండు వర్ణములు-సకారము-పరమైనపుడు తకారముగానే ఉండును. తత్+కృతము=తత్కృతము. తత్+పుత్రి=తత్పుత్రి. తత్=సతి=తత్సతి. అని ఉదాహరణములు. (తత్ఫలము-తత్ఖగము-అనియు ఉదాహరింపవలసియుండును

తకారము-కపవర్ణముల తృతీయ చతుర్థ వర్ణములు-యరలవలు పరమగునపుడు దకారముగా మారును. తత్+గతి=తద్గతి. జగత్+గురుడు=జగద్గురుడు. సత్+యశము=సద్యశము. అని ఉదాహరణములు- (సద్ఘనము-సద్భూషణము అనియు ఉదాహరింపనగును.)

గీ. తచ్చమత్కృతి తచ్ఛాయ తజ్జలంబు
తజ్ఝషము తట్టణాంకృతి తట్ఠకార

ఘనతతడ్డోల తద్ధక్క యనఁగ రెండు
వర్గములు ద్విత్వమొందుఁ దద్వ్యంజనమున. 68

ల. వ్యా:- తద్వ్యంజనమున=ఆతకార విషయమునందే చ-టవర్గములు పరమైనపుడు రూపములను చూపుచున్నాడు. తత్+చమత్కృతి=తచ్చమత్కృతి, తత్+ఛాయ=తచ్ఛాయ (చఛలు పరమైనపుడు చకారముగా మారినది.) తత్+జలము=తజ్జలము తత్+ఝషము=తజఝషము. జఝలు పరమైనపుడు జగామారినది. తత్+టణాంకృతి=తట్టణాంకృతి. తత్+ఠకారము=తట్ఠకారము టఠలుపరమైనపుడు టకారముగా మారినది. తత్+డోలా=తడ్డోల. తత్+ఢక్క=తడ్ఢక్క, డఢలు పరమైనపుడు డకారముగా మారినది.

'ద్విత్వమొందు' అని సామాన్యముగా చెప్పుట యుక్తముగాదు పూర్వవర్ణము అల్పప్రాణమె అగుననుట స్పష్టముగా చెప్పవలెను.

విసర్గసంధి :....

క. కపముఖయుగ్మములు విస
ర్గపయిం బొడసూపి నిర్వికార మగు మనః
కపట మనఃఖేదము లనఁ
దపఃఫలం బనఁ దపఃప్రతాపం బనఁగన్. 69

ల. వ్యా:- కపవర్గ ప్రథమవర్ణద్వయము పరమగునపుడు విసర్గము ఏ మార్పును చెందదు. మనఃకపట-మనఃఖేద—తపఃప్రతాప-తపఃఫలము అనునవి ఉదాహరణములు. (ఇందు జిహ్వామూలీయో పధ్మానీయములు వికల్పముగా వచ్చి—'మనహ్కపట' అనెడి ఉచ్చారణమువలె ఉచ్చరింపబడదు 'మనలకపట' అనురీతిని వ్రాయబడుచుండుట శాస్త్రీయమై రెండు రూపములు గల్గును. 'నిర్వికారమగు'నన ట శాస్త్రీయముగాదు.

గీ. కపల మొదలి రెండగు దుర్నిర్గుపరిసంధి
షత్వ మగు దుష్పదంబు నిష్ఫల మనంగ
జరగు దుష్కర్మ మనఁగ నిష్కర్మ మనఁగఁ
జెల్లు దుష్పీత మనఁగ నిష్పీత మనఁగ. 70

ం. వ్యా:- దుర్-నిర్-అను ఉపసర్గలకు 'కఖ పఫ'లు పరమగునపుడు రేఫకు షకారమాదేశ మగును.

దుర్+పదము=దుష్పదము-దుర్+కర్మము=దుష్కర్మము-దుర్+పీతము=దుష్పీతము

నిర్+ఫలము=నిష్ఫలము-నిర్+కర్మము =నిష్కర్మము-నిర్+పీతము=నిష్పీతము.

(దుష్టరము-నిష్టరము- ఇత్యాదిరూపములుదహరింపనగును)

క. పొలుపుగఁజటతాదియుగం
బుల శషస లెనయ విసర్గపొందు ననక్ వా
శ్చలనముఛందష్టీకలు
లలితయశ స్తతి మిథశ్చలంబు లనంగన్. 71

అ. వ్యా:- విసర్గము-చఛ-టఠ-తథ అను వర్గాది వర్ణద్వయ పరకత్వమున క్రమముగా శ-ష-స-లుగా మారును.

వాః+చలనము= వాశ్చలనము. మిథః+చలనము=మిథశ్చలనము
ఛందః+టీకలు=ఛందష్టీకలు - యశః+తతి=యశ స్తతి అని. ఉదాహరణములు.

క. అలరు నిశారాదివిస
ర్గలపై వర్గాపరాక్షరద్వయుగణముల్
యలవావలు గదియ రేఫల్
గలియు హావిర్భుజథనుర్భలంబు లనంగన్. 72

లి. వ్యా:- ఇ (ఉ`కారము (ల)పైనున్న విసర్గమునకు-వర్గములలోని తృతీయచతుర్థవర్ణములు యరలహవ వర్ణములు పరమైనపుడు రేఫయు వచ్చును. హవిః+భుజుడు=హవిర్భుజుడు. ధనుః+బలము=ధనుర్బలము, (హవిః+యాగము=హవిర్యాగము ధనుః+యాగము=ధనుర్యాగము అనియు ఉదాహార్యములు. 'ఇకారాదివిసర్గల' అనుచో 'ఇ+ఉ 'కారాది'=యుకారాది. అని అన్నచో యుక్తము. కేవలము ఇకారమును చెప్పి 'ధనుర్బలము' అని ఉదాహరించుట యుక్తముగాదు.

క. మొదలివిసర్గలమీఁదఁ
బొదలినశషస లవి యూఁదు భూరియశస్సం
పద యనఁ గాసుమనష్ష
ట్పదము లనఁగ నధిక మగు తపశ్శక్తి యనన్. 73

లి. వ్యా:- విసర్గకు-శషసలు పరమైనపుడు క్రమముగా శషసలాదేశములు ద్విత్వముగా గన్పట్టును. యశః+సంపద=యశస్సంపద. సుమనః+షట్పదము=సుమనష్షట్పదము. తపః+శక్తి=తపశ్శక్తి. ఇది వికల్పము 'మనఃసంపద' అనియు రూపముండును.

గీ. అవ్యయాంతవిసర్గవర్గాక్షరముల
రెంట ణనమయులవహల రేఫ రేఫ
గాక పెఱవర్ణములఁ గారకంబులట్లఁ
గదియు స్వర్గజం బనఁగ స్వఃకాంత యనఁగ. 74

లి. వ్యా:- అవ్యయమునకంతమందుగల విసర్గ—వర్గతృతీయ చతుర్థవర్ణములు పరమైనపుడు ణనమయులవహలు పరమైనపుడు రేఫగా మారును. స్వః+గజము=స్వర్గజము (ప్రథమద్వితీయ వర్ణములు పరమైనపుడు రేఫరాదు. కావున)స్వఃకాంత=స్వః+కాంత రేఫమువిడిచి పూర్వోక్తరీతిన్న

వర్ణములు పరమైనచో కారకములట్లు సుబంతములగు పదాంత విసర్గవలె సంధియగును. తృతీయచతుర్థ వర్ణములు పరమైనపుడుఅవ్యయవిసర్గకానిచో మనః+బలము=మనోబలము- మనోభవుడు (మనోరథము) ఇత్యాదిగా ఓత్వరూపములేర్పడును.

క. ప్రకటవిసర్గాదిస్వర
మకారమునఁ గలసి యోత్వ మగు సంధిఁ దపో
ధికుఁ డన విసర్గ చెడి హా
కృ౯ కార మాప్రభృతిఁ గదిసి రజఆ ప్తి యగున్. 75

లి. వ్యా:- విసర్గపంతమందుగల ఆదిస్వరము=అకారము. అకారమున గలిసి=పరపదాదిమగు అకారముతో గలిసి ఓత్వముగా మారును. తపః+ అధికుడు=తపోధికుడు.

ఆ ప్రభృతి=ఆకారము మొదలగునవి పరమగునపుడు విసర్గ లోపించి - రజః+ఆప్తి='రజ ఆప్తి' మొదలైన రూపములగును. తప ఇచ్ఛా మొదలైనవి ఉదహరింపనగును.

క. కలితేకారాదివిస
ర్గలు స్వరములమీఁదఁ గదియఁగా రేఫలు సం
ధిలు నర్చిరగ్ర మనఁగా
వలవదు మఱి చక్షురింద్రియం బనఁగ మహిన్. 76

లి. వ్యా:- ఇకాది స్వరములు పూర్వమున గల విసర్గములు పరపదాది స్వరములతో గూడినప్పుడు రేఫలుగా మారును. అర్చిః+అగ్రము=అర్చిరగ్రము - చక్షుః+ఇంద్రియము = చక్షురింద్రియము. ఇత్యాదులుదాహరణములు.

గీ. వర్గములఁ దృతీయచతుర్థవర్ణములును
ఙనమలును యరలవహావలు నొనరఁ గదియ
వామపదవిసర్గాంతిమాద్యర్ణ మోత్వ
మగు రజోగుణమన మనోహార మనంగ. 77

ల. వ్యాః- వర్గములలోని తృతీయ చతుర్ధ వర్ణములు- ఙనమలు, యరల
వహలు, పరమైనపుడు అకారపూర్వమగు విసర్గ ఓత్వమును పొందును.

రజః+గుణము=రజోగుణము. మనః+హరము=మనోహరము.

ఇత్యాదులుదాహరణములు.

క. వెలయ నివర్ణాదివిస
ర్గలమీఁదను రేఫ గదియఁగా దీర్ఘము వ
ర్తిలి యర్చీరాజి యనఁగ
నలిఁ జక్షూరాగ మనఁ దనర్చును సంధిన్. 78

ల. వ్యాః- ఇకరాది స్వరములు పూర్వమునందుగల విసర్గ రేఫపరమైనపుడు
(లోపించి-పూర్వస్వరమునకు) దీర్ఘము కలిగియుండును.

అర్చిః+రాజి=అర్చీరాజి,చక్షుః+రాగము=చక్షూరాగము. వర్తిలు=
ప్రవర్తించు-కలుగు. (ఈ కార్యము-అ-ఇ-ఉ-స్వరములపై విసర్గకు అనుట
యుక్తము.)

క. ధర నవ్యయపువిసర్గకుఁ
బరమున నచ్చున్నఁ గుఱుచపై రేఫ యగున్
పరరేఫ గదియ దీర్ఘ
స్వర మగు స్వరధీశుఁ డనఁగ స్వారాజ్య మనన్, 79

లఘువ్యాఖ్య:- అవ్యయాంతమున హ్రస్వము పైగల విసర్గ-అచ్చుపరమైనచో రేఫమగును. స్వః+అధీశుడు=స్వరధీశుడు. రేఫపరమైనచో (విసర్గ లోపించి పూర్వస్వర) దీర్ఘమును పొందును. స్వః+రాజ్యము=స్వారాజ్యము.

గీ. ప్రథమ శబ్దాంతదీర్ఘ వర్ణములమీఁద
జతనమైన రేఫాంతవిసర్గ యుండి
రేఫయగుఁ దుది నచ్చున్న రేఫ యున్నఁ
గ్రాఁగు వారాకరంబు వారాశి యనఁగ 80

లఘువ్యాఖ్య:- దీర్ఘము పైనున్న పూర్వపదాంత రేఫము విసర్గగా మారినపుడు ఆ విసర్గకు అచ్చు పరమైనచో రేఫ ఆదేశమగును. రేఫము పరమైనచో లోపించును. (వార్) వాః+ఆకరము=వారాకరము. వాః+రాశి=వారాశి

క. అత్వాంతవిసర్గ యుడుగు
నిత్వాదుల రత్వ మొందు ఋత్వము తుదరా
నత్వము తపబుద్ధి యనఁగ
నత్వయుతా నిర్ఋతియనఁ బ్రశస్తం బగుటన్. 81

లఘువ్యాఖ్య:- ఋత్వము తుదరాన్=ఋత్వము పరమైనపుడు హ్రస్వాకారము కంటె పరమైన విసర్గ లోపించును. తపః+బుద్ధి=తపబుద్ధి. ఇత్వాదుల కంటె పరమందున్న విసర్గ రేఫగా మారును. నిః+ఋతి=నిర్ఋతి. (మూడవపాదము నందలి "అత్వము" అనుపదము 'అత్వమునకుదాహరణము' అను నర్థమున గ్రహింపనగును.)

క. తల మగు రేఫాంతవిస
ర్గలపైఁ ద ఋవర్ణ మొనరఁగా సంధి విస

ర్గ లుడిగి రేఫయు ఋత్వము
గలియును బునర్ఋతు సమేతకమలాక్షి యనన్. 82

౨. వ్యా:- రేఫాంత పదములు-పునర్-ఇత్యాదులు. 'పునః' ఇత్యాదిరూప ములలో ప్రయుక్తములగును. వీనికి ఋవర్ణము పరమైనపుడు విసర్గకు మరల రేఫవచ్చి 'పునః+ఋతు=పునర్ఋతు' అను రూపమేర్పడును.

సీ. స్వాదిసంధిలోపలివిసర్గాంతవర్ణ
సంధు లెన్ని యున్నియును విసర్గసంధి
యందె కలిసివచ్చుటఁజేసి స్వాదిసంధి
వేఱ యొనరింపబడదు వివేకరూఢ. 83

౮. వ్యా:- (కౌముదిలోగల) స్వాదిసంధిలోని విసర్గకు సంబంధించిన కార్య ములన్నియు విసర్గ సంధిని గురించి చెప్పుటలో మిశ్రితము చేసి చెప్పి యున్నందున వేఱుగా స్వాదిసంధిని వివరించుటలేదు.

వ. మఱియు నొక్కవిశేషసంధి. 84

౮. వ్యా:- వస్తుతఃఇది సంధిగాదు. అయినను విశేష సంధియనుట ప్రామా దికము. విషయమనుట యుక్తమేమొ? ఇది ఫలితాంశ కథనము మాత్రమే.

క. ఉపరిని హల్సంయుతమై
నపు డూఁదును స్వరసమన్వితాక్షర మగునే
నపు డూఁద దాదివర్ణము
ప్రపాద్వయము పరిక్రితంబు పరిక్లిప్తి యనన్. 85

౦. వ్యా:- తరువాత నున్న హల్లు సరియొక జాతీయ విజాతీయములలో ఒక హల్లుతో గూడిన పూర్వవర్ణము గురువగును. అనగా సంయుక్త ద్విత్వముల పూర్వవర్ణము గురువగునని భావము. అచ్చుతో మాత్రము

గూడినచో పూర్వవర్ణము గురువుగాదు. 'ప్రపాద్వయము' అనుచో 'ద్వ అను సంయుక్త వర్ణము పరమైనందున 'పా' గురువైనది. సహజముగ దీర్ఘమగుటచే ఎట్లయినను గురువేగావున ఈ ఉదాహరణము పొసగదని కొందరు 'ప్రపన్నతతి' అని ఉదహరించి ద్విత్వసవర్ణము పరమగుటచే పవర్ణము గురువగునని మార్పుచేసి ఉదహరించినారు. ఇచ్చట "ఊదుట" అను పదము వత్తి పలుకుట. అను అర్థమును చెప్పును. పూర్ణవర్ణము గురువగుట ఫలితాంశకథనము మాత్రమె. 'ప్రపాద్వయము-ప్రపాకవిత' అను ఉదాహరణములలో 'పా' ఉచ్చారణములోని భేదము గుర్తింప నగును ఈఉచ్చారణ భేదమును సూచించుటయె ఇచ్చట లక్ష్యము. 'పరి కృతము-పరిక్లప్తి' అనుపదములలో హల్యం యోగము లేనందున పై పదములను ఊదిపలుకరాదు. పై పదములను-'పరిక్కృతము-పరిక్ల్కప్తి' అనులిపిని ఉచ్చరించవలసిన విధముగా ఉచ్చరించుట చాలావరకు పండిత లోకమున గూడ కన్పట్టుచున్నది. ఇదిదోషమని భావము. కావున 'ప్రపా ద్వయము' ఉదాహరణయోగ్యమే.

మఱియుసమాసంబులు :—

క. లలితద్వంద్వబహువ్రీ
హులు తత్పురుషము నలుక్కు నుద్యద్ద్విగువున్
నలిఁ గర్మధారయము ని
ర్మలాన్యయీభావమును సమానము లరయన్. 86

వి. వ్యాః- ద్వంద్వము-బహువ్రీహి - తత్పురుషము - అలక్యమానము - ద్విగువు-కర్మధారయము-అవ్యయీభావము-అని సమాసభేదములు.

వ. అందుఁబూర్వపదార్థప్రధానంబవ్యయీభావంబు నుత్తర పదార్థప్రధానంబుతత్పురుషంబు నుభయపదార్థప్రధానంబు ద్వంద్వంబు నన్యపదార్థప్రధానంబు బహువ్రీహియు నగు నందు ద్వంద్వంబు. 87

ల. వ్యా:—

పూర్వ పదార్థము ప్రధానముగా గలది - అవ్యయీభావము.
ఉత్తర పదార్థము ప్రధానముగా గలది - తత్పురుషము.
ఉభయ పదార్థములు ప్రధానముగా గలది - ద్వంద్వము
అన్య పదార్థము ప్రధానముగా గలది - బహువ్రీహి

అలుక్-ద్విగు- కర్మధారయములు తత్పురుషములోని అవాంతర భేదములగుటచే వానిని వివరింపలేదని తోచును. విభక్తి ప్రత్యయము లోపించనిచో అలుక్సమాసము. సంఖ్యావాచకము పూర్వపదమైనచో ద్విగు సమాసము, విశేషణ విశేష్యభావముతో ఏకవిభక్తిక పదములు సమాన మైనచో కర్మధారయము అని గ్రహింపనగును. వీనిలోగూడ ఉత్తర పదార్థమే ప్రధానమగును. అలుక్సమాసము బహువ్రీహియందున గలదు.

ద్వంద్వము :—

క. పెక్కైనను రెండైనను
జొక్కపుశబ్దములు గదియుచో ద్వంద్వ మగుఁ
దొక్కెడ బలకృష్ణుల కన
నక్కటికమతాద్రు లుర్వి కాధార మనన్. 88

ల. వ్యా:- రెండుగాని అంతకంటే ఎక్కువగాని పదములు కలిసిన ద్వంద్వ సమాసమగును. బలకృష్ణులు-బలుడను-కృష్ణుడును- అని అర్థము (ఇది రెండు విధములు-అందిది ఇతరేతర యోగము. సమాహార ద్వంద్వమున

ఏకత్వము నపుంసకత్వము గలుగును) అశ్వ-కటియు-కమఠమును-ఆశ్వ కటియు=కటికమఠాశ్వులు-ఇది బహుపద ద్వంద్వము. ఇదియు ఇతరేతర యోగమే (అహినకులము-పాణిపాదము-ఇత్యాదులు సమాహార ద్వంద్వమునకుదాహరణములు.)

క. వ్యస్తపద మయ్యెనేని సమస్తమైన
ద్వంద్వమున కంత్య పదము చందము విభక్తి
అంబువులు గోవు ద్విజుఁడు శుద్ధాత్ము లనఁగ
నంబుగోద్విజుల్ శుద్ధాత్ము లనఁగ నిట్లు. 89

ల. వ్యా:- అనేక విశేష్యపదములు - సమాసముగా నున్నను-వ్యస్తపదములుగా నున్నను-వాని విశేషణము ఏకశేషముగా నున్నపుడు చివరనున్న విశేష్య పదమునననుసరించి విశేషణపదమునకు విభక్తి కార్యములుపుట్టును. అంబువులు-గోవు-ద్విజుడు-శుద్ధాత్ములు.

అంబుగోద్విజులు-శుద్ధాత్ములు ఇందు ద్విజ శబ్దము చివరనున్నందున విశేషణము తదనుసారముగా మహద్వాచక విభక్తి కార్యములనందినది అని తాత్పర్యము.

గీ. చేయువలయు మాతాపితృసేవ యనఁగ
మహితరుచులు సూర్యాచంద్రమసు లనంగ
నాదమునులు మిత్రావరుణాఖ్యు లనఁగ
ద్వంద్వమున సంధిదీర్ఘము ల్వచ్చు నిట్లు. 90

ల. వ్యా:- మాతాపితరులు - సూర్యాచంద్రమసులు-మిత్రావరుణులు-ఇత్యాది ద్వంద్వ సమాసములలో పూర్వపదమునకు దీర్ఘము వచ్చును. (ఇటమాతాపితరులు' అనుచోట దీర్ఘమనదగదు. ఋవర్ణమునకు 'ఆ'కారమాదేశమైనది.)

క. అల సంస్కృతమునఁ బోలేక్
వల దల్పాచ్చునకు సిచట ద్వంద్వపునియతుల్
తెలుఁగు లనుగ్రహనిగ్రహ
ములు నాఁగను బుణ్యాపాపములు నాఁ జనుటన్. 91

ల. వ్యా:- సంస్కృతములో తక్కువ అచ్చులు గల పదములు ద్వంద్వ సమాసములో పూర్వపదముగా నుండవలెనని నియమముగలదు. అది తెలుగు ననవసరములేదని భావము.

అనుగ్రహ-నిగ్రహములు. పుణ్యాపాపములు-అని ఉదాహరణములు (ఇందు మొదట ఉదాహరణమె తాను చెప్పిన లక్షణమునకు లక్ష్యము. వాస్తవమున సంస్కృతములో ఈ నియమము సామాన్య నియమము మాత్రమే. నిమిత్తభేదములచే 'తాపసపర్వతౌ' 'బ్రాహ్మణక్షత్రియవిట్ఛూద్రాః' ఇత్యాదులును గలవు. అట్టినిమిత్తభేదములేకుండగా ఆ నియమము తెనుగున వర్తించదనుట సాహసమునకు తీరదు. సిద్ధ సమస్త పదమునకు విభక్తి ప్రత్యయములను మాత్రము విధించు ప్రక్రియ మాత్రమె తెనుగు వ్యాకరణ రీతిలో నున్నందున–సంస్కృత నియమములనతిక్రమించి సమాసములను గూర్చుట గ్రామ్యతను చేకూర్చును).

బహువ్రీహి :—

క. ఏవస్తు వెవ్వనికిఁ గల
దావస్తువుకలిమి యతని కలవడఁ బలుకం
గావలయు బహువ్రీహి శి
రోపిలసద్బర్హి బర్హ యూథవివేకా! 92

ల. వ్యా:- ఏవస్తువెవనికి గలదో ఆ కలిగియుండుటను చెప్పినచో బహువ్రీహి- "శిరోపిలసద్బర్హి బర్హ!"-"యూథవివేకా!" అని ఉదాహరణములు.

శిరమున ప్రకాశించు నెమలిపింఛము గలవాడా! రూఢమగు వివేకము గల వాడా!-ఈ రెండు కృష్ణునే చెప్పును.

(లోకమున 'కలవాడు -కలది' అనుపదములు విగ్రహములో నున్నచో అది బహువ్రీహి అని సామాన్యముగా చెప్పుదురు. అట్లు చెప్పుటకీ అనంతుని వచనములే మూలమేమొ! ఇది యుక్తముగాదు. ధనము కలవాడు=ధనవంతుడు-ఈపదము బహువ్రీహి కానేరదు. ఇది తద్ధిత ప్రత్యయాంతమే. కావున సమాసపదములోనున్న భిన్నపదములు స్వార్థమును విడిచి వేరొక అర్థమును చెప్పుచో అది బహువ్రీహి అనుటయే యుక్తము. కావున 'అన్యపదార్థ ప్రధానంబు బహువ్రీహి' అని 87వ పద్యములోని లక్షణమే యుక్తము.

వాస్తవమునకు ఆ వివరణములు గూడ ప్రాయొవిధముగా గ్రహింపవగును. కానిచో ఉన్మత్తగజము' (=దేశము) ఇత్యాద్యవయీభావసమాసములు- బహువ్రీహులనవలసి వచ్చును.)

తత్పురుషము :—

గీ. ప్రథమపదమున కెద్ది విభక్తి దాని
చే విశేషింపఁబడినది యావిభక్తి
సంజ్ఞఁ బరఁగును దత్పురుషంబు కృతుల
నదియు నఞ్ పూర్వసహిత మెన్మిదివిధములు. 93

ల. వ్యాః- సమస్తపదములో ప్రథమపదాంతమున ఏవిభక్తిగలదో అవిభక్తి వాచక పదమును విశేషణముగా చెప్పి తత్పురుష సమాస భేదములను చెప్పుదురు. రాజాయొక్క సేవకుడు=రాజసేవకుడు. ఇందు పూర్వపదము షష్ఠీ విభక్తిలో నున్నందున ఇది షష్ఠీ తత్పురుష సమాసము. ఇట్లు సప్త విభక్తిభేదములచే ఏడు తత్పురుష సమాసభేదములు. నఞ్-శబ్దముతో గూడినది ఒకటికాగా తత్పురుష సమాసము ఎనిమిది విధములు.

క, తగఁ బ్రథమాతత్పురుషం
బగుఁగాయముయొక్క-పూర్వమపరము దెల్లం
బుగఁ బూర్వకాయ మనఁగా
నగణితముగ నపరకాయ మనఁగా వరుసన్. 94

ల. వ్యా:- కాయముయొక్క-పూర్వము=పూర్వకాయము. ఇట్లె అపర కాయము. ప్రథమా తత్పురుషము.

క. కమలాశ్రితుండు ధనకృ
త్యము కుండలకాంచనంబు ధామాగతుఁ డ
ర్యమసుతుఁ డుపలస్థితచి
త్ర మన ద్వితీయాదు లాఱు తత్పురుషంబుల్. 95

ల. వ్యా:-

కమలను -ఆశ్రయించినవాడు= కమలాశ్రితుడు -ద్వితీయ తత్పురుషము
ధనముచేత -కృత్యము = ధన కృత్యము -తృతీయ ,,
కుండలము కొఱకు - కాంచనము = కుండలకాంచనము - చతుర్థీ తత్పురుషము
ధామము వలన (నుండి) - ఆగతుడు = ధామాగతుడు- పంచమీ తత్పురషము
అర్యముని యొక్క- - సుతుడు = ఆర్యమసుతుడు - షష్ఠీ తత్పురుషము
ఉపలమునందు - స్థిత(మగు)చిత్రము= ఉపలస్థిత చిత్రము- సప్తమీ తత్పురుషము

ఈ పద్యమున ద్వితీయాదులగు ఆరు తత్పురుషములుదహరింప బడినవి.

క. క్షితి నఞ్ తత్పురుషం బగుఁ
 బ్రతిషేధనకారమునకుఁ బ్రతియై మొదలన్
 వితతాకారము చొప్పడి
 యతఁ డబ్రాహ్మణుఁ డనంగ నవృషలి యనఁగన్. 96

అ. వ్యా:- ప్రతిషేధవాచక నకారముతో సమాసమేర్పడినచో నఞ్ తత్పురుష సమాసమందురు.

న+బ్రాహ్మణ = అబ్రాహ్మణ - న+వృషలి= అవృషలి—అవి ఉదాహరణములు.

ద్విగువు :—

క. ద్విగు వగు సంఖ్యాపూర్వక
 మగుచు సమానాధికరణ మగుచుఁ బ్రసిద్ధం
 బగుఁ గర్మధారయాహ్వయ
 మగుఁ దత్పురుషంబ యీ ద్వయంబు భిన్నగతిన్. 97

అ. వ్యా:- సంఖ్యావాచక శబ్దము పూర్వమందున్నచో ద్విగువు.
 సమానాధికరణమయినచో కర్మధారయము. ఈ రెండును తత్పురుష భేదములే.

క. ఏయది సంఖ్యాపూర్వక
 మై యలవడుఁ బలుక ద్విగుసమాసం బది దా
 నీయదుపతికీర్తిం దెలు
 పారెఁ ద్రిలోకి యన నీసమాహారోక్తిన్. 98

అ. వ్యా:- (త్రయాణాం లోకానాం సమాహారః) 'త్రిలోకి' ఇది సమాహార ద్విగువు. ఇట 'మూడు లోకములు' అని అర్థము చెప్పరాదు. మూడులోకముల సముదాయమని అర్థము చెప్పనగును.

కర్మధారయము :—

క. ఏమిటి కెయ్యది గుణమై
తా మెఱయుచు నుండు నది మొదల నిడి పలుకన్
భూమి నది కర్మధారయ
మా మధురోదకము మేచకాభ్రం బనఁగన్. 99

ల. వ్యా:- దేనికి-ఏదిగుణమై యుండునో-తద్గుణ వాచకపదమును ముందుగా ప్రయోగించి గుణవాచకముతో సమాసము చేయుచో (విశేషణ విశేష్య భావము గలుగుటచే) కర్మధారయ సమాసమనబడును. మధురమైన ఉదకము=మధురోదకము. మేచకమైన అభ్రము=మేచకాభ్రము. అవి ఉదాహరణములు.

క. అందముగఁ గర్మధారయ
మందు మహాత్మునకు నమరు నభియోగము గో
విందుఁడు మహాత్ముఁ డనఁ జే
యందు ఫలితకల్పలత మహాలక్ష్మి యనన్. 100

ల. వ్యా:- కర్మధారయమున 'మహత్' శబ్దమునకు గల్గు'త్' అను వర్ణమునకు 'అ' ఆదేశమై 'మహా' అను రూపమేర్పడును. (ఈ అర్థము స్పష్టముగా ఈ పద్యములో బోధపడుటలేదు) "అందు మహత్తునకు నమరు నాద్యోగము" అని ఉండియుండునని తోచుచున్నది. "మహాత్మునకు నమరు నభియోగము' అనువచనమసంబద్ధముగా గన్పించుచున్నది. మహత్+ఆత్మ=మహాత్మ. మహత్+లక్ష్మి=మహాలక్ష్మి-అను రూపములేర్పడును.

అలుక్సమాసము :—

క. ఏక్రియ యెవ్వనికిం దగు
నాక్రియఁ దేరఁ బదమధ్యమందు విభక్తి

ప్రక్రియఁ గూర్చ నలుక్కగు
నీక్రియ ఖేచరవనేచరేశ్వరు లనఁగన్. 101

టి. వ్యా:- ఏ క్రియను ఎవరు గలిగి ఉందురో ఆక్రియావాచక ధాతువునకు పూర్వమున విభక్తి లోపము లేకుంతగా గూర్చిన సమాసము అలుక్సమాసము. ఖే(=ఆకాశమున) చరతి (=చరించువాడు) ఇతి (=అను అర్థముతో) ఖేచరుడు-ఇట్లేవనే చరుడు, (ఇందలి వివరణ మసమగ్రము. 'కంఠే,కాలజ' ఇత్యాదులీ లక్షణమున సరిపడవు. విభక్తిలోపమురాని సమాసములు అలుక్సమాసములన్న సరిపడును.)

అవ్యయీభావసమాసము :—

క. ఎక్కడ నెయ్యది లేదని
యిక్కడ లేదనిన నవ్యయీభావము దా
నక్కొను నిర్మక్షిక మని
యక్కజ మగుఁ దీర్ఘ మహిమ నభినుతి సేయన్. 102

టి. వ్యా:- ఏది ఎక్కడలేదో అక్కడ దాని అభావమును చెప్పనచో అది అవ్యయీభావము. (ఈ లక్షణము అసమగ్రమె) మక్షికలు లేకుండుట అనునర్థమున 'నిరక్షికము=మక్షికాభావము అని అర్థము.

వ. మఱియు నుత్తరపదోపమానసమాసం బెట్టి దనిన. 103

టి. వ్యా:- ఉత్తరపదము ఉపమానవాచకమైనచో ఉత్తర పదోపమాన సమాసమనబడును.

సీ. ఓలిఁబురుషసింహో యని యుగ్గడించు
చోటఁ దా సింహఇవపురుషో యనంగఁ
దనరు విగ్రహ మగుట నుత్తరపదోప
మానసమాస మండ్రిది శాస్త్రమహిమవిదులు. 104

టి. వ్యా:- 'పురుషసింహః'=సింహ ఇవపురుషః-అని విగ్రహము. ఇందు

_త్తర పదమగు సింహము ఉపమానముగా గ్రహింపబడినది. ఇట్లు సమాసము అందు ఉత్తరపదము తత్పదృశమునందు లాక్షణికము.

మఱియుఁ గారకశబ్దంబులు :—

గీ. సంస్కృతము తెనుఁ గైనఁ దత్సమపదంబు
దానఁ బుట్టి తెనుంగైనఁ దద్భవంబు
దేశితెనుఁగు దేశజ మచ్చ తెనుఁగు తెనుఁగు
నిర్మలుఁడ సిరి యొడయఁడు నిక్క మనఁగ. 105

వ్యా:- సంస్కృతమందలి పదములు (తెనుగు విభక్తి ప్రత్యయములను చేర్చినచో) తత్సమములగును. 'రామ' సంస్కృతపదము. 'రాముడు' తత్సమపదము. అట్టి సంస్కృత పదమునుండి పుట్టినచో తద్భవమగును. 'ఆకాశ'=ఆకసము. దేశము నందు పుట్టిన తెనుగు 'దేశితెనుగు.' అచ్చ తెనుగు-తెనుగు క్రమముగా వీనికుదాహరణములు.

నిర్మలుఁడుఁ(శ్రీ) సిరి-ఒడయడు-నిక్కము. ఇందు 'దేశితెనుగు' 'అచ్చతెనుగు'లకు భేదము నిర్వచింపవలసి యున్నది. ఈనాటి వ్యవహారమున ఈ భేదము గన్పట్టుటలేదు. చింతామణ్యాదులలో గూడ ఈభేదము లేదు.

గీ. సర్వనామముల్ యుష్మదస్మత్పదంబు
లావిభక్తులక్రియ లవ్యయములు మాను
దెలుఁగు లగుచోటఁ గారకాదిని వసించి
సర్వనామాశ్రయంబులు జరుగుఁ గొన్ని 106

వ్యా:- సర్వనామ పదములు-యుష దస్మచ్ఛబ్దములు-విభక్తులు (=విభక్త్యంత పదములు) క్రియలు (క్రియావాచకములగు పదములు) అవ్యయములు-తత్సములగు వానిలో జేరవు.

సమస్త పదముల ద్వారా జేరి సర్వనామములు ప్రయోగింపబడును. త్వత్త్వ-యుష్మదను గ్రహము-మత్కృతి-అస్మదనుభవము-ఇత్యాదులు.

సీ. ఏనన్న నీవన్న నితఁడన్న బ్రథమాఖ్య
నను నిన్ను నాతని నన ద్వితీయ
నతనిచే నతనితో ననఁగఁ దృతీయ యీ
తనికొఱ కతనికై యనఁ జతుర్థి
పంచమి యగు దీనఁబట్టుండి యందుండి
వానికంటెను వానివలన ననఁగ
వానియొక్క కులంబు వానికిఁ బ్రియ మది
జనులలో నితఁడు మేలనఁగ షష్ఠి
ఆ.వె. జలధియందు లక్ష్మి గలుగుచుండఁగ దన్ని
మిత్త మనఁగ సప్తమీవిభక్తి
జలజనాభ యనఁగ సంబుద్ధి యిట్లు వి
భక్తు లలరుఁ గారకోక్తిఁ గతని. 107

వ్యా:-
ఏను-నీవు (-ఈవు)- ఇతడు - ప్రథమా విభక్తిరూపములు.
నను - నిన్ను - అతని - ద్వితీయా విభక్తిరూపములు.
(నాచే-నాతో-నీచే-నీతో) అతనిచే
అతనితో - తృతీయా విభక్తిరూపములు.
(నాకొఱకు-నీ కొఱకు) అతనికొఱకు -
అతనికై - చతుర్థీ విభక్తిరూపములు.
(నావలనన్-నీవలనన్)- దీనన్ -

వాని కంటెన్ వాని వలనన్ - పంచమీ విభక్తిరూపములు
(నాయొక్క-నీయొక్క-) వాని యొక్క
వానికి-జనులలో - షష్ఠీ విభక్తిరూపములు
(నాయందు - నీయందు, ఆతనియందు)
జలధియందు-తన్నిమిత్తము
(ఇదియు సప్తమ్యర్థ
మున వరవ్యసించును.) - సప్తమీ విభక్తిరూపములు.
జలజనాభ - సంబోదన ప్రథమా విభక్తిరూపములు.

ఇవి విభక్త్యంత రూపములకుదాహరణములు.

క. స్త్రీపుంనపుంసకము లన
నేపగు లింగములమీఁద నెసఁగు విభక్తుల్
దీపించు నవియు వచన
వ్యాపారనిరూఢి నక్షరాంతరములతోన్. 108

ల. వ్యా:- స్త్రీ-పుం- నపుంసక లింగములలోగల శబ్దములపై ఈ విభక్తి ప్రత్యయములన్నియు చేరును. చేరునపుడు మధ్యలో తత్తదర్థ వచనాదులను నిరూపించు వర్ణములతో కూడి ఈ ప్రత్యయములు చేరును. (అనగా అమహదర్థమున ముపర్ణము-బహువచనమున లవర్ణము మొదలైన వాటితో కలిపి ఈ ప్రత్యయములు చేరవని భావము.)

క. తనరఁగ అఆఇఈ
లనఁగా ఉఊలు నాఁగ నంబుజదళిలో
చన ఋౠ లన ఓఔ
లనఁగ నజంతాహ్వయంబు లగు నీపదియున్. 109

ల. వ్యా:- అ-ఆ-ఇ-ఈ-ఉ-ఊ-ఋ-ౠ (ఐ)-ఓ-ఔ అను పది వర్ణము

ంతమందున్న అజంత సంస్కృత పదములు తెనుగున ప్రవేశించి తత్స మంగును. (ఇందు ఋవర్ణమును గ్రహింపబడలేదు. ౠవర్ణమంతమందు గల పదములు సంస్కృతమున గూడలేవు. ఐవర్ణమును గ్రహింపవలెను. 'రై' శబ్దము తెనుగున గూడ ప్రయోగింపబడును.)

క. చజలు తవర్గము పబమలు
స్వజనప్రియ రవలు శషలు సహాలు పదాఙక్
నిజమగుహలంతములు పూరి
యజంతములు గూడ నిరువదా అంతంబుల్. 110

లి. వ్యా:- చ-జ-త-థ-ద-ధ-న-ప-బ-మ-ర-వ-శ-ష-స-హ-అను 16 వర్ణ ములు అంతిమందుగల హలంతములు-16+పూర్వోక్తాజంతములు 10= 26 ఇవి తత్సములలో నుండు శబ్దములు.

క. అంతము తెలుఁగగునెడ నే
యంతముతలసూప దైన నచట సమాసా
భ్యంతరములందు సంధ్యుచి
తాంతము లగుఁ గాన ధీవియద్విష్ణులనన్. 111

లి. వ్యా:- అజంత పదములు తెలుగున తత్సమములగునపుడు (ఇకారాంత ములు మినహా) అంతిమవర్ణము కనపడదు. 'రామ'-రాముడు-(ఇందు ప్రాతి పదికములలోని అకారాంతత్వము కప్పడదని భావము.) కాని సమాస పద ములలో సంధ్యక్షరములలో దాని అంతిమ వర్ణము గోచరించును. సంధి+ ఉచిత+అంత=సంధ్యు చితాంత-ఇందలి పూర్వపదముల పదాంత వర్ణ ములు సంధులలో స్పష్టముగా గలవు.

ఇట్లే వియన్+విష్ణులు-వియద్విష్ణులు.

క. యత్తత్ప్రభృతు లొకటితోఁ
జొత్తెంచును యద్గుణంబు చూచి మహాత్ముల్
మెత్తురు తత్పురుషుఁడు లో
కోత్తరుఁ డన నీదృశ ప్రయోగబలమునన్. 112

ల. వ్యా:- యత్+తత్-ఇత్యాది సర్వనామశబ్దములు సమస్త పదములై సంబద్ధములుగా తెనుగున ప్రయోగింపబడును. యద్గుణంబు-తత్పురుషుడు-ఇత్యాదులుదాహరణములు.

మఱి క్రియాపదంబులు:—

క. పరుఁ బలుకు బ్రథమపురుష మె
దిరి మధ్యమపురుష పలుకు ధృతి దనుఁ బలుకున్
ధర నుత్తమపురుషక్రియ
వరుస నలింగకము లైనవచనము లెసఁగున్. 113

ల. వ్యా:-

ప్రథమ పురుషము - పరున్=ఇతరుని - యుష్మదస్మద్భిన్నుని చెప్పును.

మధ్యమ పురుషము - ఎదిరిన్=ఎదుటివానిని - యుష్మచ్ఛబ్దవాచ్యుని చెప్పును.

ఉత్తమ పురుషము - తనున్=తనను - అస్మచ్ఛబ్దవాచ్యుని చెప్పును. ఇట్టి క్రియవాచకములు లింగసంబంధము లేకుండగా సంఖ్యాదులను బోధించునని తాత్పర్యము.

క. కారకపదములు తెనుఁగై
నారి నరుఁడు రత్న మనఁ దనర్చుగతి క్రియా
కారవిశేషము లరవు
వారలు వచ్చెదరు దండు వచ్చెద రనుచోన్. 114

వి. వ్యా:- కారకపదములు=సుబంతపదములు-తెనుగైనపుడు నారి-నరుడు-వత్సము-అనురీతిగా లింగభేద సహితముగా అర్థబోధకములగును. క్రియావాచకములగు లింగవిశేష బోధకత్వము లేదు. వారలు వచ్చెదరు-దండు వచ్చెదరు-అను ఉదాహరణములలో 'వచ్చెదరు' శబ్దము మహత్తునుగాని అమహత్తునుగాని బోధింపలేదు

క. ద్వివచనము లేదు తెలుఁగున
ప్రవిమలగతి నేకవచనబహువచనము లోఁ
దివిచెద నన, దివిచెద మనఁ
గవి యనఁ గవు లనఁగ గ్రియలు కారకఫణితిన్. 115

వి. వ్యా:- క్రియవచనములలోను - కారకములలోను-(తిఙాంత సుబన్త శబ్దములలో) తెలుగు భాషయందు ఏకవచనము-బహువచనము మాత్రమే గలవు. (సంస్కృతమునవలె ద్వివచనము వేరుగాలేదు) తివిచెదను-తివిచెదము. కవి-కవులు-అనునవి క్రమముగా ఉదాహరణము-

మఱి అవ్యయశబ్దంబులు :—

క. ఇలఁ గారకమట్టుల యు
జ్జ్వలరూపము లయ్యు లింగవచనములు విభ
క్తులు లేకవ్యయశబ్దం
బులు సకలము సముచితార్థములు విలసిల్లున్. 116

వి. వ్యా:- అవ్యయములు కారకశబ్దములవలెనున్నను లింగవచన-విభక్తిభేదములు లేకుండగ నుండును. లేక+అవ్యయ శబ్దంబులు-అని పద విభాగము.

సీ. నెఱయ నవ్యయపదములన్నియు సమాన
రూపమున నాంధ్రికవితను రుచి యొనర్చు
న్నర్థభూమణి యన వృథాశంక యనఁ బు
నః ప్రవణత నాఁగ నుచ్చైర్నినాద మనఁగ. 117

ల. వ్యా:- సంస్కృతమునగల అవ్యయములు సమాసములలో జేరి తెలుగులో ప్రయోగింపబడును. 'స్వః' స్వర్గవాచకమైన అవ్యయము. ఉ-స్వర్వధూమణి. 'వృథా' వ్యర్థమనునర్థమున నవ్యయము. వృథాశంక. 'పునః' మరల అనునర్థమున అవ్యయము. 'పునఃప్రణతి' ఉచ్చైః-ఎత్తైన

—అధికమైన-ఇత్యాదర్థములలో అవ్యయము. ఉచ్చైర్నినాదము-

క. వృథ యను నవ్యయ మొక్కఁడు
   ప్రథితంబై చెల్లుఁ గృతులఁ బ్రత్యేకము తా
   వృథసేయక యెవ్వుడు మనో
   రథములు మాకిచ్చు నీ మురద్విషుఁ డనఁగన్. 118

ల. వ్యా:- సంస్కృత వ్యయములు సమాసములలో చేరకుండగ తెనుగున ప్రయోగింపబడవు. కాని 'వృథా' అను నవ్యయము హ్రస్వాంతముగా ప్రయోగములలో కన్పడుచున్నది. ఉ-వృథసేయక (హఠాత్తుగా(గా,) సాక్షాత్తుగా, ఇత్యాదులు కన్పడుచున్నవి.

క. కారకజనితక్రియయును
   నారఁగ ల్యప్ప్రత్యయాది కావ్యయము దెనుం
   గై రంజిలుఁ బూజించి వి
   చారించి యుదాహరించి సంధించి యనన్. 119

ల. వ్యా:- కారకశబ్దములనుండి పుట్టిన కొన్ని క్రియలు తెనుగున గలవు. వీనిని నామధాతువులందురు. పూజ-పూజించు,-విచారించు, ఉదాహరించు-సంధించు—ఇవి ల్యప్ప్రత్యయాంతార్థములలో పూజించి-(విచార్య) విచారించి—(ఉదాహృత్య-) ఉదాహరించి-(సంధీయ—) సంధించి అనురీతిగా ప్రయోగింపబడును. కృత్వా-క్త్వాంతము. ఉదాహృత్య-ల్యబంతము-రెండును అసమాపక భూతకాలికక్రియలే! తెనుగున ఈరెంటికి రూపభేదము లేదు. కావున క్త్వార్థమనుట యుక్తము.

మఱి విశేష్యవిశేషణంబులు :—

క. హరి కరుణాకరుఁ డనఁగా
హరి యనుశబ్దము విశేష్య మగు మఱి కరుణా
కరుఁ డనుట విశేషణ మి
ట్లురుతరగతిఁ గారకప్రయోగము లమరున్. 120

వ. వ్యా:- 'హరి-కరుణాకరుడు' ఇందు హరి విశేష్యము. కరుణాకరుడు విశేషణము. ఇట్టి దానిని విధేయ విశేషణమందురు. దీనినే విపర్యస్తము చేసినచో-కరుణాకరుడైన హరి-అనినచో సామాన్యముగా విశేషణ విశేష్యములుగా గ్రహింపవగును.

మఱి క్రియావిశేషణంబులు :—

క. పగతునితమ్ముని శాశ్వత
ముగ నిల్పెను దశరథేంద్రపుత్త్రుం డనుచో
జగమునఁ గ్రియావిశేషణ
మగు నీయెడ శాశ్వతముగ నని పల్కుట దాన్. 121

వ. వ్యా:- 'శాశ్వతముగ నిల్పెను-'—ఇందు 'శాశ్వతముగ' అనుపదము 'నిల్పెను' అను క్రియలో విశేషణమగుటచే క్రియావిశేషణము. సంస్కృతమున ఇట్టివి ద్వితీయా విభక్తిలో నుండును. తెనుగున కన్-కాన్-అను అగుధాతు రూపాంతరములుగా నుండును.

ఆ.వె. శబ్దసిద్ధికొఱకు సంధిసమాసరూ
పంబు లిట్లు కొంతపలుకఁబడియె
మఱియు నుచితరీతి నెఱుఁగంగవలయు ర
హస్యలక్షణంబు లాంధ్రకవులు. 122

వ. వ్యా:- శబ్దస్వరూపములను తెలుపుటకై కొద్దిగా సంధిసమాస రూపములను తెలిపి—ఏవి విశేషములను ఇతరేతర భేదములను ఆంధ్రకవులు పూర్తిగా తెలిసికొనవలెనని కవి సూచించుచున్నాడు.

మఱియుం బంచాశద్వర్ణంబులు :—

క. భూమిఁ బదా ఱచ్చులు నాఁ
గా మెఱసి అకారమాదిగా స్వరము లగుక్
కా మొదలు క్షకారముతుద
నై ముప్పదినాల్గుహల్లు లగువ్యంజనముల్. 123

అ. వ్యా:- అకారాదులు స్వరములు-16. కకారము మొదలుక్షకారమువరకు వ్యంజనములు 34. నాఁగా=అనగా.

క. తగు హ్రస్వంబులు దీర్ఘము
లగు అఇఉఋౡలును వెండి హ్రస్వాభావం
బగు ఏఐఓఔలు నె
సఁగు అం అః అనఁగ షోడశస్వరము లగున్. 124

అ. వ్యా:- అ-ఇ-ఉ-ఋ-ౡ-అను అయిదు వర్ణములు హ్రస్వదీర్ఘములై 10 అగును. ఏ-ఐ-ఓ-ఔ-4. వీనికి హ్రస్వములులేవు. అనుస్వార-విసర్గములు-2-మొత్తము 16 స్వరములు.

క. కచటతపవర్గవర్ణము
లెచటన్ స్పర్శ లగు నిరువదే నై మఱి యుం
దుచితగతిన్ జఞణనమ
ప్రచయం బనునాసికాఖ్యఁ బ్రస్తుతినొందున్. 125

అ. వ్యా:- క-చ-టత-ప-వర్ణములు-5×5=25 వర్ణములు. వీనికి స్పర్శములని పేరు ఇందు పంచమవర్ణములగు ఙ-ఞ-ణ-న-మ. వీనికి అనునాసికములనియు పేరు.

క. యరలవ లంతస్థలు నాఁ
బరఁగును శషసహాలు తేటపడు నూష్మలనన్
సొరిది క్షకారముఁ గూడఁగ
నరి నేఁబది యయ్యె వర్ణసంఖ్య ధరిత్రిన్. 126

ట. వ్యా:- యరలవ-4వీనికి అంతస్థములనిపేరు. శషసహ-4 వీనికి ఊష్మములనిపేరు. క్షకారముతో గలిసి హల్లులు మొత్తము (25+4+4 +1=)34 స్వరములతో గలిసి-50.

క. శలలకు భేదము లే దను
పలుకున శాఁ దొలఁగి యైదుపదులగు వర్ణం
బులు సంస్కృతభాషకు మఱి
తెలుఁగున ళఱ లనఁగ రెం డధిక మండ్రు హరీ! 127

ట. వ్యా:- శ-ల-వీనికి భేదములేనందున సంస్కృత వర్ణములు ఏబది అగుచున్నవి. తెలుగున-ళ-ఱ వేరుగా నున్నందున 52 వర్ణములగు చున్నవి.

(ౡకార దీర్ఘము సంస్కృతమునలేదు. క్షకారము ప్రత్యేకవర్ణము గాదు. అయినను మంత్రశాస్త్రమున వీనిని గణించుటచే ఈతడును గణించి చెప్పుచున్నాడు. తెనుగున-ఎ-ఒ-లు(హ్రస్వ వక్రములు-దంత్యచజలు-అర్ధబిందువు-అధికములు. వీనిని గణింపకుండుట యుక్తముగాదు.)

గీ. రాఁదొలంగి సమస్తాక్షరముల మీఁదఁ
గార మగుఁ గకారంబు క్షకార మనఁగ
నట రవర్ణంబుపై నిఫ యనఁగఁ బరఁగుఁ
గాన నిది రేఫ యని పలుకంగవలయు. 128

ట. వ్యా:- అక్షరములను నిర్దేశించునపుడు 'ర' వర్ణమును విడిచి-మిగిలిన వానికి 'కార' ప్రత్యయమును చేర్చి-అకార-కకార-క్షకార-ఇత్యాది రూపములలో నిర్దేశింపవలెను. 'ర' వర్ణమును మాత్రము 'రేఫ' అని 'ఇఫ' ప్రత్యయాంతముగా నిర్దేశింపవలెను.

క. వర్ణం బన నక్షర మన
వర్ణం బన మాతృక యన నక్కర మనఁగా
నిర్ణీతసమాహ్వయములు
వర్ణితములు కృతులయందు వ్రాలనునెల్లన్. 129

టీ. వ్యా:- వర్ణము -అక్షరము-అర్ణము -మాతృక-అక్కరము-వ్రాయి-ఇవి పర్యాయ పదములు. వీనికి కావ్యములోఁగూడ ప్రయోగము గలదు.

క. ఆదులు వర్గత్రయమును
భూదేవతలు తపవర్గములు రవలును ధా
త్రీదయితులు యలశషసహ
లాదటనూరుజులు శక్షరాఖ్యలు శూద్రుల్. 130

టీ. వ్యా:-

స్వరములు - కచట వర్గములు - బ్రహ్మణ వర్ణములు
తపవర్గములు - ర-వ వర్ణములు - క్షత్రియ వర్ణములు
యలశషసహ - వర్ణములు - వైశ్య వర్ణములు
శ- క్ష- అ - వర్ణములు - శూద్ర వర్ణములు
అని వర్ణవిభాగము గుర్తింపనగును.

మఱి షడ్వర్గంబులు :—

క. ఏకాదిషడంతముగన్
బ్రాకటపాదములు గలుగు మంజరి మొదలా
లోకితషడ్వర్గంబులు
శ్రీకలితచ్ఛంద మవధరింపుము కృష్ణా! 131

టీ. వ్యా:- ఒక వర్ణముతో ఒక పాదముగాగల ఛందస్సులను మొదలు పెట్టి సర్వచ్ఛందస్సులు. అట్లే ఆరుపాదములుగల మంజరి వంటివి. షట్ప

త్యాదులచే వివరింపబడిన-ఈ ఛందోగ్రంథమును అవధరింపుమని శ్రీకృష్ణుని వేడుకున్నాడు

ఉ. శ్రీనిధి చక్రవర్తిగురు శేఖరపుణ్యకటాక్షలబ్ధసు
జ్ఞానుఁ డనంతధీమణి లసన్మణి భోజచరిత్ర చెప్పి ల
క్ష్మీనరసింహుఁ గూర్చి నప్రసిద్ధుఁడు వేడుకతో నొనర్చె ఛం
దోనుతి యోగివ్యాద్విమలతోయజవర్తి కనంతమూర్తికిన్. 132

ం. వ్యా:- గురుకటాక్షముచే గలిగిన జ్ఞానముగల అనంతుడు భోజ చరిత్రము చెప్పిన పిదప అనంతునికి కృతిగా ఈ ఛందో గ్రంథమును రచించెను. ఇది చతుర్థాశ్వాసము

ఉ. రాజులు పాడిఁ దప్పక ధరావలయం బఖిలంబు నేలెడిఁ
భూజనరాజి సంపదలఁ బొంపిరివోని సుఖానుభూతి చే
నోజఁ జరింపుచుండెడిఁ బయోజసముద్భవకల్ప శాశ్వతం
బై జలజోదరాంకితమహాకృతి సన్నుతి నొందుచుండెడున్

గద్యము. ఇది శ్రీవాణీవరప్రసాదలబ్ధవాగ్విభవతిక్కనామాత్య తనూభవ సుకవిజనవిధేయ యనంతయనామధేయ ప్రణీతం బైనఛందోదర్పణమునందు వర్జనీయంబు లగుదశదోషంబుల నేర్పఱుచుటయు,నందుదోషరహితంబులై యాదరణీయంబు లగుపట్లు దేర్చుటయు సంధి సమాసంబులు పంచాశద్వర్ణంబు లేర్పఱుచుటయు నన్నది చతుర్థాశ్వాసము.

—o—

**విశ్వకోశము** (విశ్వ ప్రకాశము) — మహేశ్వర సూరి
(సంస్కృతాంధ్ర నిఘంటువు)

**సంపూర్ణ నీతిచంద్రిక** — చిన్నయ సూరి – వీరేశలింగం
(మిత్రలాభం, మిత్రభేదం, సంధి, విగ్రహం)
పరిష్కర్త : డా. శ్రీ జొన్నలగడ్డ మృత్యుంజయరావు ఎం.ఏ.

**సంగీత విద్యాప్రకాశిక** — శ్రీ ఆకొండి శ్రీనివాస రాజారావు
(సంగీత విద్యార్థులకు ప్రారంభ గ్రంథం)

**చంద్రాలోకము** — డా. బులుసు వేంకట సత్యనారాయణమూర్తి
(శతాలంకార వ్యాఖ్యానము)

**అప్పకవీయం** — డా. బులుసు వేంకట సత్యనారాయణమూర్తి
(తృతీయాశ్వాసం)

**ఛందోదర్పణము** — డా. చిర్రావూరి శ్రీరామశర్మ, ఎం.ఏ.
(ఛందో గ్రంథము)

**కాళిదాసు కథావళి** — శ్రీ బొమ్మకంటి వేంకట సుబ్రహ్మణ్యశాస్త్రి
(కాళిదాసు జీవిత, సాహిత్య చరిత్ర)

**సంగ్రహ వ్యాకరణం** — కందుకూరి వీరేశలింగం

**ఆంధ్రనామ సంగ్రహం** — పైడిపాటి లక్ష్మణకవి

**ప్రాసాక్షర పదకోశము** — శ్రీ ముసునూరి నారాయణరావు

**రోహిణి పబ్లికేషన్స్,**
**మెయిన్ రోడ్ – రాజమండ్రి.**